

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



visit us @ http://epaper.suryaa.com
గురువారం | 7 ఫిబ్రవరి 2019 | హైదరాబాద్
సంపుటి 12 | సంచిక 99
| పేజీలు 12+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం
శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, శుక్ల పక్ష తిథి : తదియ పూర్తి, శతభిషం ఉ.10.21, వర్జ్యం సా.4.42 నుంచి 6.26 వరకు
రాహుకాలం: మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.00 నుంచి 10.48 వరకు, తిరిగి మ.2.48 నుంచి 3.36 వరకు, సూర్యోదయం : ఉ.6.34 గం; సూర్యాస్తమయం: సా.5.59


6 లో

నింగిలోకి జీ-శాట్ 31

- విజయవంతంగా ప్రయోగం
- బుధవారం తెల్లవారుజామున 2.31 గంటలకు ప్రయోగం
- 2,535 కిలోల బరువైన ఉపగ్రహాన్ని మోసుకెళ్లిన ఏరియన్ 5
- సమాచార సేవలను అందించనున్న శాటిలైట్

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో ఉపగ్రహాన్ని విజయవంతంగా నింగిలోకి ప్రయోగించింది. ఫ్రెంచ్ గయానాలోని కౌరు అంతరిక్ష కేంద్రం నుంచి బుధవారం తెల్లవారు జామున 2.31 గంటలకు జీశాట్ 31 ప్రయోగం జరిగింది.

ప్రేమోన్మాది ఘాతుకం

- ప్రేమించడం లేదని ఇంటర్ బాలికపై యువకుడి దాడి
- కొబ్బరిబొండాలు కొట్టే కత్తితో మెడ నరికిన భరత్
- బాలికతో చాలాకాలంగా భరత్‌కు పరిచయం
- ఘటనపై తీవ్రంగా స్పందించిన పోలీసులు
- నాలుగు ప్రత్యేక బృందాల ఏర్పాటు
- గంటల వ్యవధిలో భరత్ అరెస్ట్
- బాధితురాలి ఇంటికి 15 అడుగుల దూరంలోనే నిందితుడి ఇల్లు
- బాలిక పరిస్థితి విషమం


2 లో

కాంగ్రెస్‌లో మొదలైన

ప్రియాంకం



- పార్టీ బాధ్యతలు చేపట్టిన ప్రియాంక గాంధీ
- ఈడీ విచారణకు భర్తను పంపి, ఆపై కాంగ్రెస్ కార్యాలయానికి
- పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు
- యూపీ ఉత్తర ప్రాంత బాధ్యతలు ప్రియాంక భుజస్కంధాలపై
- వినాయక పూజతో పగ్గాలు పట్టిన సింధియా

న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రియాంక గాంధీ బుధవారం పార్టీ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ప్రియాంకను పార్టీ ప్రధాన కార్యదర్శిగా, తూర్పు ఉత్తర ప్రదేశ్ ఇన్‌చార్జ్‌గా ఆమె సోదరుడు, కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ జనవరి 23న నియమించిన సంగతి తెలిసిందే. ఢిల్లీలోని అక్బర్ రోడ్ ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో రాహుల్ చాంబర్ పక్కనే ప్రియాంక కార్యాలయం ఏర్పాటు చేశారు. కాగా, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే ప్రియాంక గురువారం తొలి అధికారిక సమావేశంలో పాల్గొంటారు. సార్వత్రిక ఎన్నికలకు అవసరమైన వ్యూహాలను రూపొందించేందుకు పార్టీ ప్రధాన కార్యదర్శులు, వివిధ రాష్ట్రాల ఇన్‌చార్జ్‌లతో జరిగే సమావేశానికి ప్రియాంక హాజరు కానున్నారు.

వాద్రాకు బాసట : మనీ లాండరింగ్ కేసులో ఈడీ ఎదుట హాజరైన తన భర్త, వాణిజ్యవేత్త రాబర్ట్ వాద్రాకు ప్రియాంక సంఘీభావం తెలిపారు. కుటుంబానికి అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఈడీ విచారణ గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. వాద్రాను ఈడీ కార్యాలయం మిగతా 6లో

గ్రామాభివృద్ధికి ఊతం



గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్పష్టం చేశారు. బుధవారం ప్రగతి భవన్‌లో కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ ఇచ్చే రిసోర్స్ సభ్యులతో సీఎం కేసీఆర్ సమావేశం నిర్వహించారు.

తెలంగాణ వికాసానికి సర్పంచులే కీలకమన్న కేసీఆర్

- గ్రామాలు అభివృద్ధి చెందాలి
- అప్పుడే రాష్ట్ర, దేశ అభివృద్ధి సాధ్యం
- గ్రామాల వేదికగానే ప్రగతి ప్రణాళికలు
- ప్రతి ఒక్కరూ గ్రామ వికాసానికి పాటు పడాలి
- పంచాయతీలకు అవసరమైన నిధులు కేటాయిస్తాం
- సర్పంచ్‌లు, కార్యదర్శులు బాధ్యతగా పనిచేయాలి
- మంచినీరు, విద్యుత్, రహదారుల నిర్మాణం వంటి పనులన్నీ ప్రభుత్వమే నేరుగా చేస్తోంది
- గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత, స్మశాన వాటికల నిర్మాణంపై పంచాయతీలు దృష్టి పెట్టాలి: సీఎం కేసీఆర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఈ సమావేశంలో ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్ శర్మ, సీఎస్ ఎస్కే జోషి, ఎమ్మెల్యేలు డీఎస్ రెడ్యానాయక్, వేముల ప్రశాంత్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, ఎండీసీ చైర్మన్ శేరి సుభాష్ రెడ్డి, పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్ పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడారు. గ్రామాల వేదికగానే ప్రగతి ప్రణాళికలు అమలు కావాలి. సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. గ్రామాల ప్రజలను కలుపుకొని సామూహికంగా గ్రామ వికాసానికి పాటు పడాలి. గ్రామ పంచాయతీలకు అవసరమైన నిధులు, విధులు కేటాయిస్తాం. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా పనిచేయాలి. మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా, రహదారుల నిర్మాణం వంటి ముఖ్యమైన పనులన్నీ ప్రభుత్వమే నేరుగా చేస్తోందని సీఎం తెలిపారు. గ్రామాల్లో పచ్చదనం పెంచడం, పరిశుభ్రత పాటించడం, స్మశాన వాటికల నిర్మాణంపై పంచాయతీలు ఎక్కువ దృష్టి పెట్టాలి. గ్రామాల సర్పంచులను, గ్రామ కార్యదర్శులను చేంజ్ మిగతా 6లో

జిల్లాకో కేంద్రీయ విద్యాలయం




- నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలి
- కేంద్ర మంత్రి జవదేకర్‌కు కడియం విజ్ఞప్తి
- గిరిజన వర్సిటీ ప్రారంభంలో ఆలస్యం
- వెంటనే గిరిజన వర్సిటీని ప్రారంభించాలి
- సూపర్ న్యూమరిక్ సీట్ల ద్వారా స్థానికులకు మేలు చేయాలి
- ఉద్యోగావకాశాలున్న కోర్సులనే ప్రారంభించాలి

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: కొత్త జిల్లాల్లో నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్‌ను కోరినట్లు మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలిపారు. రాష్ట్రానికి 13 నవోదయ, 21 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్‌ను కడియం శ్రీహరి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కలిశారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం కడియం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయం ప్రారంభం చాలా ఆలస్యమైందన్నారు. 2019-20 విద్యా సంవత్సరంలో ములుగు జిల్లా కేంద్రంగా గిరిజన విశ్వ విద్యాలయం ప్రారంభించాలని మంత్రిని కోరినట్టు తెలిపారు. సూపర్ న్యూమరిక్ సీట్లను ఏర్పాటు చేసి స్థానిక గిరిజనులకు మేలు జరిగేలా చట్టంలో ప్రత్యేక కోటా ఏర్పాటు చేయాలని కోరినట్లు వివరించారు. జబల్‌పూర్‌లో ఉన్న ఇందిరాగాంధీ వర్సిటీలో గిరిజనులకు అన్యాయం చేశారన్న కడియం, అలాంటి పరిస్థితి తెలంగాణలో రాకుండా చట్టంలో సవరణ చేయాలని కోరినట్లు తెలిపారు. గిరిజన వర్సిటీలో ఉద్యోగావకాశాలున్న కోర్సులను ప్రారంభించాలని కోరామన్నారు. 2019-20లోనే గిరిజన మిగతా 6లో

జయరామ్ హత్యకేసు


తెలంగాణాకు బదలీ


6 లో

- వారం రోజుల క్రితం నందిగామ వద్ద జయరామ్ మృతదేహం
- కేసులో రాకేష్ రెడ్డిని నిందితుడిగా తేల్చిన ఏపీ పోలీసులు
- హత్య హైదరాబాద్ జరగడంతో కేసు తదుపరి విచారణ బదిలీ
- శిఖా చౌదరి ప్రమేయాన్ని తేల్చాలంటున్న జయరామ్ సతీమణి పద్మశ్రీ

మేం వస్తే వృద్ధాప్య పెన్షన్ రూ. 3 వేలు

ఒంటరి పోరే



- రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకొన్న ప్రభుత్వం ఇది
- వచ్చే ఎన్నికల్లో కౌరవ సైన్యంపై మా పాండవ సైన్యం పోరు
- ప్రభుత్వం, ఎల్లో మీడియాపై మనం పోరాడాల్సి ఉంది
- వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే
- సమర శంఖారావం సభలో వై.ఎస్.జగన్ వెల్లడి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అవ్వా, తాతలకు నెలకు రూ.3 వేలు వృద్ధాప్య పింఛన్ ఇస్తామని ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు. బుధవారం తిరుపతి సమీపంలో జరిగిన వైసీపీ సమర శంఖారావం సభలో ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా రైతులను ఆదుకునేందుకు ప్రతి మే నెలలో రూ.12,500 సాయం అందిస్తామని తెలిపారు. ఇదిలావుంటే వైసీపీ నవరత్నాల్లో వృద్ధాప్య ఫించన్ రూ.2 వేలు ఇస్తామని ఇప్పటికే ప్రకటన చేశారు. అలాగే ప్రస్తుతం ఉన్న పింఛన్ల వయస్సు 65 నుంచి 60కి తగ్గిస్తామని, అలాగే వికలాంగులకు పింఛన్ రూ.3వేలు ఇస్తామని ప్రకటన చేసిన విషయం తెలిసిందే.

(తిరుపతి నుంచి సూర్య పొలిటికల్ బ్యూరో) : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే మీరందరూ సవ్యసాచులై పని చేయాలని వైఎస్ జగన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 9 ఏళ్లుగా నా కోసం చాలా కష్టపడ్డారు. మీకు తగిలిన ప్రతి గాయం నా గుండెకు తగిలినట్లే. మీ అందరి బాగోగులు అన్ని రకాలుగా మిమ్మల్ని ఆదుకుంటా. రాజకీయంగా, సామజికంగా ఆదుకుంటా. చాలా గర్వంగా చెబుతున్నా మీరందరూ నా కుటుంబసభ్యులే. మనందరి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని సంక్షేమ పథకాలు మిగతా 6లో

అంతే ఇంతే!



ముందుగానే టిక్కెట్లిస్తే అసమ్మతి నేతలు ఓడిస్తారేమో

శబరిమలపై టిబిడి

యూ-టర్న్



- ఏ వయసులోని మహిళైనా రావచ్చు
- నోటీసులపై స్పందించిన ఆలయ మేనేజ్‌మెంట్
- శబరిమల అయ్యప్ప ఆలయం సంప్రోక్షణ అతివలు వచ్చినందుకు కాదు
- ప్రధాన పూజారి కీలక నివేదిక
- జనవరి 2న ఆలయంలో ప్రవేశించిన ఇద్దరు మహిళలు
- మలినాలు, అపరిశుభ్రత కారణంగా రెండు రోజులకోసారి సంప్రోక్షణ
- శబరిమల తీర్పు రివ్యూ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ
- 10 నుంచి 50 ఏళ్ల లోపుమహిళలపై నిషేధాన్ని ఎత్తివేసిన సుప్రీం కోర్టు
- వాదనలు వింటున్న సీజే ఆధ్వర్యంలోని ధర్మాసనం

వివరాలు 6లో

కేసీఆర్ ! మమతా బెనర్జీ విషయంలో మౌనమేల ? : రావుల

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో వన్ ప్లస్ వన్ ప్రభుత్వం నడుస్తోందని తెలంగాణ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి విమర్శించారు. బుధవారం టీటీడీపీ జిల్లాల అధ్యక్షుల సమావేశం జరిగింది. భేటీ ముగిసిన అనంతరం రావుల మీడియాతో మాట్లాడుతూ బీజేపీ కనుసన్నల్లో టీఆర్ఎస్ వైసీపీలు నడుస్తున్నాయన్నారు. కేంద్రం పెత్తనంపై మాట్లాడిన కేసీఆర్.. మమతా బెనర్జీ విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. కేంద్రానికి రైతులపై ప్రేమ ఉంటే.. పంటకు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. మమత బెనర్జీకి టీడీపీ మద్దతు ఉంటుందన్నారు. టీటీడీపీ జిల్లాల అధ్యక్షుల సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల సమాయత్తంపై చర్చించినట్లు రావుల చెప్పారు. రెండు విడతలుగా జిల్లాల అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు ఆయన చెప్పారు. శాసనసభ ఎన్నికల్లో జరిగిన పరిణామాలపై చర్చ జరిగిందని, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదన్నారు. టీటీడీపీ సభ్యత్వం గడువు ముగిసిందని, ఎన్నికల నేపథ్యంలో సభ్యత్వం రెన్యువల్ చేయలేదని, సభ్యత్వ డ్రైవ్ మళ్ళీ చేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు రావుల తెలిపారు. తెలంగాణలో టీడీపీకి 8 లక్షల సభ్యత్వం ఉందన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో టీటీడీపీ మద్దతుతో గణనీయ సంఖ్యలో సర్పంచులు గెలిచారని రావుల చంద్రశేఖరరెడ్డి తెలిపారు.



టీకాంగ్రెస్ తీరు మారేనా?

- స్థానిక నేతల పట్ల రాహుల్ గుర్రు
- బాబుతో స్నేహాన్ని విభేదిస్తున్న స్థానిక నేతలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసిన సంగతి తెల్సిందే. ఈ ఓటమిపై టీపీసీసీ పోస్టుమార్టం నిర్వహించి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి నివేదించారు. తెలంగాణ ఎన్నికల్లో ఓటమికి టీ కాంగ్రెస్ నేతల వైఖరే కారణమైనా.. రాహుల్ వద్ద మాత్రం ఓటమికి ప్రధాన కారణం చంద్రబాబు నాయుడే అని వారు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. తొలుత టీ కాంగ్రెస్ నేతలు ఎన్నికల్లో ఓటమికి ఈవీఎంల ట్యాంపరింగే కారణమని అరిచి గగ్గోలు పెట్టారు. ఇలాంటివి ప్రజలను నమ్మించడానికి బాగుంటుందని.. కానీ రాహుల్ వద్ద చెబితే కామెడీగా ఉంటుందని ఈ కారణాన్ని చెప్పలేద ని తెలిసింది. ఆ తరువాత టీఆర్ ఎస్ డబ్బులు పంచడం వల్లే కాంగ్రెస్ ఓడిందని చెప్పారట. అందుకు రాహుల్ మధ్యప్రదేశ్ చత్తీస్ గడ్ లో బీజేపీ భారీగా డబ్బులు పంచినా ఓడింది కదా అని ప్రశ్నించారట.. దీంతో ఓటమికి అంతిమంగా టీ కాంగ్రెస్ నేతలు సారీ చెప్పారని తెలిసింది. మరికొందరు నేతలు రాహుల్ తో మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీగా టీ కాంగ్రెస్ ఎలాంటి ఉద్యమాలు చేయలేదని దీని వల్లే ఓడిపోయిందని తేల్చారు. ఇంకొందరు తెలంగాణలో చంద్రబాబు నాయుడు ప్రచారం చేయడం వల్ల ఓటమి పాలయ్యామని చెప్పారట. ఎన్నికల పోరాటం చంద్రబాబు వర్సెస్ కేసీఆర్ గా మారటం వల్ల ఫలితం వ్యతిరేకంగా వచ్చిందని రాహుల్ కు వివరించేందుకు ప్రయత్నించగా ఆయన ఆసక్తి కనబర్చలేదని సమాచారం. ప్రస్తుతం రాహుల్ గాంధీకి చంద్రబాబు నాయుడు బాగా దగ్గరైపోయారు. రాహుల్ కు పలు విషయాల్లో సలహాలు ఇస్తూ మార్గనిర్దేశం చేస్తున్నారు. ఇక రాహుల్ ను కలిసినప్పుడల్లా శాలువాలు సత్కారాలతో ఆకట్టుకుంటున్నారు. దీంతో రాహుల్ కూడా ఆయన పట్ల ఫిదా అయిపోయారు. దీంతో బాబు విషయంలో ఆయన స్పందించకుండా మిన్నకుండిపోతున్నారు. ఇదిలా ఉంటే చంద్రబాబు కాంగ్రెస్ తో దోస్తీ చేస్తూనే ఆ పార్టీ నేతలను తనవైపు తిప్పుకుంటున్నారు. చంద్రబాబు నాయుడిని అంతలా నమ్ముతున్న రాహుల్ గాంధీని సార్వత్రిక ఎన్నికల అనంతరం ఏం చేస్తారో చూడాలి. అవసరం ఉన్నంత వరకు వాడుకోని అవసరం తీరాక కరివేపాకులా పక్కకు పడేసే బాబు పట్ల రాహుల్ కొంత జాగ్రత్తగా ఉండాలని పలువురు కాంగ్రెస్ నేతలు ఆయన హితవు పలుకుతున్నట్లు సమాచారం.



'సభ్య సమాజం తలదించుకునే దాడి ఇది'



హైదరాబాద్, మేజర్‌న్యూస్: బర్కత్‌పురలో ప్రేమోన్మాది దాడి ఘటనను బీజేపీ నేత కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. మైనర్ బాలికపై సభ్య సమాజం తలదించు కునేలా ఈ దాడి జరిందన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా సమాజంలో ఉన్న అన్ని వర్గాలు ఆలోచించాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన అమ్మాయిలు తిరిగి క్షేమంగా వస్తారన్న నమ్మకం లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాలికపై దాడికి పాల్పడ్డ భరత్‌ను కఠినంగా శిక్షించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

'ఆర్గానిక్ ఆహారం అందరికీ అవసరం'



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్గానిక్ ఆహారం అందరికి చాలా అవసరమని రాష్ట్ర హోంమంత్రి మహముద్ అలీ అన్నారు. శిల్పారామంలో విమెన్ ఆఫ్ ఇండియా ఆర్గానిక్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మహిళా నేత గుండు సుధారాణి, అక్కినేని అమల, మంచు లక్ష్మి పాల్గొన్నారు. ఆర్గానిక్ ఫెస్టివల్ కార్యక్రమంలో ఈనెల 10 వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా మహముద్ అలీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కూడా ఆర్గానిక్ సేద్యం పెంచే దిశగా కృషి చేస్తోందన్నారు.

తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న పథకాలు అమలు చేశామన్నారు. రైతుబంధు, రైతుబీమా వంటి కార్యక్రమాలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా రైతుబిడ్డనే కావడం వల్లే ఆయన రైతుబంధు, రైతుబీమా వంటి కార్యక్రమాలను అమలు చేయగలిగారన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ఈ కార్యక్రమాలను ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. 2018-19లో రైతుల కోసం రూ. 12 వేల కోట్లు కేటాయించామని తెలిపారు.

ఉస్మానియా వర్సిటీ 'చరిత్ర'కు శతవసంతాలు

- ఏడాది పొడవున శతాబ్ది ఉత్సవాలు
- 8 నుంచి సౌత్ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సమావేశాలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః గతం, వర్తమానం, భవిష్యత్తును అన్నింటినీ అనుసంధానం చేసేది చరిత్రే. చరిత్ర లేకపోతే మానవ పరిణామ క్రమంతో సహా రాజ్యాలు, రాజులు, పరిపాలనా విశేషాలు ఏవీ తెలిసేవి కావు. అటువంటి చరిత్రను అధ్యయనం చేసేందుకు ఉస్మానియా యూనివర్సిటీలో చరిత్ర విభాగాన్ని ఏర్పాటు చేసి వందేళ్లు పూర్తి కావొస్తోంది. ఈ వందేళ్లలో వేల సంఖ్యలో విద్యార్థులు చరిత్ర గురించిన పాఠాలు నేర్చుకున్నారు. వందల సంఖ్యలో విద్యార్థులు చరిత్ర గురించి పరిశోధన చేసి తమ పరిశోధనా గ్రంథాలను వర్సిటీకి సమర్పించారు. అటువంటి ఘన చరిత్ర కలిగిన ఓయూ చరిత్ర విభాగం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

1918లో ప్రారంభమైన చరిత్ర విభాగం

ఉస్మానియా విశ్వవిద్యాలయం 1918లో ప్రారంభించినప్పుడే చరిత్ర విభాగం ప్రారంభమైంది. అప్పటి నిజాం రాజ్యంలో ఉర్దూ అధికార భాషగా వెలుగొందే సమయంలో చరిత్రను కూడా ఉర్దూ భాషలోనే బోధించేవారు. డిగ్రీలో చరిత్ర ఒక సబ్జెక్టుగా ఉండేది. 1919లో చరిత్ర విభాగానికి ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి, ఎంఏ (చరిత్ర) కోర్సును ప్రారంభించారు. అప్పటికే డిగ్రీ స్థాయిలో చరిత్ర చదివిన వారు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో ఎంఏ కోర్సుకు డిమాండ్ ఎక్కువగానే ఉండేది. మొదటి బ్యాచ్‌లో 26 మంది విద్యార్థులు ఉండగా, అధ్యాపకులు 11 మంది ఉండేవారంటే విభాగం ఎంత పటిష్టంగా ఉండేదో అర్థం చేసుకోవచ్చు.

1960 నుంచి పరిశోధనలు ప్రారంభం

ఎంఏ చరిత్ర చదివిన విద్యార్థులు పెరిగేకొద్దీ, వారికి అవసరమైన అధ్యాపకుల సంఖ్యతో పాటు ఉన్నత విద్యావకాశాలు పెంచాల్సిన అవసరం ఏర్పడింది. దీంతో 1960లో చరిత్ర విభాగంలో పరిశోధనలు ప్రారంభించారు. ఇప్పటివరకు 114 మంది విద్యార్థులు తమ పీహెచ్‌డీలు, 53 మంది విద్యార్థులు తమ ఎంఫిల్ కోర్సులను పూర్తి చేసి పట్టాలు పొందారు. ప్రస్తుతం డిపార్ట్‌మెంట్‌లో 120 మంది విద్యార్థులు వివిధ అంశాలపై పరిశోధనలు (పీహెచ్‌డీ) చేస్తున్నారు.

ఏడాది పొడువునా కార్యక్రమాలు

ఓయూ చరిత్ర విభాగం శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏడాది పొడుగునా వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. పలు సెమినార్లు, వర్క్‌షాప్‌లు, అతిథి ఉపన్యాసాలు, ప్రపంచంలోని పేరెన్నికగన్న ప్రొఫెసర్ల ఇన్వైటెడ్ లెక్చర్స్ తదితర కార్యక్రమాలను నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దాంతో పాటుగా ప్రతిష్టాత్మకంగా హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దేశంలోనే ప్రతిష్టాత్మకంగా భావించే 39వ వార్షిక సౌత్ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ (దక్షిణ భారతదేశ చరిత్ర మహాసభలు) సమావేశాలను ఈ నెల 8వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.

విద్యార్థులకు వరం ... హిస్టరీ కాంగ్రెస్ సమావేశాలు

సౌత్ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ 39వ వార్షిక సమావేశాలు విద్యార్థులకు వరంగా మారనున్నాయి. 1986లో కాంగ్రెస్ 6వ వార్షిక సమావేశాలు ఓయూలో జరుగగా, తిరిగి 33 సంవత్సరాల అనంతరం జరుగనుండడంతో ఓయూలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సమావేశాలకు దక్షిణ భారతదేశంలోని తొమ్మిది రాష్ట్రాలలోని అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు హాజరుకానున్నారు. వారు తమ పరిశోధనా పత్రాలను ఈ సమావేశాలలో సమర్పించనుండడంతో ఈ సమావేశాలకు హాజరై కొత్త విషయాలు తెలుసుకునేందుకు విద్యార్థులకు అవకాశం ఏర్పడనుంది.

క్రమేణా విస్తరించిన విభాగం

చరిత్ర పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులు అధిక సంఖ్యలో ఉండడంతో వివిధ పీజీ సెంటర్లలో చరిత్ర విభాగాన్ని ప్రారంభించారు. అటువంటి పీజీ సెంటర్లు కాలక్రమంలో యూనివర్సిటీలుగా మారడంతో, అక్కడ చరిత్ర విభాగాలు అలరారుతున్నాయి. ప్రస్తుతం ఓయూతో సహా మూడు కేంద్రాలలో ఎంఏ చరిత్ర కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఆ కేంద్రాలలో 133 మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తుండగా, 21 మంది అధ్యాపకులు అక్కడ పనిచేస్తున్నారు.

మైనర్ బాలికపై దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి : వీహెచ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: మైనర్ బాలిక మధులికపై జరిగిన దాడి ఘటన దుర్మార్గమైందని కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ అన్నారు. విద్యార్థినిపై అతికిరాతకంగా దాడి జరుగుతుంటే ఎవ్వరూ అపకపోవడం దారుణమన్నారు. అమ్మాయి నుంచి నేలమీద పడ్డ రక్తపు బొట్లను కడిగెయ్యడం అమానుషమని తెలిపారు. అబ్బాయిపై ఫిర్యాదు చేస్తే షీటీమ్స్ ద్వారా కౌన్సెలింగ్ ఇచ్చారు తప్ప పోలీసులు ఎందుకు సీరియస్ వార్నింగ్ ఇవ్వలేదని వీహెచ్ మండిపడ్డారు. అమ్మాయి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. నిందితుడు భరత్, ఆయనకు సహకరిస్తున్న బంధువులపై చర్యలు తీసుకోవాలన్నారు. షీ టీమ్ ఎందుకు కేసు బుక్ చెయ్యలేదని ప్రశ్నించారు. కేవలం కౌన్సెలింగ్ ఇచ్చి వదిలేశారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ మహానగరంలో క్రైమ్ ఎక్కువ అవుతోందని విహెచ్ ధ్వజమెత్తారు.

త్వరలో అమల్లోకి రానున్న కామన్ టికెట్ విధానం

- ఈ టికెట్ ద్వారా మెట్రో, ఆర్టీసి, ఎంఎంటీఎస్‌లో ప్రయాణం
- కామన్ టికెట్ విధానంపై కసరత్తు పూర్తి చేసిన అధికారులు
- దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ ప్రజారవాణవ్యవస్థ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: వివిధ రకాలైన ప్రజా రవాణా వ్యవస్థల్లో ప్రయాణించడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే కామన్ టికెట్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ముఖ్యంగా నగర ప్రజలు గమ్యాన్ని చేరడానికి ఒకేసారి రెండు లేదా మూడు సంస్థలకు చెందిన రవాణా వ్యవస్థల్లో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొనడంతో, వారు తమ జేబులు గుల్ల చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెట్రోరైలు, టీఎస్ఆర్టీసీ సిటీ బస్సులు, ఎంఎంటీఎస్, క్యాబ్‌లు, ఆటోరిక్షాల్లో ప్రయాణించడానికి ఒకే రకమైన టికెట్ విధానాన్ని పెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది.. ఈ కార్డు జేబులో ఉంటే నగరంలో దేనిలోనైనా ప్రయాణించే వెసులుబాటు లభించనుంది. కామన్ టికెట్ విధానాన్ని ప్రవేశపెట్టడానికి ఏర్పాట్లు దాదాపు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. అతికొద్ది రోజుల్లో కామన్ కార్డు అందుబాటులోకి రానున్నదన్నారు.

ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ ప్రజారవాణా వ్యవస్థ

ప్రజారవాణాలో తెలంగాణ రాష్ట్రం కొత్త పుంతలు తొక్కుతున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రవాణా రంగంలో విప్లవాత్మకమైన మార్పుల ద్వారా, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ప్రజారవాణా రంగంలో అనేక సంస్కరణలకు బాటలు వేసి దేశంలోని ఇతర ప్రజా రవాణాకు స్ఫూర్తిదాయకంగా, ఆదర్శవంతగా తెలంగాణ నిలుస్తున్నది. అందులోభాగంగా ప్రపంచ స్థాయి సౌకర్యాలు నగర వాసులకు అందించేందుకు అనేక ప్రణాళికలు రూపొందిస్తూ ముందుకు వెళడం, ప్రతి ఆవిష్కరణ నగర ప్రయాణికులకు కొత్త అనుభూతులకు లోను చేసేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దుతున్నది. సుమారు రూ.20 వేల కోట్లతో చేపట్టిన పీపీపీ విధానంలో చేపట్టిన మెట్రోరైలు ప్రాజెక్టు నిర్మాణం అతిపెద్ద ప్రాజెక్టుగా రికార్డు దక్కించుకున్నది. హైదరాబాద్ మెట్రోరైలు ఇతర మెట్రోలకు భిన్నమైనది. కాలుష్యం లేకుండా వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తూ నగర రూపురేఖలను మార్చివేసింది. మూడు కారిడార్లలో 72 కిలోమీటర్ల ప్రాజెక్టులో ఇప్పటికే 46 కిలోమీటర్ల ప్రాజెక్టు పూర్తికాగా, మరో 10 కిలోమీటర్లు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది. ఈ ప్రాజెక్టు కేవలం రవాణా సౌకర్యానికే కాకుండా నగర ఔన్నత్యాన్ని చాటి చెప్పడానికి ఉపయోగపడుతున్నది. ఇందులో వాడిన సాంకేతిక పరిజ్ఞానం, టికెటింగ్ విధానం, ఆటోమెటిక్ టికెట్ వెండింగ్ మెషిన్లు, స్ట్రీట్ ఫర్నిచర్, స్టేషన్ల మోడల్, పార్కులు, గేమింగ్ సెంటర్స్, షాపింగ్స్, ఆటోమెటిక్ పార్కింగ్ సిస్టం, టికెట్స్‌ను కాయిన్స్ రూపంలో, టికెట్ కోసం రీచార్జ్ కార్డ్స్, స్వైపింగ్ మెషిన్స్, ఎస్కిలేటర్స్, లిఫ్టులు ఇలా ప్రతి విషయంలో అంతర్జాతీయ పరిజానాన్ని అందిపుచ్చుకున్నారు.

అన్ని జిల్లా కేంద్రాలకు వజ్ర బస్సులు

మూస పద్ధతికి అలవాటు పడిన ఆర్టీసీ కూడా నగర ప్రజా రవాణాకు కొత్త సొబగులు అద్దింది. వజ్ర బస్సుల పేరుతో నగరంలోని అన్ని కేంద్రాల నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల ముఖ్య కేంద్రాలకు నేరుగా బస్సులు నడుపుతోంది. ఈ విధానం వల్ల ఇంటి ముందుకు వచ్చి ప్రయాణికులను ఎక్కించుకునే వెసులుబాటు కలిగింది. అంతేగాకుండా ఏయిర్‌పోర్టుకు సరికొత్త ఏసీ బస్సులను తిప్పుతున్నారు. గతంలో ఏయిర్‌పోర్టుకు వెళ్లాలంటే క్యాబ్‌లు మాత్రమే ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొనేది. క్యాబ్ డ్రైవర్లు ప్రయాణికుల వద్ద అధిక చార్జీలు వసూలు చేస్తూ, వారి జేబులు గుల్ల చేసేవారు. అయితే టీఎస్ఆర్టీసీ విరివిగా శంషాబాద్ ఏయిర్‌పోర్టుకు బస్సులు నడిపించడంతో, విమానప్రయాణీకులకు సునాయసంగా ఏయిర్‌పోర్టుకు రాకపోకలు సాగించే అవకాశం కల్పించారు. అదేవిధంగా కాలుష్యాన్ని నివారించడంలో భాగంగా ఎలక్ట్రికల్ బస్సులు అందుబాటులోకి తెచ్చారు. మెట్రోస్టేషన్లకు అనుసంధానంగా లాస్ట్ అండ్ ఫస్ట్‌మైల్ కనెక్టివిటీని టీఎస్ఆర్టీసీ అందుబాటులోకి తెచ్చింది.

'విజయశాంతి ఎంపీగా పోటీ చేస్తే స్వాగతిస్తాం'

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఖమ్మం పార్లమెంట్ స్థానం నుంచి విజయశాంతి పోటీ చేస్తే స్వాగతిస్తామని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మానవతారాయ్ అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ నటిగా, తెలంగాణ ఉద్యమకారిణిగా ఆమెకు గుర్తింపు లభించిందని ఆయన అన్నారు. ఖమ్మం నుంచి చాలాసార్లు వలస నేతలే విజయం సాధించారని ఆయన గుర్తుచేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం కోసం, విజయశాంతి గెలుపు కోసం తాను కృషిచేస్తానని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లి స్థానం నుంచి పోటీచేయ్యాలని మానవతారాయ్ ప్రయత్నించారు. వరంగల్ లోక్‌సభ స్థానాన్ని తనకు కేటాయించాలని రాహుల్ గాంధీని కోరాతానని ఆయన తెలిపారు. కాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టీఆర్ఎస్ ఘోరంగా విఫలమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఖమ్మం లోక్‌సభ స్థానాన్ని ఎలాగైనా తమ ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. కాంగ్రెస్‌లో కీలక నేతగా వ్యవహరిస్తున్న విజయశాంతి గతంలో మెదక్ లోక్‌సభ నుంచి ఎన్నికయ్యారు.

విద్యార్థినిపై దాడి చేసిన ప్రేమోన్మాది అరెస్టు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఇంటర్ విద్యార్థినిపై కత్తితో దాడిచేసిన ప్రేమోన్మాది భరత్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తూర్పు మండల్ డీసీపీ రమేష్ కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. విద్యార్థిని తనతో మాట్లాడటం లేదని బుధవారం ఉదయం 8.45గంటలకు భరత్ అనే యువకుడు ఆమెను అటకాయించి కొబ్బరి బోండాలు నరికే కత్తితో దాడి చేశాడు. ఈదాడిలో బాధితురాలికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆమెకు యశోదా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నాం. నిందితుడు భరత్ కోసం నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి మూసీ నది ఒడ్డున పట్టుకున్నాం. దాడికి ఉపయోగించిన కత్తిని అతని ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్నాం. బాధితురాలి ఇంటికి 15 అడుగుల దూరంలోనే నిందితుడి ఇల్లు కూడా ఉంది. ఆ ప్రాంతంలో ఇరుకైన గల్లీలు ఉండటంతో దాడి జరుగుతున్న సమయంలో స్థానికులు సకాలంలో స్పందించ లేకపోయారు. నెలక్రితం భరత్ ఆమెను వేధించడంతో ఇరు కుటుంబాల వారు వెల్ నెస్ సెంటర్‌కు వెళ్లారు. సామరస్యంగానే పిల్లలను దూరంగా ఉంచాలని అనుకున్నారు. గతంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లోనూ తల్లిదండ్రులు ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. పిల్లల మధ్య స్నేహం విషయం అక్కడ ఎవరికీ తెలియకూడదనుకున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ ఉదయం భరత్ కత్తితో దాడికి పాల్పడ్డాడు. భరత్‌కు గతంలో నేర చరిత్ర ఏమీ లేదు. ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందినవారు. నిందితుడిపై హత్యాయత్నం, ఫోక్సో కింద కేసులు పెడతాం అని డీసీపీ వెల్లడించారు. భరత్‌ను కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు.

నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలి

కేంద్రమంత్రి జవదేకర్‌కు కడియం విజ్ఞప్తి



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: కొత్త జిల్లాల్లో నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్‌ను కోరినట్లు మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలిపారు. రాష్ట్రానికి 13 నవోదయ, 21 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్‌ను కడియం శ్రీహరి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కలిశారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం కడియం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయం ప్రారంభం చాలా ఆలస్యమైందన్నారు. 2019-20 విద్యా సంవత్సరంలో ములుగు జిల్లా కేంద్రంగా గిరిజన విశ్వ విద్యాలయం ప్రారంభించాలని మంత్రిని కోరినట్టు తెలిపారు. సూపర్ న్యూమరిక్ సీట్లను ఏర్పాటు చేసి స్థానిక గిరిజనులకు మేలు జరిగేలా చట్టంలో ప్రత్యేక కోటా ఏర్పాటు చేయాలని కోరినట్లు వివరించారు. జబల్‌పూర్‌లో ఉన్న ఇందిరాగాంధీ వర్సిటీలో గిరిజనులకు అన్యాయం చేశారన్న కడియం, అలాంటి పరిస్థితి తెలంగాణలో రాకుండా చట్టంలో సవరణ చేయాలని కోరినట్లు తెలిపారు. గిరిజన వర్సిటీలో ఉద్యోగావకాశాలున్న కోర్సులను ప్రారంభించాలని కోరామన్నారు. 2019-20లోనే గిరిజన విశ్వవిద్యాలయాన్ని ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని కడియం తెలిపారు. అలాగే 10-15 రోజుల్లో కొత్త నవోదయ విద్యాలయాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు సైతం త్వరలో చేపడతామని హామీ ఇచ్చారని కడియం చెప్పారు.

మెస్ చార్జీల బకాయిలు వెంటనే చెల్లించాలి

- నెల నెలా చెల్లించాల్సిన నిధులు గత 7 నెలలుగా బకాయి
- హాస్టల్ విద్యార్థులకు భోజనం ఎలా పెట్టాలి
- ఆర్థిక శాఖ సంక్షేమ శాఖ అధికారులతో బీసీ నేతల చర్చలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాష్ట్రంలోని 2245 ఎస్సీ, ఎస్టీ బీసీ హాస్టళ్ళలో నివసించే 2.92 లక్షల మంది విద్యార్థుల భోజన ఖర్చులను గత 7 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడంలేదు. బడ్జెట్ విడుదల చేయడంలేదు. నెల, నెల సక్రమంగా విడుదల చేయవలిసిన బడ్జెట్‌ను 7 నెలలుగా విడుదల చేయక పోతే హాస్టల్ విద్యార్థులకు భోజనాలు ఎలా పెడుతారని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అద్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సచివాలయంలో ఆర్థిక శాఖ సెక్రెటరిని, బి.సి సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీని కలిసి వెంటనే బడ్జెట్ విడుదల చేయాలనీ కోరడం జరిగింది. హాస్టల్ వార్డెన్లు వడ్డిలకు అప్పులు తెచ్చి హాస్టళ్ళు నడిపిస్తున్నారు. లక్షల రూ. అప్పులు పెరుగడం మూలంగా హాస్టళ్ళు నడుపడం కష్టంగా మారింది. బిల్లులు చెల్లించని కారణంగా వ్యాపారస్థులు హాస్టల్స్‌కి సరుకులు ఇవ్వటానికి నిరాకరిస్తున్నారు. చేసిన బకాయిలు కట్టమని ఒత్తిడి చేస్తున్నారు. వెంటనే బడ్జెట్ విడుదల చేయకపోతే హాస్టళ్ళు మూసివేసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అప్పులు తీర్చలేక వార్డెన్లు ఇబ్బందులకు గురవుతున్నారు. గత 5ఏళ్లుగా హాస్టళ్ళలో 1178 వార్డెన్ పోస్టులు, 1600 వర్కర్ పోస్టులు ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలని కోరినట్లు చెప్పారు. ఇక హాస్టళ్ళ కరెంటు బిల్లుల బకాయిలు గత 12 నెలలుగా చెల్లించడం లేదు. రూ. 8 కోట్లు బకాయిలు పేరుక పోయినవి. విద్యుత్ శాఖ అధికారులు పదే,పదే హాస్టళ్లకు కరెంట్ కట్ చేస్తున్నారు. ఒక వైపు విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. కరెంట్ కట్ చేస్తే విద్యార్థులు ఎలా చదువుకుంటారు. ఒక రోజు కరెంట్ లేకపోతే విద్యార్థులకు పంపులు నడువక వాటర్ సప్లై లేక భోజనాలు పెట్టె పరిస్థితి ఉండదు. అందుకోసం వెంటనే ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలని కోరినట్లు కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గుజ్జ కృష్ణ,జైపాల్ ముదిరాజ్, సి.రాజేందర్ ముదిరాజ్, శివ, భాగ్యరాజ్, ప్రశాంత్, ఆంజనే యులు, గౌతమ్, భాస్కర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

'న్యాయపరమైన చిక్కులు అధిగమిస్తాం'

విజయవాడ, మేజర్‌న్యూస్ః కాపు లకు ఐదు శాతం రిజర్వేషన్ల బిల్లు విషయమై న్యాయపరమైన చిక్కులను అధిగ మిస్తామని ఏపీ కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. బుధవారంనాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, అవసరమైతే కోర్టులో కేవియట్ కూడా వేస్తామని స్పష్టం చేశారు. అగ్రవర్ణాల పేదల్లో 50 శాతం ఉన్న కాపులకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించడంలో ఎలాంటి తప్పులేదని అన్నారు. బీసీ హోదా కోసం కేంద్రానికి నివేదిక పంపినా ఎలాంటి స్పందన లేదని విమర్శించారు. గురువారం అసెంబ్లీలో బిల్లుపై చర్చ సందర్భంగా కాపులకు ఇంకా ఏంకావాలో ప్రతిపాదిస్తామని ఆయన అన్నారు. ఇప్పటికే కాపు కార్పొరేషన్‌కు రూ. 4,100 కోట్లు కేటాయించినట్లు కొత్తపల్లి సుబ్బారాయుడు తెలిపారు.



ఎస్సారెస్పీ ద్వారా 14.40 లక్షల ఎకరాలకు నీళ్లు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఎస్సారెస్పీ ద్వారా 14 లక్షల 40 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాల్సి ఉందని మాజీ ఆర్థికశాఖమంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలిపారు. గతంలో 5 లక్షల ఎకరాలకు మించి నీళ్లు ఇవ్వలేదని గుర్తు చేశారు. పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు సూచించామని చెప్పారు. జలసౌధలో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సమావేశంలో ఈటల రాజేందర్‌తోపాటు, ఈఎన్సీ మురళీధర్, ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యేలు జగదీశ్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, వొడితేల సతీశ్, రామలింగారెడ్డి, రసమయి బాలకిషన్, ఆరూరి రమేశ్, సీతక్కతో పాటు పలువురు పాల్గొన్నారు. రబీ సాగుకు కావాల్సిన నీళ్లు, రెండో దశ కాల్వల పనుల పురోగతిపై సమీక్షించారు. ఈసందర్భంగా ఈటల మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్‌ను బలోపేతం చేసుకోవాల్సి ఉందన్నారు. అధికారికంగా చెరువులు, కుంటలు నింపాలని సీఎం కేసీఆర్ చెప్పారని తెలిపారు. దీంతో భూగర్భ జలాలు, మత్స్య సంపద పెరుగుతుందని పేర్కొన్నారు. జూన్ 30 వరకు కేటాయించిన నిధులు 100 శాతం ఖర్చు చేస్తామన్నారు. అవసరమైతే మరిన్ని నిధులు తెచ్చుకుంటామని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఎండాకాలంలో రైతాంగానికి నీళ్లు ఇచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు. చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇస్తామన్న ఈటల రాజేందర్, ఎ రబీకి ఫిబ్రవరి 10 నుంచి ఒక విడుత పంటలకు నీళ్లు ఇస్తామని ఈటల రాజేందర్ ప్రకటించారు.

స్పీడు పెంచిన కాంగ్రెస్

అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ? • 7 నుంచి దరఖాస్తుల ఆహ్వానం

• కేంద్రంలో మనకే అవకాశం • పార్టీ శ్రేణులకు ఊమెన్ చాందీ దశదిశానిర్దేశం • జనంలోకి చొచ్చుకెళ్లండి • స్థానిక సమస్యలపై పోరాటం చేయండి • వెలుగొండపై ఏలూరి రామచంద్రారెడ్డి పోరాటానికి ప్రశంస • ఎన్నికల మ్యానిఫెస్టోలో రాహుల్ హామీతోపాటు ప్రాజెక్టుల అంశాన్ని చేర్చే యోచన • అభ్యర్థుల అన్వేషణకు గ్రీన్ సిగ్నల్ • ఏపీలో కసరత్తు ప్రారంభించిన కాంగ్రెస్ ?

(ఏపీ-పొలిటికల్ బ్యూరో) : ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే టీడీపీ, వైసీపీ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించిన నేపథ్యంలో ఏపీలో ప్రక్రియకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కూడా తమ అభ్యర్థుల ఎంపికకు శ్రీకారం చుడుతోంది. ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాల్లో పోటీచేసే యోచన ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని ఆ పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకొంది. జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఆదరణ నేపథ్యంలో ఏపీలోనూ తమకు పుష్కల అవకాశాలుంటాయన్న సంకేతాన్ని పార్టీ శ్రేణులకు హస్తం పార్టీ నాయకత్వం పంపుతోంది. వచ్చే ఎన్నికల్లో తమకు మంచి భవిష్యత్తు ఉంటుందన్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను కూడా అంతే జాగ్రత్తగా చేపట్టాలని యోచిస్తోంది. ఇందుకోసం పారదర్శక విధానాన్ని అమలు చేస్తామన ఇప్పటికే పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం సంకేతాలు పంపింది.

అన్ని స్థానాల్లో పోటీ...అభ్యర్థుల జాబితాపై త్వరలోనే నిర్ణయం?

వచ్చే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ, లోక్‌సభ అన్ని స్థానాలలో పోటీచేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు అభ్యర్థుల ఎంపిక కసరత్తు చేయాలని ఆ పార్టీ శ్రేణులకు ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ ఊమెన్ చాందీ సూచించారు. ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన ఊమెన్ చాందీ పార్టీ నేతలను ఎన్నికలకు సమాయత్తమయ్యే దిశగా దశాదిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పార్టీ పరిస్థితిపై, వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ నేతలతో ఊమెన్ చాందీ చర్చించారు. వచ్చే ఎన్నికలకు సంబంధించి ఎలాంటి పొత్తులు ఉండవని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే ముందుకెళ్తోందని ఊమెన్ చాందీ సంకేతాలిచ్చినట్లు సమాచారం. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 175 స్థానాల్లో, 25 లోక్‌సభ స్థానాల్లోపోటీచేయాలని నిర్ణయం తీసుకొన్నారు. ఈ సారి సరికొత్త రీతిలో అభ్యర్థుల ఎంపిక చేయనున్నారు. డీసీసీలు ఈ మేరకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. అందరూ టిక్కెట్టు కోసం దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించడంతోపాటు వారి వ్యక్తిగత రాజకీయ అనుభవం, ప్రజల్లో వారికున్న గుర్తింపు, పార్టీ కోసం వారి చేసిన శ్రమ ఆధారంగా ఈ సారి ఎన్నికల్లో అభ్యర్థులను ఎంపిక చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకొంది.



పకడ్బందీగా ఎన్నికల మ్యానిఫెస్టో ?

వచ్చే ఎన్నికలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను కీలకంగా రూపొందిస్తున్నామని ఊమెన్ చాందీ పార్టీ శ్రేణులకు చెప్పినట్లు సమాచారం. ఇటీవల మూడు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడిన అంశాలతోపాటు అందరికీ కనీస్ఠ ఆదాయం, చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ల హామీని రాహుల్‌గాంధీ ఇచ్చిన విషయం తెలిసిందే. వీటిని కూడా మేనిఫెస్టోలో చేర్చనున్నట్లు ఆయన తెలిపారు. ఇదిలావుంటే రాష్ట్రంలోని స్థానిక సమస్యలతోపాటు స్థానికంగా ఉన్న డిమాండ్లను కూడా పరిగణనలోనికి తీసుకోవాలని ఊమెన్ చాందీ పార్టీ నేతలకు చెప్పారు. వెలుగుగొండ ప్రాజెక్టు పూర్తిచేయాలని కోరుతూ ఇటీవల ఏపీ పీసీసీ అధికార ప్రతినిధి ఏలూరి రామచంద్రారెడ్డి కొన్ని రోజుల నుంచి పోరాటం చేస్తూ ఇటీవల దీక్ష కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. ఈ దీక్షకు స్థానికంగా ఉన్న ప్రకాశం జిల్లా ప్రజలనుంచి పెద్ద ఎత్తున్న స్పందన రావడంతో ఏలూరి రామచంద్రారెడ్డికి ఏపీ పీసీసీ నేతలు అందరూ అభినందించారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తికోసం ఏపీ పీసీసీ నేత ఏలూరి రామచంద్రారెడ్డి చేపట్టిన దీక్ష అంశం ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన ఊమెన్ చాందీ దృష్టికి వచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో వెలుగొండ ప్రాజెక్టు అంశాన్ని చేర్చాలని, దానికి కేంద్రం నుంచి నిధులు ఇచ్చేలా హామీ ఇవ్వాలని ఏలూరి రామచంద్రారెడ్డి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ ఊమెన్ చాందీ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దానికి అనుకూలంగా స్పందించారు. ఇలా ప్రతి ఒక్కరూ స్థానిక అంశాలతోపాటు, స్థానిక సమస్యలపై పోరాటం చేయాలని పార్టీ నేతలకు ఆయన దశాదిశానిర్దేశం చేశారు.

ఎన్డీయే పాలనలో రాజ్యాంగ వ్యవస్థలు ధ్వంసం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః దేశంలో రాజ్యాంగ సంక్షోభం రాకుండా ఆగింది... సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు వల్లనే రాలేదని కాంగ్రెస్ నేత మల్లు రవి అన్నారు. బుధవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎంతో కాలం పరిపాలించిన ఇలాంటి పరిస్థితులు రాలేదు.

ఒక్క ఎన్డీఏ ప్రభుత్వంలోనే ఈ పరిస్థితులు ఏర్పడ్డాయి. అన్ని రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేసారు. కొలకోతలో ...కమీషనర్‌ని అరెస్ట్ చేసేందుకు సీబీఐ యత్నించడం సరికాదు అని అన్నారు. అతను సహకరించక పోతే న్యాయస్థానం తలుపు తట్టొచ్చు కదారాజ్యాంగమే... పాలనాపరమైన అధికారాలను కల్పించింది. దానిని ప్రతి ఒక్కరు గౌరవించాలసి ఉంది. ప్రధాన మంత్రి...తనకి తోచిన దానినే చేసుకు వెళుతున్నారు. ఒకరిని ఒకరు గౌరవించేట్లు ఉండాలి.

మమత గౌట్‌ను బలహీన పరచాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నమని మల్లు రవి విమర్శించారు.

న్యాయవాదుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న హెల్త్‌కార్డులను కేసీఆర్ అడ్వొకేట్స్ హెల్త్‌కార్డులుగా పేరు మార్చాలని న్యాయ శాఖ కార్యదర్శికి రాష్ట్ర న్యాయవాదుల జేఏసీ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ కొంతం గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం న్యాయవాదుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవి బాధ్యతలను చేపట్టిన తరువాత న్యాయవాదుల సంక్షేమానికి రూ.100 కోట్ల రూపాయల నిధులు కేటాయించారని పేర్కొన్నారు. ఆ నిధులతో అడ్వొకేట్స్ వెల్ఫేర్ ట్రస్టును ఏర్పాటుచేసి న్యాయవాదులకు హెల్త్ కార్డులు అందిస్తున్నారని తెలిపారు. న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేసిన సీఎం కేసీఆర్ పేరిట 'కేసీఆర్ అడ్వొకేట్స్ హెల్త్ కార్డులు' అందజేయాలని న్యాయశాఖ కార్యదర్శిని కోరినట్లు కొంతం గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.

'మోడీ కల ఉచిత ఇల్లు... చంద్రబాబు కల అద్దె ఇల్లు'



విజయవాడ, మేజర్‌న్యూస్: ఏపీకి కేంద్ర ప్రభుత్వం తొమ్మిది లక్షలకు పైగా ఇళ్లను కేటాయిస్తే, టెక్నాలజీ పేరుతో చంద్రబాబు నాయుడు వాటిలో కూడా అవినీతికి పాల్పడుతున్నారని బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ ఆరోపించారు. పేదలకు ఉచిత ఇల్లే నా కల అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్తుంటే, పేదలకు అద్దె ఇల్లే నా కల అని చంద్రబాబు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు కట్టే ఇళ్లల్లో గాలి, వెలుతురు సరిగా రావడం లేదన్నారు. బుధవారం గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో మాధవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ చేత కూడా అబద్దాలు చెప్పించిందని మండిపడ్డారు. గత ఎన్నికల్లో బీసీలకు అనేక హామీలు ఇచ్చిన చంద్రబాబు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, అధికారంలోకి వచ్చాక ఆ విషయం గురించే మరిచిపోయారని విమర్శించారు. రుణమాఫి చేయకుండా ఎన్నికల వేళ డ్వాక్రా మహిళలకు రూ. 10వేలు ఇస్తూ మరోసారి మోసం చేయడానికి చంద్రబాబు యత్నిస్తున్నారని.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. వృద్ధుల పెన్షన్లు రూ.1000 నుంచి రూ.2000 పెంచాలని ఎన్నికల రోజుల్లో గుర్తొంచిందా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధికి సింహభాగం నిధులు కేంద్రం కేటాయించిదని చెప్పారు. ఐదేళ్ల పాలనలో ఏ వర్గానికి న్యాయం చేయని చంద్రబాబుకు గట్టి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

పవన్ పోటీ ఎవరి కలిసొచ్చేను?



- ఏ ప్రధాన పార్టీకి నష్టం కలిగేను ?
- ఒకవైపు ఒంటరిగా ఎన్నికల బరిలోకి టీడీపీ
- పొత్తు లేదంటున్న వైసీపీ అధినేత జగన్
- జనసేన అన్ని స్థానాల్లో పోటీకి సై
- జనసేన పోటీతో ఏ పార్టీ కొంప మునిగెను ?


అమరావతి,సూర్యబ్యూరో: సార్వత్రి 2019 ఏప్రిల్ జరిగే ఎన్నికల్లో జనసేనా అధినేత అన్ని స్థానాల్లో పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. రాష్ట్రంలో జనసేనా పార్టీ క్షేత్ర స్థాయిలో బలోపేతం లేకపోవడంతో అన్ని స్థానాల్లో గెలుపు సాధ్యమేనా అని రాజకీయ వర్గాల్లో చర్చనీయంగా మారింది. జనసేనా పోటీతో ఏ రాజకీయ పార్టీ కొంప మునుగుతుందని, లాభం ఏపార్టీకి రాజకీయ విశ్లేషకులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. రానున్న 2019 ఎన్నికల కోసం అధికార, ప్రతి పక్షా పార్టీలు ఎవరి వ్యూహాల్లోవాళ్లు తలమునకలవుతున్నారు. దీంతో వచ్చే ఎన్నికలకు రాజకీయ పార్టీలన్నీ సమరానికి ఇప్పటినుంచే సిద్ధమౌతున్నాయి. గతంలో టీడీపీ, బీజేపీ, జనసేనా పొత్తు కట్టి ఎన్నికలకు వెళ్లాయి. దీంతో కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చింది. కాని ప్రస్తుతం టీడీపీతో జనసేనా, బీజేపీ రాంరాం చెప్పడంతో ఎవరికి వారు ఒంటరిగా బరిలోకి దిగాడానికి సిద్ధమయారు. ఇదే సందర్భంలో టీడీపీకూడా ఒంటరిగా పోటీకి సిద్ధమవుతోంది. ఇదిలావుంటే వైసీపీ అధినేత వై.ఎస్.జగన్ ప్రజా సంకల్ప యాత్రలో పొత్తులు ఉంటాయన్న ప్రచారాన్ని నమ్మొదు అని తెలిపారు. ఈ నేపథ్యంలో జనసేనా అధినేత పవన్ కళ్యాణ్ ఏపీలో175 స్థానాల్లో పోటీ చేస్తామని కార్యకర్తల సమావేశంలో పేర్కొన్నారు. జనసేనా అన్ని స్థానాల్లో పోటీకి దిగడంవల్ల ఏ రాజకీయ పార్టీకి నష్టం జరుగుతుందని రాజకీయ వర్గాలో చర్చ జరుగుతుంది. జనసేనా పార్టీకి ఇప్పటి వరకు క్షేత్ర స్థాయిలో క్యాడర్ లేని కారణంగా ఆ పార్టీ బలం నామమాత్రంగానే రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే జనసేన పార్టీ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని 175 స్థానాల్లో పోటీచేస్తానని వెల్లడించింది. ఒకవేళ ఆ పార్టీ వామపక్షాలతో జతకట్టి పోటీచేసినా రాష్ట్రంలో అన్ని స్థానాల్లో గెలుపు ప్రభావం చూపలేని పరిస్థితి. కారణం బలమైన ఓటు బ్యాంకు సాధించుకొనే దిశగా రాష్ట్రంలో తొలినుంచి ఆ పార్టీ ప్రయత్నం పెద్దగా లేదు. ఒక ఏడాది నుంచి తెరపైకి వచ్చిన జనసేన అధినేత అప్పుడప్పుడు మాత్రమే జనంలోకి వెళ్తున్నారు. నిత్యంజనంలోకి వెళ్లితేనే జనసేన ప్రభావం చూపే అవకాశముండేదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే సినీ హీరోగా ఆకర్షణ ఉన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రభావం పూర్తిగా ఉండదని చెప్పలేము అని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. గెలుపునకు అవసరమైన ఓట్లు సాధించలేకపోయినా తనకున్న ఆకర్షణ వల్ల పవన్ కళ్యాణ్ తన పార్టీకి కొద్దిశాతం ఓట్లు సాధించగలరని, ఆయన ఓట్లుతో ఏదో ఒక పార్టీ గెలుపు ఓటములు పొందే అవకాశముందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే జనసేన ఒంటరిగా పోటీచేయడం వల్ల ప్రజా వ్యతిరేక ఓట్లనే చీల్చుతారని ఇది వైసీపీకి మైనస్ చేస్తుందా అన్న ఆలోచనను రాజకీయ వర్గాలు వ్యక్తంచేస్తున్నాయి. పార్టీ బలోపేతంగా లేక పోవడంతో పోటీ స్థానాల్లో పెట్టడం వల్ల జనసేన పార్టీ ఓట్లు చీల్చడంతో అధికార టీడీపీకి మేలు జరుగుతుందా, మరో రాజకీయ పార్టీకి నష్టం జరుగుతుందా అనేది రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. వైసీపీ గత ఎన్నికల్లో టీడీపీతో పోల్చితే 1.8 శాతం తేడా ఓట్లుతో ఓడిపోయింది. ఈ నేపథ్యంలో ఒంటరిగా ఎన్నికల్లోకి వెళ్లడానికి వైసీపీ అధినేత వై.ఎస్.జగన్ ఆలోచనల్లో ఉన్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. జనసేనా వామ పక్షాలతో కలిసి పోటీ చేయడానికి సిద్ధమౌతున్నట్లు తెలుస్తుంది. ఈనేపథ్యంలో బీజేపీ ఒంటరిగా ఎన్నికల్లో పోటీ చేస్తుందా...? మరోపార్టీతో పొత్తు పెట్టుకుంటారా అనేది ఇంక స్పష్టత లేదని పార్టీ వర్గాలు పెర్కోన్నారు. బీజేపీ ఒంటరిగా పోటీచేసినా దాని ప్రభావం రాష్ట్రంలో నామ మాత్రమే. అయితే వైసీపీ ఒంటరిగా పోతున్న నేపథ్యంలో జనసేన కూడా ఒంటరిగా ఎన్నికలకు పోతే ప్రజా వ్యతిరేక ఓట్లును ఆ రెండు పార్టీలు సాధించుకోవాల్సి ఉంటుంది. వైసీపీ, జనసేన ఒంటరిగా పోటీచేయడం వల్ల ప్రజా వ్యతిరేక ఓట్లు చీలి టీడీపీకి లాభం జరుగుతుందా అన్నది చర్చాంశనీయంగా మారింది. కానీ టీడీపీ ప్రస్తుత పరిస్థితుల్లో ఉనికి కోసం పోరాడుతోందని, తమ పార్టీకి వచ్చే నష్టం ఏమీలేదని వైసీపీ నేతలు పేర్కొంటున్నారు. జనసేన ఒంటరిగా పోటీచేసినా దాని ప్రభావం మాపై ఉండదని కూడా వైసీపీ నేతలు చెబుతున్నారు. జనసేన ప్రభావం నేరుగా కనిపించలేదని, నాడు టీడీపీ, బీజేపీ కూటమికి ఆయన జై కొట్టారని ప్రస్తావిస్తున్నారు. జనసేన ఇంతవరకు ఏ ఎన్నికల్లోనూ నేరుగా ఒంటరిగా పోటీచేయలేదని ఈ నేపథ్యంలో ఆ పార్టీకి అసలు రాష్ట్రంలో ఉన్న ఓటు బ్యాంకు ఇంత అని ఎలా చెప్పగలమని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.

'బుద్ధా క్షమాపణ చెబితే వదిలేస్తా'



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్నపై బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నేతలు హద్దుమీరి మాట్లాడుతున్నారని విమర్శించారు. తప్పుడు పనుల్ని ఎలా అడ్డుకోవాలో తమకు తెలుసునని జీవీఎల్ అన్నారు. బుద్ధా వెంకన్నపై హోంమంత్రి రాజ్‌నాథ్‌కు ఫిర్యాదు చేశానన్నారు. బుద్ధా వెంకన్న కాల్‌మనీ, సెక్స్ రాకెట్‌లో సూత్రధారని ఆరోపించారు. ఆయన తనకు బహిరంగంగా క్షమాపణ చెబితే వదిలేస్తానన్నారు. సీఎం చంద్రబాబు యూటర్న్ సీఎంగా చరిత్రలో నిలిచారని జీవీఎల్ అన్నారు.

కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల్లో చెక్‌డ్యామ్‌ల నిర్మాణం



- ఎక్కడి కక్కడ నీటి కట్టడిడే లక్ష్యం
- త్వరలోనే మార్గదర్శకాలు జారీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాష్ట్రంలోని కృష్ణా, గోదావరి నదీ పరీవాహక ప్రాంతాల్లో చెక్‌డ్యాంలు నిర్మించాలని నీటిపారుదల శాఖ నిర్ణయించింది. దీంతో ఎక్కడికక్కడ నీటిని కట్టడి చేసి వీలున్నంత మేర ఎక్కువ జలాలను ఉపయోగించుకోవాలని భావిస్తోంది. రాష్ట్రంలోని నదులు, వాగుల పునరుజ్జీవం కోసం అనువైన చోట్ల చెక్‌డ్యాంలు నిర్మించాలని, ఇందుకు అవసరమైన సాంకేతికాంశాలను పరిశీలించి అంచ నా వ్యయంతో నివేదికను తయారు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్, గతంలో నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. దీంతో రిటైర్డ్ ఈఎన్సీ విజయ్‌ప్రకాశ్ నేతృత్వంలోని బృందం పలు అంశాలను అధ్యయనం చేసింది. ఆ అంశాలను క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మైనర్ ఇరిగేషన్ ఇంజనీర్లకు వివరించారు. రాష్ట్రస్థాయి నుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి అధికారి వరకు ఇటీవల నిర్వహించిన ఒక వర్క్‌షాప్‌లో సీఎం చేసిన సూచనలను ఇంజనీర్లకు ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధర్ వివరించారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేస్తామని వెల్లడించారు. సీఎం కేసీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం చాలా కీలకమైందని తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాశ్ అన్నారు. మహారాష్ట్ర, కర్నాటక చాలా కాలం క్రితమే ప్రధాన నదులు, వాటి ఉపనదులపై చెక్‌డ్యాంలు, ఆనకట్టలు కట్టి నీటిని సద్వినియోగం చేసుకుంటున్నాయని తెలిపారు. జహీరాబాద్ ప్రాంతంలోని గొట్టిగానిపల్లె గ్రామంలో ఉన్న ఒకే ఒక్క వాగుపై 12 చెక్‌డ్యాంలు నిర్మించారని, దీంతో గ్రామంలో నీటి వనరుల లభ్యత పెరిగి ఏటా 2 పంటలు పండిస్తున్నారని తెలిపారు. రిటైర్డ్ ఈఎన్సీ విజయ్‌ప్రకాశ్ తన అధ్యయనంలో వెల్లడైన అంశాలను ఇంజనీర్లకు వివరించారు. చెక్‌డ్యాంల నిర్మాణాలకు ఎంపిక చేయాల్సిన వాగులను ఎలా గుర్తించాలి, అందులో ఇమిడి ఉన్న సాంకేతిక అంశాలను పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వెల్లడించారు. ఎన్ఆర్ఎస్ఏ రూపొందించిన మ్యాప్‌ల ద్వారా వాగుల ఎంపికపై చర్చించారు. రాష్ట్రంలోని నదులు, వాగులను మొత్తం 8 స్థాయిల్లో వర్గీకరించామని, నదులు, ఉపనదులు, వాగుల సామర్థ్యాలను బట్టి చెక్‌డ్యాంల నిర్మాణానికి 4 లేదా ఆపైన స్థలాలను ఎంపిక చేయాలని సూచించారు. గోదావరి బేసిన్‌లోని 6,500 కిలోమీటర్ల పొడవులో ఇప్పటికే ఆనకట్టలు, చెక్‌డ్యాంలు, కత్వా లు, బంధాలు మొత్తం కలిపి 319 ఉన్నాయని, కృష్ణా బేసిన్‌లోని 5,700 కిలోమీటర్ల పొడవున్న వాగులపై 466 ఉన్నట్టు గుర్తించామని వెల్లడించారు. ఇందులో అత్యధికంగా చిన్నస్థాయి వాగులపై ఉన్నాయని, పెద్ద వాగులపై ఇప్పుడు చెక్‌డ్యాంలు నిర్మించే అవకాశం ఉందన్నారు. మంచి రాతి పునాది గల స్థలాలను ఎంపిక చేయాలన్నారు. చెక్‌డ్యాంల ప్రతిపాదనలలో మొదటి నుంచీ భూగర్భ జలశాఖతో టచ్‌లో ఉండాలని సూచించారు. 3 మీటర్ల లోతున జలం అందుబాటులో ఉంటే అక్కడ చెక్‌డ్యాంలను ప్రతిపాదించవద్దని చెప్పారు.


త్వరలో ఏపీలో ప్రత్యేక హోదా భరోసా యాత్ర

విశాఖ, మేజర్‌న్యూస్: త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక హోదా భరోసా యాత్ర చేపడతామని ఏపీ పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాస్ వెల్లడించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ త్వరలో ఎన్నికల నోటిటిఫికేషన్ రానున్న సందర్భంగా అసెంబ్లీ, లోక్‌సభకు పోటీ చేసే అభ్యర్థులు రేపటి నుంచి 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. రాష్ట్రంలో పొత్తులు లేకుండా ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్‌తో ఎందుకు కలిసిరారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు దెబ్బకి జగన్ నవరత్నాలు ఎక్కడికో పోయాయని ద్రోణంరాజు శ్రీనివాస్ ఎద్దేవా చేశారు.

కలలు నిజం కాబోతున్నాయి

- నేడే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోర్టు పనులు ప్రారంభించనున్నారు : బూరగడ్డ వేదవ్యాస్
- గతంలో శంకు స్థాపన జరిగినా పనులు పారరంభం కలేదు
- ఈ ప్రభుత్వంలో ముందుకు సాగింది

మచిలీపట్నం, (సూర్య ప్రతినిధి) : చరిత్రలో మచిలీపట్నం ఫిబ్రవరి 7వ తేది మరచిపోలేని రోజని, అనేక దశాబ్దాలుగా బందరు పోర్టు నిర్మాణం కోసం కలలుగంటున్న ఈ ప్రాంత ప్రజలకు అది నిజం కాబోతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోర్టు నిర్మాణం పనులను ప్రారంభించనున్నారని మచిలీపట్నం అర్బన్ డవలప్‌మెంట్ అథిరటి ఛైర్మన్ బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. ముడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన వివేఖరుల సమావేశంలో వేదవ్యాస్ మాట్లాడుతూ గతంలో పోర్టు నిర్మాణం కోసం శంఖుస్థాపన జరిగినా కార్యారూపం దాల్చలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోర్టు నిర్మాణానికి కంకణబద్ధులై, ఇచ్చిన మాట ప్రకారం పోర్టు నిర్మాణం చేసి దేశంలోనే అత్యంత ఆధునాతనమైన పోర్టును అందించనున్నారని అన్నారు. కృష్ణపట్నం పోర్టు, పోలవరం ప్రాజెక్టు పనులు చేపట్టిన నవయుగ సంస్థ బందరు పోర్టు నిర్మాణాన్ని కూడా చెప్పట్టిందని దీంతో పోర్టు నిర్మాణం త్వరితంగా పూర్తావుతుందని అన్నారు. జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పోర్టును రూ.12వేల కోట్ల వ్యయంతో, 32బెర్తులతో 18నెలల్లో పూర్తి చేయనున్నట్లు వేదవ్యాస్ అన్నారు. ఈ మహత్తార మహోన్నతమైన పోర్టు నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రావడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సంతోషమన్నారు. పట్టుదలతో, అకుంటిత దీక్షతో పట్టిసీమను ఏవిధంగా పూర్తి చేశారో, అదే స్పూర్తితో బందరు పోర్టును కూడా పూర్తి చేయనున్నారన్నారు. పోర్టు నిర్మాణం కోసం అర్బన్ డవలప్‌మెంట్ అథారిటి ఏర్పాటుచేసి, దానికి తనను ఛైర్మన్‌గా నియమించి, త్వరితంగా పోర్టు పనులు మొదలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనను ఆదేశించారని వేదవ్యాస్ వివరించారు. చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో 200కోట్లు భూసేకరణకు వ్యయం చేశామన్నారు. పోర్టు నిర్మాణం గ్రామంలోని రైతులకే దక్కుతుందని, ఆయా గ్రామాలలోని రైతులు ఈ ప్రాంత అభివృద్ధి ముందుకు రావడం వల్లనే ఇది జరుగుతోందన్నారు. రైతులందరికీ ఋణపడి వుంటామన్నారు. పోర్టు నిర్మాణం కోసం భూమునిచ్చిన రైతుల పేర్లను శిలాఫలకంపై వుంచుతామని స్పష్టం చేశారు. ఆ రైతుల కుటుంబాల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తామన్నారు. పోర్టు నిర్మాణ పనులకు తొలి అడుగు వేస్తున్నా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఈప్రాంత అభివృద్ధి అనూహ్యంగా జరుగుతుందని, భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని వేదవ్యాస్ అన్నారు. ఈనెల 7వ తేది, గురువారం పోర్టు పనుల ప్రారంభానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రానున్నారు. గనుక ప్రజలు ఈ కార్యక్రమానికి ప్రజలంతా తరలి రావాలని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, అభివృద్ధి చేసి చూపిస్తున్న చంద్రబాబు నాయుడు మరో సారి ముఖ్యమంత్రి కావాలని, అందుకు అందరూ మద్దతునివ్వాలని బూరగడ్డ వేదవ్యాస్ కోరారు.



ఇంట్లోకి చేరి మంచం కింద దూరిన చిరుత పులి

చెన్నై : ఎలా వచ్చిందో, ఎక్కడి నుంచి వచ్చిందోగానీ, ఇంటిలోకి చేరిన ఓ చిరుతపులి మంచం కింద దూరి, ఇంటి వారితో పాటు ఊరివారినీ పరుగులు పెట్టించింది. ఈ ఘటన తమిళనాడు నీలగిరి జిల్లా పందలూరు సమీపంలోని కైవట్టా అనే గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన రైతు, తోటలో పనికి వెళ్లి, మధ్యాహ్నం ఇంటికి వచ్చిన వేళ, మంచం కింద ఏదో చప్పుడైతే చూశాడు. దీంతో మంచం కింద చిరుత పులి కనిపించగా, అతను, అతని భార్య భయంతో బయటకు పరుగులు తీసి ఇంటికి తాళం వేశారు. ఈ విషయాన్ని అధికారులకు చేరవేయడంతో చిరుతకు మత్తు ఇచ్చి లేదా వల వేసి పట్టుకుంటామని తెలిపారు. నీలగిరి అడవుల నుంచి ఇది దారితప్పి వచ్చి ఉండవచ్చని అధికారులు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి రాహుల్ గాంధీ వ్యవహరణ తీరులో గణనీయమైన మార్పు కానవస్తోంది. రాహుల్ ఇప్పుడు మరింత నిర్ణయాత్మక రీతిలో వ్యవహరిస్తున్నారు. అంతే కాదు. మీడియాతో మాట్లాడేటప్పుడు కూడా ఆయనలో ఒక విధమైన పరిణతి కనిపిస్తోంది. రాహుల్ ఇటీవల ఒక ఆంగ్ల దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇది సుస్పష్టమైంది. తన విశాల ప్రపంచ దృక్పథం, 2019 ఎన్నికలను నిర్వచిస్తాయని తాను భావిస్తున్న అంశాలు, సహకారం, పోరాట పటిమ విషయంలో తక్కిన ప్రతిపక్షాలతో కాంగ్రెస్‌కు కలుస్తున్న విషయాలు, భవిష్యత్ ప్రభుత్వ సారథ్యం, మరీ ముఖ్యంగా దేశాన్ని ముందుకు తీసుకుపోవడంపై తాను కంటున్న కల గురించి రాహుల్ వివరంగా మాట్లాడారు. రాహుల్ అభిప్రాయాలతో ఏవరైనా ఏకీభవించవచ్చు లేదా విభేదించవచ్చు. కాని ప్రశ్నలు ఎదుర్కొనడానికి, సవాల్ స్వీకరించడానికి ఆయన సుముఖత వ్యక్తం చేయడం సకారాత్మక ప్రజాస్వామ్య లక్షణంగా పరిగణించవచ్చు. రాహుల్ ఇంటర్వ్యూలో మూడు ప్రధానాంశాలు కనిపిస్తున్నాయి. దేశాన్ని వేధిస్తున్న రాజకీయ ఆర్థిక సవాళ్ల గురించి రాహుల్ సునిశిత అవగాహన ఉన్నది. ఉద్యోగాలు సృష్టించడం, వ్యవసాయ సంక్షోభాన్ని అధిగమించడం, ముఖ్యంగా వ్యవసాయ ఆదాయాలను పెంచడం అత్యంతావశ్యకమని ఆయన సరిగ్గా మదింపు వేశారు. ఆ సమస్యలపై నిరంతరం దృష్టి పెట్టడం ద్వారా రాహుల్ గడచిన ఏడాది కాలంలో అధికార భారతీయ జనతా పార్టీని రక్షణాత్మక ధోరణిలోకి నెట్టగలిగారు. అయితే, ఆ సమస్యల పరిష్కారానికి ఆయన సూచిస్తున్న మార్గాలపై మరింత లోతుగా ఆలోచించడం అవసరం. ఉద్యోగాల సృష్టికి సంబంధించి, రాహుల్ తయారీ, నైపుణ్యాలు, చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలపై ఆయన దృష్టి కేంద్రీకరిస్తున్నారు. అవి మంచి ఆలోచనలే కాని ప్రధాని నరేంద్ర మోడీ తాను పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలకు అంత భిన్నమైనవేమీ కాదు. స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా, ముద్ర అన్నవి ఈ సందర్భంగా ప్రస్తావనార్హమైనవి. ఇక వ్యవసాయానికి సంబంధించి కాంగ్రెస్ అనుసరించిన రాజకీయాలు వ్యవసాయ రుణాల మాఫీ చుట్టూనే సాగాయి. ఈ విషయంలో విశాల

వచ్చే ఎన్నికలకు రాహుల్ అజెండా

దృక్పథం అనుసరించడం అవసరమని రాహుల్ గుర్తించారు. కాని ఇది కూడా మోడీ ప్రవచనాన్ని పోలి ఉన్నది. ఈ విషయంలో కాంగ్రెస్ మరింత వివరణాత్మక విధానాన్ని సూచించవలసిన అగత్యం ఉన్నది. అంటే, ఆ సమస్యలలో కొన్ని ఎందుకు పరిష్కారానికి కష్టంగా ఉన్నాయో పార్టీ గుర్తించాలి. అప్పుడే ప్రత్యామ్నాయ అజెండా మరింత నమ్మదగినదిగా ఉంటుంది. ఇక రెండవ అంశం మరింత రాజకీయపరమైనది. దృఢమైన నిర్ణయాత్మక నాయకత్వానికి, సంక్షోభానికి మధ్య పోటీగా భారతీయ జనతా పార్టీ రానున్న ఎన్నికలను సూచించ వచ్చు కనుక రాహుల్ దానికి ప్రతివ్యూహం అనుసరించ నారంభించారు. ఉమ్మడి ప్రతిపక్ష నేత లేకపోవడాన్ని, రంగంలో పార్టీలు అనేకం ఉండడాన్ని అనుకూల పరిణామంగా ఆయన మార్చారు. రానున్న ఎన్నికలను విభిన్న, ప్రజాస్వామిక పక్షాలకు, ఒక నిరంకుశ నేతకు మధ్య పోటీగా రూపుదిద్దేందుకు అది ఆయనకు అవకాశం కల్పించింది. ఆయన ఎంతో తెలివిగా చేసిన పని అది. ఎందుకంటే భారత రాజకీయ వ్యవస్థ బహుళ పక్షమైనది. పరస్పర విరుద్ధ ఆకాంక్షలు ఉన్న పార్టీలు కలసి పని చేసేందుకు అది వీలు కల్పిస్తోంది. అయితే, వోటర్లను అది సులువుగా ఆకర్షించలేకపోవచ్చు. నాయకత్వం అంశం ఆధారంగా వోటర్లు తాము ఎటు వైపు మొగ్గాలో తేల్చుకోవడం అంతకంతకు ఎక్కువ అవుతోంది. సంకీర్ణాలు విపరీతమైన అవరోధాలను సృష్టిస్తాయని, పాలనను కుంటుపడేస్తాయని అనేక మంది భావిస్తున్నారు. ఇటీవలి సంవత్సరాలలో కానవస్తున్న ధోరణి ఏమిటంటే ఏదో ఒక పక్షానికి అనుకూలంగా ప్రజల తీర్పు రావ డం. మరి రాహుల్ తాజా ప్రతిపాదన ఆ విషయంలో సత్ఫలితాన్ని ఇస్తుందా అన్నది వేచి చూడవలసి ఉంటుంది. ఇక మూడవ అంశం ప్రస్తుత ప్రభుత్వం న్యాయవ్యవస్థ నుంచి దర్యాప్తు సంస్థల వరకు అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నదన్న రాహుల్ భావన. తక్కిన ప్రతిపక్షాలు, పౌర సమాజంలో అధిక భాగం ఆ ఆందోళనలో పాలుపంచుకుంటున్నాయి. రాహుల్ ఆ ఆందోళనను వ్యక్తం చేయడం సబబే. అయితే, ఇక్కడ ఒక సమస్య ఉన్నది. వ్యవస్థలను నిర్వీర్యం చేయడంలో అంతరం ఉండవ చ్చేమో గాని ఆ వ్యవస్థల పట్ల అనుసరించిన తీరులో, తన ప్రత్య ర్థులపై వాటిని ప్రయోగించేందుకు వెనుకాడకపోవడంలో కాంగ్రెస్ చరిత్ర సువిదితమే. ఆ కారణంగా ఈ అంశం ఆ పార్టీ నైతికతను దెబ్బ తీస్తున్నది. ఈ అంశంపై తన విశ్వసనీయతను రాహుల్ కాపాడుకోవాలంటే సంస్థాగత స్వతంత్ర ప్రతిపత్తిని మన్నిస్తామని, రాజ్యాంగంలో నిర్దేశించిన రక్షణలు పాటిస్తామని రాహుల్ ప్రతిన బూనాలి.

ఆంక్షలతో అమెరికా కక్షసాధింపు

అమెరికా పెత్తనాన్ని ధిక్కరిస్తూ సామ్యవాదాన్ని అవలంబిస్తున్న దేశంగా నిలుస్తోన్న దక్షిణ అమెరికా దేశం వెనెజులా తీవ్ర సంక్షోభంలో ఉంది. గత కొన్నేళ్లుగా ఆర్థిక యుద్ధంలో ఉన్నట్లు ప్రకటించిన ఆ దేశం ప్రస్తుతం రాజకీయ, సామాజిక సంక్షోభంలో చిక్కుకోవడంలో అమెరికా హస్తం పెద్ద పాత్ర వహిస్తుంది. ఆ దేశపు తిరుగులేని నేత చావెజ్ మరణించిన పిమ్మట అధ్యక్షుడిగా మదురో ఎన్నిక కాబడినా ఆ దేశపు రాజకీయ, ఆర్థిక అంతర్గత విషయాల్లో నేరుగా తలదూర్చడం అమెరికా పెద్దల వశం కాలేదు. అందుకనే పరోక్ష పద్ధతుల్లో వెనెజులా దేశాన్ని దారిలోకి తెచ్చుకోడానికి వారు చూస్తున్నారు. ఒబామా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మొదలైన ఆంక్షల యుద్ధం ట్రంప్ జమానాలో మరింత ఉధృఎతమైంది. వెనెజులా దేశానికి ఆదాయంలో ముఖ్య భాగం పెట్రోల్ ఎగుమతులు ద్వారా వస్తుంది. అమెరికా అంచెలంచెలుగా ఆ దేశం నుండి పెట్రోల్ దిగుమతులు తగ్గిస్తూ వచ్చింది. ఆ దేశంలో ఉన్న పెట్రోల్ బావుల్ని గతంలో చావెజ్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు జాతీయం చేసి ప్రయివేట్ శక్తుల్ని కట్టడి చేసాడు. గత కొద్ది ఏళ్లుగా పెట్రోల్ ధరలు తగ్గుతూ రావడంతో వారి ఆదాయం తగ్గింది. ద్రవ్యోల్బణం కొన్ని లక్షల శాతం పెరిగింది. మందులు, తిండి కొరత పెరిగింది. ప్రజారోగ్యం ఉచితమే అయినా మందుల కొరత, సిబ్బంది కొరతతో దిగజారింది. ముప్పై లక్షల మంది ఉపాధి వెతుక్కొంటూ దేశం విడిచి వెళ్లినట్టు తెలుస్తోంది. ఇలాంటి సందర్భంలో రాజకీయ సంక్షోభం అదనం. ప్రజాభిప్రాయంతో ఎన్నికల ద్వారా మదురో అధ్యక్షుడిగా ఉన్నారు. జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడిగా ఉన్న ప్రతిపక్ష నాయకుడు గైడో తాను దేశాధ్యక్షునిగా ప్రకటించుకొంటే వెంటనే అమెరికా, దాని మిత్రులు తాము అతన్ని గుర్తిస్తున్నట్టు ప్రకటించారు. అయితే వెనెజులా సైన్యం కూడా ఆయన్ని ఆమోదించలేదు. ఈ అంతర్గత వివాదాన్ని చూపి అమెరికా వెనెజులా లో అతిపెద్ద ప్రభుత్వ పెట్రోలియం సంస్థ లావాదేవీల్ని స్థంబింప చేసింది. తద్వారా మరింత ఆర్థిక నష్టాల్లోకి ఆ దేశాన్ని నెట్టడం, దారిలోకి తెచ్చుకోవడం దాని ఉద్దేశ్యం. ఇది అంతర్జాతీయ న్యాయసూత్రాలకు, వ్యాపార నిబంధనలకు విరుద్ధం. అంతర్జాతీయ సమాజం ఈ దుందుడుకు చర్యని ఖండించాలి.

డా.డి.వి.జి.శంకరరావు, మాజీ ఎంపీ, పార్వతీపురం

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha,
Plot.No.185, MCH no. 258/1/185,
Siddi vinayk nagar, Opp:Hi-Tech City, Hyd-57
Mail: *editpage@suryaa.com*

అన్ని పార్టీలలోనూ జంపింగ్‌లు ఖాయం

ఎం.వి.ఎస్. సత్య
8333011972

- కాపు రిజర్వేషన్లతో రంగంలోకి దిగుతున్న తెలుగుదేశం
- టిడిపి నుంచి సభ్యులను రప్పించే యత్నంలో వైసిపి
- సీనియర్లకు ఆహ్వానంతో పవన్ సరి కొత్త రాజకీయం
- కమలం పార్టీలో ఉండేదెవరో? వెళ్లేదెవరో?
- అత్యంత ఖరీదైన పర్వంగా మారబోతున్న ఏపి ఎన్నికలు



అన్ని పార్టీల అధినేతలకు అసమ్మతి పోరు ఈ సారి ఎన్నికల నాటికి తప్పేటట్టు లేదు. తమ పార్టీ తమని గౌరవించడం లేదంటూ ఇతర పార్టీలలోకి వచ్చిన వారు కొందరైతే, ఇప్పటికే సీటు ఖాయమన్న భరోసాతో ప్రచారాన్ని ఆరంభించేసిన వారు మరికొందరు. అయితే చివరనిమిషం వరకు తమకు సీటు దక్కుతుందో లేదో అన్న ఆందోళనతో ఉన్న వారు మరికొందరు. వలస వస్తున్న నేతలకు ఎక్కడ సీటు ఖరారు చేసి తనకు అదృష్టాన్ని కాలరాసేస్తారేమో అన్న భావనలో ఉన్న నేతలంతా పక్కపార్టీల వైపు చూడటం ఆరంభించారు. ఈ సీన్ ఇప్పుడు ఏపిలోని అన్ని పార్టీలలోనూ కనిపిస్తోంది. సీటుటు ఖాయం చేస్తారా? గోడ దూకేయమంటారా? ఈ వారంలో తేల్చి చెప్పాల్సిందే. ప్రధానపార్టీలకు బలమైన అభ్యర్థులు విసురుతున్న సవాల్ ఇది.

ఆరునెలల ముందుగానే అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తామంటూ హడావిడి చేసిన చంద్రబాబు నాయుడు ఇప్పటికే గప్ చుప్ గా ఉన్నారు. ఇంతవరకూ నియోజకవర్గ ఇన్ ఛార్జులుగా ఉన్నవారిని మారుస్తూ గందరగోళం సృష్టిస్తున్న వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఇంకా స్పష్టతకు రాలేదు. మరో నెలరోజుల్లో ఎన్నికల షెడ్యూలు రాబోతోంది. మూడు నెలలలోపు ఎన్నికల తంతు ముగియబోతోంది. అయినప్పటికీ ప్రధానపార్టీలు అభ్యర్థులకు క్లియరెన్సు ఇవ్వలేకపోతున్నాయంటే ఆయా పార్టీల నేతలు, అధినేతలు ఎంత ఆందోళనలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు.

ప్రత్యర్థులు ఎవరిని బరిలో దింపుతారోననే అనుమానం వీరిని అభ్యర్థులు ప్రకటించే విషయాన్ని సాగదీంచేలా చేస్తోంది. ఇప్పటికిప్పుడు అభ్యర్థులను ప్రకటిస్తే, అంతకు మించి బలమైన నేతని ఎదుటి పార్టీ రంగంలోకి దింపితే పోటాపోటీ వాతావరణం నెలకొని ఉన్న స్థితిలో ప్రత్యర్థి తేలకుండా ఎవరో ఒకరికి టిక్కెట్టు ఇచ్చేస్తే మునిగిపోతామనే భావనలో ఉన్నాయి పార్టీలు. ఫలితంగా ఇప్పటికే తామే పార్టీ తరపున అభ్యర్థులం అంటూ ప్రకటించుకున్న వారిలో తీవ్ర అసహనం నెలకొంటోందన్నది నిజం.

ఈ క్రమంలో పార్టీకి సంబంధించి అధినేతలు తమకు టిక్కట్టెప్పుడు ఇస్తున్నట్లు ఎప్పుడు ప్రకటిస్తారో అనే ఎదురుచూపులు చూస్తున్నా. ఇది ఎన్నాళ్లో తెలియనిస్థితి. అసలు తాము అభ్యర్థులమా? కాదా అనే అయోమయ పరిస్థితి. అందుకే జంప్ జిలానీల సంఖ్య ఎన్నికల నాటికి పెరిగిపోయే ఆస్కారం కనిపిస్తోంది. అటు అనంతపురం నుంచి ఇటు శ్రీకాకుళం వరకూ ప్రధాన పార్టీలు తిరుగుబాట్లను చవిచూస్తున్నాయి. పొటెన్షియల్ క్యాండిడేట్లుగా భావిస్తున్న వారు పక్కచూపులు చూస్తున్నారనటంలో సందేహం లేదు.

అగ్రవర్ణాల్లోని పేదలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. దాంట్లో అయిదు శాతం కాపులకు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో బీసీల్లో చేరుస్తామని తాము ఇచ్చిన హామీని నెరవేర్చుకోలేని స్థితిలో కేంద్రానికి అసంబ్లీ తీర్మానాలెన్ని పంపినా ఫలితం లేక పోవటంతో ఇదే ప్రత్యామ్నాయంగా టీడీపీ అధినేత భావించారు. దీనివల్ల కావు కార్డు తమకు అనుకూలంగా ఎన్నికల్లో పనిచేస్తుందనే అంచనాలో ఆ పార్టీ నేతలు ఉన్నారు. అయితే కేంద్ర అగ్రవర్ణాల పేదలు పేరుతో 10శాతంగా ఇచ్చిన రిజర్వేషన్లు తగ్గించే ప్రక్రియ చేపట్టడానికి మీరెవరని కొందరు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు.

నిజానికి రాష్ట్ర ప్రభుత్వం అగ్రవర్ణ పేదలకు ఇచ్చిన రిజర్వేషన్ల నుంచి 5 శాతం కాపులకు కేటాయించడం వల్ల ఇతర కులాల రిజర్వేషన్లు కుదించుకుపోయే ప్రమాదం లేకపోలేదు. ముఖ్యంగా రాష్ట్రంలో అగ్రవర్ణాలైన రెడ్డి, కమ్మ, బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ ఇలా అన్నిటికీ కలిపి అయిదుశాతం రిజర్వేషన్‌కు పరిమితమవుతుంది. కావులకు అయిదు శాతం విభజన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంకు చట్టబద్ధత కలిగిన పక్షంలో మిగిలిన పెద్దకులాలన్నీ వ్యతిరేకమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

ఇక రాష్ట్ర జనాభాలో సంఖ్య రీత్యా కావులు ఎక్కువగానే ఉన్నారనటంలో సందేహం లేదు. ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా ఏకమొత్తంగా కాపుల ఓట్లన్నీ తెలుగుదేశానికి పడతాయని చెప్పడం కూడా కష్టమే. ఎందుకంటే, ఈ ఓట్లని తమ సొంతం చేసుకోవాలని చూస్తున్న జనసేనాని ఈసారి బరిలో ఉండి కాపులను తమవైపుకు రప్పించుకునే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఇది టీడీపీకి విఘాతం కలిగిస్తుంది.

మరోవైపు అగ్రవర్ణ రిజర్వేషన్లలో మళ్లీ విభజన చేసిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను చెప్పుకోవాలి. పర్యవసానాలను పట్టించుకోకుండా రాజకీయమైలేజీని దృష్టిలో పెట్టుకుని తక్షణం ఈ నిర్ణయం తీసుకున్నారు. మిగిలిన అగ్రవర్ణాలు కచ్చితంగా వ్యతి రేకంగా ఓటు వేసే చాన్సులున్నాయి. దాదావు 40 స్థానాల్లో దీని ప్రభావం ఉంటుందనేది టీడీపీ నేతలే అంచనా వేస్తున్నారంటే పరిస్థితి మార్పుని గమనించినట్టే కనిపిస్తోంది. ఇంకోవైపు ఎస్సీల నుంచి క్రిస్టియన్ మతం తీసుకున్న వారిని ఎస్సీలలోనే కొనసాగించేలా ఎపి సిఎం చంద్రబాబు ఓ తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ఇది ఆయా వర్గాలను దగ్గర చేయటంతో పాటు విపక్ష వైసిపికి గతంలో పడిన ఓట్లు ఈ సారి తమ సొంతం కానున్నట్టు భావిస్తున్నట్టే కనిపిస్తోంది.

రిజర్వేషన్ల గోల ఇలా ఉంటే పార్టీలో చేరేందుకు వస్తున్నవారిని ఎలా చేర్చుకోవాలన్న దానిపై తెలుగుదేశం పార్టీ మల్లగుల్లాలు పడుతుతోంది. ఈ క్రమంలో కొందరు శాసనసభ్యులను కూడా వదులుకోవాల్సి రావచ్చన్న మాట ఆ పార్టీ వర్గాలలో వినిపిస్తోంది. ఇన్నళ్లూ తాను ఈ విషయంలో సురక్షితం అనుకున్న తెలుగుదేశం పార్టీ ఇప్పుడు కొంత మీమాంసలో పడినట్టే ఉంది. గతంలో రాయలసీమ జిల్లాల్లో పార్టీ ఇంకా పట్టు సాధించలేకపోతున్నామన్న భావన నెలకొని ఉన్నా, పట్టిసీమతో ఈ ప్రాంతానికి నీళ్లు అందజేయటం వల్ల జనంలో మార్పు తీసుకువచ్చామని, ఈ సారి రాయలసీమలో మరిన్ని సీట్లు గెలుస్తామన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు నాయకులు. అయితే కొందరు ఎమ్మెల్యేలు సైతం ఎన్నికల ఘడియల్లో వైసీపీ వైపు జంప్ కావచ్చని రాజకీయ రూమర్లు మొదల య్యాయి. ఇప్పటికే కడపజిల్లలో ఏకైక తెలుగుదేశం సభ్యుడిగా ఎన్నికైన రాజం పేట శాసనసభ్యుడు మేకా తెలుగుదేశం పార్టీని వీడి వైసీపి తీర్థం పుచ్చుకోగా నం ద్యాల ఎన్నికలలో చంద్రబాబుకు అత్యంత సన్నిహితంగా మెలిగి, అక్కడ విజయంలో కీలక భూమిక పోషించిన మరో శాసనసభ్యుడు ఆమంచి కృష్ణ మోహన్ సైతం తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి వైసిపిలో చేరాలని నిర్ణయించుకున్నట్టు కనిపిస్తోంది. అలాగే కడప జిల్లాలలో తెలుగు దేశం పార్టీ లేకుండా చేసి తన ఆధిపత్యాన్ని నిలుపుకునేందుకు వైసిపి ఎనలేని ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే పలువురు తెలుగుదేశం నేతలను పార్టీలోకి రప్పించుకునే ప్రయత్నంలో భాగంగా విజయసాయిరెడ్డితో సహా సీనియర్లని రంగంలోకి దింపింది.

అయితే గత మూడు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా దాదావు 20 నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జులను మార్పు చేశారు జగన్ మోహన్ రెడ్డి. నాలుగేళ్ల నుంచి పార్టీని పోషిస్తూ వచ్చిన తమను దూరం పెట్టడం భావ్యం కాదని వారు వాపోతున్నారు. అధికార పార్టీని ఎదుర్కోవడంలో అనేక కష్టనష్టాలు చవిచూశామంటున్నారు. పైపెచ్చు పార్టీ కార్యకలాపాలు, ఆందోళనలు నిర్వహించడానికి కోట్ల రూపాయలు వెచ్చించామని చెబుతున్నారు. తమ చేతులు ఖాళీ చేసుకున్న తర్వాత పార్టీ మొండి చేయి చూవుతోందని ఆరోపిస్తున్నారు. ఇంతవరకూ పార్టీకి అనుసంధానంగా చాలా మంది నేతలు పనిచేస్తూ ఉండటంతో క్యాడర్‌లో వారికి కొంతమేరకు పట్టు ఉంది. ఇన్ఛార్జులను మార్చిన నియోజకవర్గాల్లో సొంత పార్టీలోనే తిరుగుబాటుల బెడద ఎక్కువగా కనిపిస్తోంది. ఇప్పటికే పార్టీ వ్యతిరేకప్రచారానికి చాలా మంది రడీ అయిపోతూనే పార్టీపై విమర్శలు చేసూత అటు తెలుగుదేశంలో లేదా జనసేనలో చేరేందుకు అంతర్గత అసంతృప్తి ప్రధానకారణమవుతోంది. ప్రస్తుత పరిస్థితిలో కనీస సర్దుబాటు చేసుకోకుండా ఎన్నికలకు వెళితే చాలా నియోజకవర్గాల్లో పరిస్థితులు ప్రతికూల మవుతాయని పార్టీలోనే ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే వీటిని అధిగమించి ఎన్నికల నాటికి పరిస్థితి తమకు అనుకూలంగా మారుతాయన్న భరోసా కలిగించేందుకు పార్టీ నేతలు చేస్తున్న ప్రకటనలు ఎంతవరకు కలసి వస్తాయన్నది ప్రశ్నార్థకం.

మరోవైపు పవన్ ఇటీవల చెప్పినదాని బట్టి అన్ని నియోజకవర్గాల్లో వివిధ పార్టీలలో ఎనియర్ నాయకులను జనసేనలో చేరాలని ఆహ్వానం పంపారు. వివిధ పార్టీల నేతలు పార్టీలోకి రప్పించడం ద్వారా పార్టీని బలోపేతం చేయటం జరుగుతుందని ఆతను భావిస్తున్న నేరుగా జంపింగ్‌లను ప్రోత్సహించినట్టునన్న వాదన వినిపిస్తోంది. జనసేనలోనూ టిక్కెట్లు ఆశిస్తున్న నేతలు అవి వచ్చే దారి కనిపించక అసమ్మతి రాగాలాలపిస్తున్నారు కొందరు బిజెపిలో చేరిపోయారు. కానీ లోపల పనులు అందరిలా చేసి బయటకు మాత్రం యువతకు, కొత్తవారికి, ప్రశ్నించేవారికి అవకాశం ఉంటుంది జనసేనాని కబుర్లు చెపుతున్నా ఎన్నికల నాటికి అభ్యర్థులుగా కొత్తవారికి కాకుండా ఆర్థికంగా ఉన్నవారికే అవకాశాలు దక్కేలా ఉంది.

ఇక బిజెపిలోనూ ఇదే పరిస్థితి, గత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలంతో గెలిచిన కమలం శాసనసభ్యుల ఇప్పుడు మళ్లీ పదవి అందుకోవాలంటే పార్టీ మారాల్సిందే అని భావిస్తున్నారు. ఇప్పటికే ఓ శాసనసభ్యుడు జనసేన పంచన చేరగ, మరికొందరు తెలుగుదేశం వైపు చూస్తున్నట్లు సమాచారం.

వాస్తవానికి ప్రజల్లో ఉండే పరపతి, పలుకుబడి ఎమ్మెల్యే అభ్యర్థులకు ఇప్పుడు ప్రధాన అర్హత లు కావు. క్యాష్ ఎంత ఉందనేది ముఖ్య వనరుగా చూస్తున్నారు. ప్రధానపార్టీలు రెండూ ఇదే ధోరణిని అనుసరిస్తున్నట్లుగా ప్రచారం సాగుతోంది. వనరులు సమకూర్చుకుని తమకు చూపించాలని వైసీపీ నాయకులు షరతులు విధిస్తున్నారు. ఇందుకు ఫిబ్రవరి పదో తేదీ డెడ్ లైన్ గా పెట్టినట్లుగా ప్రచారం. ఆస్తులు ఉండటం, స్నేహితులు సర్దుబాటు చేస్తారనే సాకులను అధిష్ఠానం ఆలకించడం లేదు. కచ్చితంగా నిధులు చూపించాల్సిందేనంటున్నారు. తెలుగుదేశం పార్టీ నిధులను కుమ్మరిస్తుందనే అనుమానాలే ఇందుకు ప్రధానకారణం. డబ్బులు లేక చివరలో అభ్యర్థులు చేతులెత్తేస్తే గెలువు ముంగిట్లో బోర్లా పడాల్సి వస్తుందనేది ప్రతిపక్షం భయం. దాంతో ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. తెలుగుదేశం కూడా అభ్యర్థుల ఆర్థిక స్తోమతను అంచనా వేస్తోంది. మెటీరియల్, ప్రచారానికి సంబంధించిన నిధులను పార్టీ సమకూర్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అయినప్పటికీ డబ్బుల పంపిణీకి సంబంధించి అభ్యర్థులే ఏర్పాట్లు చేసుకోవాలని అన్యాపదేశంగా చెబుతున్నట్లుగా సమాచారం. మొత్తమ్మీద అధికార, విపక్షాలను మనీ మేనియా వెన్నాడుతోంది.

యువతరం బ్యాచ్‌తో ఎన్నికలకు రాహుల్

ఎం. రామ్ గోపాల్
హైదరాబాద్

- వృద్ధతరాన్ని సాగనంపే పనిలో కాంగ్రెస్ చీఫ్
- ప్రియాంక రాకతో పార్టీకి కొత్త ఆకర్షణ
- ఇందిర ఇరవై సూత్రాల తరహా పథకాలకు రెడీ
- అన్ని శ్రేణులలో యువ రక్తం ఎక్కించే ప్రయత్నాలు
- మహా కూటమి, వామపక్షాలతో అధికారం వైపు అడుగులు



ఇటీవల కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తనదైన శైలిలో యుద్ధం చేస్తునే ఉన్నారు. ముఖ్యంగా మరో ఏడాదిలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో నరేంద్ర మోదీని, బీజేపీని ఎదుర్కోవడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అస్త్రశస్త్రాలన్నిటినీ సిద్ధం చేసుకుంటున్న ఆయన ఎన్నికలలో ప్రధాన ప్రత్యర్థిగా భారతీయ జనతాపార్టీకి గట్టి పోటీ ఇవ్వాలన్న పట్టుదల ఆయనలో కనిపిస్తోంది. అయితే ఆతని సన్నిహితులు సైతం ఇప్పటికప్పుడు ఏదో అద్భుతం జరిగితే తప్ప కేంద్రంలో రాహుల్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అధికారం అందుకోలేదన్న భావనలో ఉన్నారన్నది వాస్తవం. ప్రస్తుత ఎన్నికలను ఎదుర్కొంటూనే 2024లో జరగబోయే ఎన్నికలే లక్ష్యంగా ఇప్పటి నుంచే తనటీంకు తగిన సూచనలు చేస్తున్నారాయన అని ఆయన సన్నిహితుల కథనం. ప్రసుత ఎన్నికలలో మాయావతి, అఖిలేష్ యాదవ్‌ల పరోక్ష సహకారంతో పాటు చంద్రబాబు, మమతతో సహా దేశంలోని పలు పార్టీలు ఖచ్చితంగా తమకు సహకారం అందిస్తాయని, తద్వారా బిజెపిని నిలువరించ గలమన్నధీమా రాహుల్‌లో కనిపిస్తోంది. 2024 నాటికి బిజెపిపై పూర్తి వ్యతిరేకత ఏర్పడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా బలోపేతమై అధికారంలోకి వచ్చి తీరుతుందన్న నమ్మకాన్ని సహచరుల వద్ద వ్యక్తం చేస్తున్న ఆయన అందుకు తగిన విధంగానే బృహత్ ప్రణాళికను రూపొందించుకుని దానిని అముల పరిచే దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలోనే పార్టీ పగ్గాలు అందుకోక ముందునెంచే పూర్తి ప్రక్షాళనకు తెరదీసారు. ఇప్పటికే ఆయన తన వ్యక్తిగత కార్యాచరణ బృందంలోయువకులను నింపే ప్రయత్నం దాదాపు ఓ కొలిక్కి వచ్చింది. ఇప్పటి వరకు పార్టీకి సంబంధించిన రాజకీయ కొటారీలలో ఉన్న సీనియర్లకు, వృద్ధుల స్థానంలోనికి యువతరాన్ని తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నఆయన పార్టీలో కీలక స్థానంలోకి తన సోదరి ప్రియాంక గాంధీని రప్పించికున్నారు. ఈ క్రమంలోనే తనకు విధేయులైన యువ నాయకులను సమీకరించుకోవాలనేది ఆయన ప్రయత్నం. నిజానికి ఇప్పటికే పార్టీలో కొన్ని కొత్త ముఖాలు ప్రవేశిస్తున్నాయి. వారంతా రాహుల్‌కు నమ్మకస్తులే. అయితే, వారు పూర్తిస్థాయి నాయకులుగా తయారై, సరైన సమయంలో సరైన సహాయ సహకారాలు అందించడానికి ఎంత లేదన్నా కనీసం ఐదేళ్లు పడుతుందని అంచనా. ప్రస్తుతం వారికి అవసరమైనంత రాజకీయానుభవం లేని వారు. వీరిని సానబట్టాలంటే వచ్చే ఏడాది జరగబోయే ఎన్నికలలో వినూత్న ప్రచారం చేపట్టాలని భావిస్తున్నారు. ఈ ప్రచారం సీనియర్ నాయకుల శైలికి భిన్నంగా ఉండాలనేది ఆయన ఉద్దేశంగా కనిపిస్తోంది. తన బృందంలో టెక్నాలజీ విభాగాన్ని రూపొందించి పలువురు యువకు లకు స్థానం కల్పించిన ఆయన రానున్న ఎన్నికల నాటికి సలహా బృందంలోనూ యువతరం ఉండాలని ఆశిస్తున్నారు. ఇందుకు తన విధేయుల్లో ఐఏఎస్ నుంచి రాజీనామా చేసినవాళ్లు, టెక్కీలు, ఎంబీలను గుర్తించినట్లు సమాచారం. వీరంతా అనుభవ సంపాదించి, పార్టీలో అంతర్గతంగా సిద్ధం చేయడానికి, తాను సరైన వ్యూహాలను అనుసరించడానికి ఇంకా కొంత సమయం అవసరం అవుతుందని ఆయన భావిస్తున్నట్టు కనిపిస్తోంది. మరో అయిదారేళ్లు ఆగితే, తన తల్లి సోనియా గాంధీ కోటరీకి సంబంధించిన ఎనియర్ నాయకులు అహ్మద్ పటేల్, ఆంటొనీ, చిదంబరం, దిగ్విజయ్ సింగ్ తదితర క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకు ఛాన్సుంది. వారి స్థానాలలోకి వారసులను లేదు యువ తరాన్ని తీసుకువచ్చి, తన అభీష్టం ప్రకారం పార్టీని పటిష్టం చేసుకోవచ్చన్నది రాహుల్ ఆలోచనలుగా కనిపిస్తోంది. ఇప్పటికే బిజెపిలోనూ పలువరు మంత్రులు సీనియర్లు కూడా రానున్న ఎన్నికలలో పోటీ చేసేందుకు నిరాసక్త వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో తమ పార్టీ సీనియర్లు తమకు తాముగా, హుందాగా క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకోవాలని సూచించినట్లు సమాచారం. రానున్న ఎన్నికలలోనూ బిజెపికి ధీటైన ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు తన నాయనమ్మ ఇందిరా గాంధీ తరహాలో, ప్రధాని నరేంద్ర మోదీలా యువత ను ఆకర్షించేలా నినాదాలను సృష్టించేందుకు సాంకేతిక సలహాదారులకు సూ చనలు ఇచ్చినట్లు సమాచారం. ఇందిర నినాదం రోటీ కపడా ఔర్ మకాన్, గరీబీ హటావోవంటి నినాదాల రూపకల్పన అవసరాన్ని రాహుల్‌కు పలువురు సలహా లిచ్చినట్లు కనిపిస్తోంది.

అభివృద్ధి, అవినీతి, వారసత్వ రాజకీయాలు అంటూ ప్రధాని మోడీ ఎన్నికల రణరంగంలోకి దిగే క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆశ యాలు, అభివృద్ధిని ఊతంగా చేసుకుని నినాదాలను రూపొందించాల్సిన అవ సరం ఉందని, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రైతులకు ప్రకటించిన పథకాలకు ధీటుగా అన్ని వర్గాలను ఆకర్షంచేలా ఇందిరా గాంధీ ఇరవై సూత్రాల కార్యక్ర మం తరహాలో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని రాహుల్‌కు ప్రియాంక సూచన ఇచ్చినట్టు సమాచారం.

ఇటీవల శాసనసభల ఎన్నికల సమయంలో రాహుల్ వ్యవహార్‌శైలి బాగా మెరుగుపడిందని, చేసిన నినాదాలు ప్రజల మనసులకు హత్తుకు పోవటం వల్లే బీజేపీకి ఆశించిన స్థాయిలో సీట్లు అందుకోలేక పోయిందన్నది వాస్తవం కూడా గుజరాత్‌లో కాంగ్రెస్ పరిస్థితి మెరుగుపడడం ఆ పార్టీ శ్రేణులలో ధైర్యాన్ని నింపితే బిజెపికి బలమైన రాష్ట్రంగా ఉన్న రాజస్థాన్‌లో, మధ్య ప్రదేశ్‌లలో పాగా వేయడం కాంగ్రెస్ శ్రేణులలో ఉత్సాహం రేపింది. తను ఏర్పాటు చేసుకున్న టీంలోకి సచిన్ పైలట్, జ్యోతిరాదిత్య సింధియా, అశోక్ గెహ్లాట్, కమల్నాథ్ వంటి యువ నాయకుల సహాయ సహకారం రాహుల్ గాంధీకి బాగా అంది వచ్చింది., నిన్నమొన్నటి వరకు పార్టీలోని కొంద రు సీనియర్ నేతలపైనే ఆధారపడి, వారి సలహాలను పాటిస్తూ వస్తుండటం వల్లే పార్టీ పతనావస్థకి కారణమని భావిస్తున్న ఆయన తన యువ విధేయులతో మనసు విప్పి మాట్లాడుతున్నారు. తన రాజకీయ వ్యూహాలు, అంశాలపై పదే పదే చర్చిస్తు, కాంగ్రెస్ పార్టీ పటిష్ఠత గురించే వ్యూహాలు రచిస్తునే ఉన్నారు. ప్రస్తుతం పాలక పార్టీగా ఉన్న బిజెపి జన వ్యతిరేకత ఎదుర్కొంటున్నందున మరింత బలహీనపడడం ఖాయమనీ, అది ఇప్పటికి ఇప్పటి స్థాయిని మించి కాంగ్రెస్ జనం మద్దతు అందుకుంటుందన్న భావనలో ఉన్నారాయన. దాదాపు దేశంలో జరుగుతున్న అన్ని సర్వేలు బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఏ చావుతప్పి కన్ను లొట్టపోవటం ఖాయమంటూ ప్రకటిస్తుండటంతో మహాకూటమితో విజయాన్ని అందుకునేందుకు ఆయన రడీ అవుతున్నారు.

వామపక్ష సిద్ధాం తాల పట్ల అభిమానం ఉందంటూ ఆ పార్టీ నాయకులను పలు విషయాలలో సంప్రదించి సలహాలు పొందుతుంటారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్‌తో కలసి పోరాదని సిపిఎం నిర్ణయించినా, ఎన్నికల అనంతరం తమతో కలసి వచ్చేందుకు కమ్యూనిస్టులు సిద్ధంగా ఉంటారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు కూడా భావిస్తున్నాయి. దీంతో యువతరం తన వెంట నడచి వచ్చి అధికారం అధించడం ఖాయమని కాంగ్రెస్‌లో వినవస్తోంది.



ఈడీ విచారణకు హాజరైన రాబర్ట్ వాద్రా

న్యూఢిల్లీ: కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ బావ, వాణిజ్యవేత్త రాబర్ట్ వాద్రా బుధవారం భార్య ప్రియాంక గాంధీతో కలిసి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎదుట హాజరయ్యారు. మనీల్యాండరింగ్ కేసులో ఈనెల ఆరున ఈడీ ఎదుట విచారణకు హాజరుకావాలని గతవారం ముందస్తు బెయిల్‌కు వాద్రా దరఖాస్తు చేసుకున్న క్రమంలో ఢిల్లీ కోర్టు ఆయనను ఆదేశించింది. లండన్‌లో పలు స్థిరాస్తుల కొనుగోలు, స్వాధీనానికి సంబంధించి మనీల్యాండరింగ్ కేసులో వాద్రా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కాగా, ఢిల్లీ కోర్టు వాద్రాకు ఈనెల 16 వరకూ మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. కాగా లండన్‌లో స్థిరాస్తుల కొనుగోలుకు సంబంధించిన లావాదేవీలు, ఆస్తుల వివరాలపై వాద్రాను ప్రశ్నించనున్న ఈడీ మనీల్యాండరింగ్ చట్టం కింద ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనుంది. మరోవైవు వాద్రాను ఈడీ ప్రశ్నిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్‌పై బీజేపీ విమర్శలతో విరుచుకుపడింది. యూపీఏ హయంలో రాబర్ట్ వాద్రా భారీగా లబ్దిపొందారని, ఈ మొత్తంతో వాద్రా విదేశాల్లో కోట్లాది రూపాయలతో విలాసవంతమైన ఆస్తులను కొనుగోలు చేశారని బీజేపీ ప్రతినిధి సంబిట్ పాత్ర ఆరోపించారు.



6-2-2019 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	36,146.55
గరిష్ఠం	36,258.28
కనిష్ఠం	35,996.68
ముగింపు	**36,975.23**
మార్పు (పా)	358.42
మార్పు (శా)	

&

నిఫ్టీ	
ఆరంభం	10,966.40
గరిష్ఠం	11,069.75
కనిష్ఠం	10,966.40
ముగింపు	**11,062.45**
మార్పు (పా)	128.10
మార్పు (శా)	1.17

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,553.66	+129.53	+1.13
S&P BSE SENSEX Next 50	31,442.58	+181.78	+0.58
S&P BSE 100	11,242.71	+117.80	+1.06
S&P BSE Bharat 22 Index	3,384.14	+30.26	+0.90

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
DISHTV	27.40	+4.65	+20.44
MANPASAND	77.15	+12.85	+19.98
RNAM	161.00	+23.80	+17.35
SRF	2,228.25	+206.60	+10.22
TATASTEELPP	35.75	+3.25	+10.00

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
RELINFRA	154.00	-73.20	-32.22
MEGH	44.70	-5.25	-10.51
TATACHEM	594.45	-52.50	-8.12
IDBI	43.90	-3.15	-6.70
TIMETECHNO	85.25	-5.70	-6.27

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
WEIZFOREX	513.20	429.8	8140315
RELINFRA	154.00	143.36	8543113
RELIANCE	1309.85	142.3	1086608
YESBANK	176.30	85.34	4860263
RELCAPITAL	143.75	77.31	5471781

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	71.7459	యూరో	93.5624
యన్	65.29	పౌండ్	82.0147

42 శాతం పెరిగిన ఏపీ సెజ్ నికర లాభం

అహ్మదాబాద్: గడచిన త్రైమాసికంలో అదానీ పోర్ట్ అండ్ సెజ్ నికర లాభం 42 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఇండియాలో అతిపెద్ద పోర్ట్ డెవలపర్‌గా ఉన్న సంస్థ అక్టోబర్ - డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో గత సంవత్సరంతో పోలిస్తే 12 శాతం అధిక కార్గో రవాణా చేసిందని, పన్ను చెల్లింపులకు పూర్వం నికర లాభం 27 శాతం వృద్ధిని నమోదు చేసిందని సంస్థ సీఈఓ కిరన్ అదానీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఫలితాలు తమకు సంతృప్తిని కలిగిస్తున్నాయని అన్నారు. మొత్తం ఆదాయం 5 శాతం వృద్ధితో రూ. 2,824 కోట్లకు చేరిందని, నికర లాభం రూ. 1,410 కోట్లని ఆయన అన్నారు.

ఇన్‌ఫ్లూయిడ్ ల్యాబ్స్ ఆస్తులు కొన్న పెగాసిస్టమ్స్

న్యూఢిల్లీ: డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సేవలందిస్తున్న పెగాసిస్టమ్స్, ఇంటెలిజెన్స్, డేటా విజువలైజేషన్ సేవల విస్తరణ నిమిత్తం ఇన్‌ఫ్లూయిడ్ ల్యాబ్స్‌లో వాటాలను కొనుగోలు చేసింది. ఈ డీల్ తరువాత, తమ కస్టమర్లకు స్మార్టర్ బిజినెస్ డెసిషన్స్ తీసుకోవడం సులభమవుతుందని, పెగా అప్లికేషన్ డేటా విశ్లేషణ సులభమవుతుందని సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కెరిమ్ అక్సోనల్ వెల్లడించారు. ఎన్నో కంపెనీలు డేటా కోసం ఎంతో డబ్బును ఖర్చుచేస్తున్నాయని, ఆ ఖర్చు తగ్గించడమే తమ లక్ష్యమని అన్నారు.

ఆదరణీయ కంపెనీల్లో ఫెడెక్స్

న్యూఢిల్లీ: ప్రపంచంలోని ఆదరణీయ కంపెనీలను పార్చూన్ మేగజైన్ ప్రకటించగా, అందులో 10వ స్థానంలో ఫెడెక్స్ కార్ప్ నిలిచింది. ఆర్థిక ప్రదర్శన, కార్పొరేట్ గుర్తింపులకు సంబంధించిన తొమ్మిది కీలకాంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ జాబితాను రూపొందించగా, ఫెడెక్స్‌కు స్థానం లభించింది. తమ సంస్థకు గత 19 సంవత్సరాలుగా ఈ జాబితాలో స్థానం లభిస్తోందని గుర్తు చేసిన సంస్థ సీఓఓ డేవిడ్ జే బ్రాంక్‌జెక్, ఫెడెక్స్‌లోని 4.5 లక్షల మంది ఉద్యోగుల శ్రమ ఫలితమే ఈ గుర్తింపని అన్నారు.

ట్విట్టర్‌లోకి మాయావతి

లక్నో: లోకసభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, తన కార్యకర్తలు, పార్టీ నేతలకు మరింతగా దగ్గర కావాలన్న ఆలోచనతో సామాజిక మాధ్యమం ట్విట్టర్ లో తన ఖాతాను మాయావతి ప్రారంభించారు. ఆమె ట్విట్టర్ ఖాతా " కాగా, ఆమెకు స్వాగతం పలుకుతూ తేజస్వీ యాదవ్ ఓ ట్వీట్ ను ఉంచారు. ఎట్టకేలకు మిమ్మల్ని ఇక్కడ చూస్తున్నాను. సంతోషంగా ఉంది. ట్విట్టర్ లో చేరాలని జనవరి 13న నేను లక్నోలో చేసిన విజ్ఞప్తిని మన్నించినందుకు ధన్యవాదాలు. అని వ్యాఖ్యానించారు. ఆమె ట్విట్టర్ ఖాతా ఇప్పటికే వెరిఫై ప్రక్రియను పూర్తి చేసుకోగా, నిమిషాల వ్యవధిలో 5,500 మంది ఫాలోవర్లు చేరిపోయారు. ఈ సంఖ్య భారీగా పెరిగిపోతోంది.

అనిల్ గ్రూప్ షేర్ల పరిస్థితి దయనీయం

● పాతాళానికి దిగజారిన ఈక్విటీల విలువ ● ముఖ విలువ కన్నా తగ్గిన ఆర్‌కామ్ షేరు ధర ● 27 శాతం పతనమైన రిలయన్స్ ఇన్‌ఫ్రా ● మదుపరుల్లో ఆందోళన ● తనఖాలో ప్రమోటర్ల షేర్లు ● దివాలా దిశగా అడాగ్ గ్రూప్ ● లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



ముంబై: అనిల్ ధీరుభాయ్ అంబానీ గ్రూవునకు చెందిన కీలకమైన కంపెనీల షేర్లు మార్కెట్లో ఘోరంగా పడిపోయాయి. ఈ వారం తొలి ట్రేడింగ్ సెషన్ నుంచి మొదలైన ఈ పతనం మరింత వేగవంతమైంది. ఒక దశలో ఆర్‌కామ్ షేరు ధర ముఖవిలువ రూ.5 కంటే దిగువకు చేరింది. బుధవారం నాడు రిలయన్స్ ఇన్ఫ్రా దాదావు 27శాతం పతనమైంది. ట్రేడింగ్ వాల్యూమ్‌కూడా ఐదింతలు పెరగటం మదుపరులను ఆందోళనకు గురిచేసింది. దాదావు 32.55 మిలియన్ల వాటాలు చేతులు మారాయి. ఈ మొత్తం కంపెనీలోని 12.6శాతంకు సమానం. ప్రమోటర్ల షేర్లు తనఖాలోకి వెళ్లడంతోనే ఈ పరిస్థితి తలెత్తింది.

ముఖ విలువ కంటే దిగువకు: ఒకప్పుడు టెలికాం రంగంలో ఒక వెలుగు వెలిగిన ఆర్‌కామ్ పరిస్థితి దయనీయంగా మారింది. ఈ షేరు విలువ ఒక దశలో 11శాతం కుంగి రూ.4.85కు చేరింది. ఇది ముఖ విలువ కంటే తక్కువ. కేవలం మూడు ట్రేడింగ్ సెషన్లలోనే ఆర్‌కామ్ 58శాతం విలువ కోల్పోవడం విశేషం. దివాల ప్రక్రియకు సంబంధించి ఆర్‌కామ్ శుక్రవారం సాయంత్రం చేసిన ప్రకటనతో ఈ పరిస్థితి తలెత్తింది.

మిగిలిన షేర్ల పరిస్థితి ఇది: రిలయన్స్ పవర్ 14శాతం పడిపోయి రూ.10.30కు చేరింది. రిలయన్స్ హోం ఫైనాన్స్ 12శాతం కుంగి 31.55 వద్దకు, రిలయన్స్ నేవల్ అండ్ ఇంజినీరింగ్ 11 శాతం కుంగి 7.75 మార్కును తాకాయి. అడాగ్ గ్రూప్‌లోని ఆరు లిస్టెడ్ కంపెనీలు కలిపి 25-61శాతం వరకు విలువ కోల్పోయాయి. ఒక్క రిలయన్స్ నిప్పన్ లైఫ్ అసెట్ మేనేజ్‌మెంట్ పరిస్థితి మాత్రం కొంత ఫరవాలేదు.

లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు: ఇదిలావుండగా, మార్కెట్లు బుధవారం సెషన్‌లో లాభాలతో ముగిశాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభపడటంతో సూచీలు కూడా చురుగ్గా కదిలాయి. ముఖ్యంగా లోహరంగ , ఐటీ సూచీలు బాగా లాభపడ్డాయి. ఎస్ఆర్ఎఫ్ షేర్లు 10శాతం లాభపడ్డాయి. సెన్సెక్స్ 358 పాయింట్లు లాభపడి 36,975 వద్ద, నిఫ్టీ 128 పాయింట్లు లాభపడి 11,067 వద్ద ముగిశాయి. 2019లో తొలిసారి సెన్సెక్స్ 11వేల మార్కును దాటింది.

బిట్ కాయిన్ ఎక్స్ఛేంజ్ ఫౌండర్ కన్నుమూత ప్రభావం

రూ. 1000 కోట్లు గోవిందా?

● అనారోగ్యంతో మరణించిన క్రిప్టో కరెన్సీ ఫౌండర్ గెరాల్డ్ కాటన్ ● పాస్‌వర్డ్, రికరీ కీ తెలియక అయోమయంలో టెక్ నిపుణులు ● రూ. 982 కోట్ల క్రిప్టో కరెన్సీ ఫ్రీజ్ ● తీవ్రమైన ఆందోళనలో ఇన్వెస్టర్లు



ఒట్టావా: కెనడాకు చెందిన క్రిప్టో కరెన్సీ ఫౌండర్ గెరాల్డ్ కాటన్ ఆకస్మిక మరణం లక్షలాది మంది ఇన్వెస్టర్లను ఆందోళనలోకి నెట్టింది. ఎందుకంటే క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ ప్లాట్‌ఫాంసంబంధించిన పాస్‌వర్డ్‌లు, రికవరీ కీ తదితర ముఖ్యమైన సమాచారం కేవలం గెరాల్డ్‌కు మాత్రమే య తెలుసు. కానీ గత ఏడాది డిసెంబరులో ఆయన ఆకస్మికంగా కన్నుమూశారు. పాస్‌వర్డ్, రికవరీ కీ మరెవ్వరికీ తెలియకపోవడంతో, దాదావు 187 మిలియన్ల కెనడా డాలర్లు(రూ.982 కోట్లు) ఫ్రీజ్ అయిపోయాయి. దీనికి ఈ గండంనుంచి గట్టెక్కేందుకు టెక్ నివుణులు అష్టకష్టాలు పడుతున్నారు. అయినా ఎలాంటి ఫలితం కనిపించకపోవడంతో సంస్థలో ఇతర అధికారులు తలలు పట్టుకున్నారు.

మరోవైవు గెరాల్డ్ ఎలా చనిపోయాడు? నిజంగా చనిపోయాడా లేదా కంపెనీ మోసం చేస్తోందా లాంటి పలు అనుమానాలు, ప్రశ్నలతో ఆన్‌లైన్ దుమారం రేగింది. అంతేకాదు గెరాల్డ్ భార్య జెన్నిఫర్ రాబర్ట్‌సన్‌కు వేధింవులు, బెదిరింవులు తీవ్ర మయ్యాయి. దీంతో వీటిని నుంచి తనకూ, కంపెనీకి రక్షణ కల్పించాల్సిందిగా కోర్టును ఆశ్రయించారు. దీంతో బిట్‌కాయిన్, లైట్ కాయిన్, ఎథిరియం లాంటి డిజిటల్ కరెన్సీ ట్రేడింగ్ ప్లాట్‌ఫాం క్వాడ్రిగా సీఎక్స్ ఎక్స్ఛేంజ్‌కు నోవా స్కోటియా ఉన్నత న్యాయస్థానం దివాలా రక్షణను మంజూరు చేసింది. ఈ వేదికపై కరెన్సీ ట్రేడింగ్ కూడా నిలిపివేసింది. కేవలం అతనికి మాత్రమే తెలిసిన పాస్‌వర్డ్‌లు ఎక్కడా రాసిపెట్టలేదని, దీంతో వాటిని కనుక్కోవడం చాలా కష్టంగా మారిందంటూ కంపెనీ తరవున జెన్నిఫర్ రాబర్ట్‌సన్ అఫిటవిట్ దాఖలు చేశారు. అలాగే గెరాల్డ్ సెల్ ఫోన్లు, ఇతర కంవ్యూటర్లలోని సమాచారం కోసం సంబంధిత ఎన్క్రిప్షన్లను ఛేదించడానికి నివుణులతో ప్రయత్నిస్తున్నామనీ, కానీ ఫలితం లభించలేదన్నారు. క్వాడ్రిగాలో 363,000 యూజర్లు నమోదుగాకా, సుమారు లక్షా పదిహేను వేలమంది యూజర్లకు 250 మిలియన్ల కెనడా డాలర్లు రుణపడి ఉన్నామని కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో రాబర్ట్‌సన్ పేర్కొన్నారు. అటు ఇన్వెస్టర్లు కూడా ఈ వ్యవహారంపై న్యాయ పోరాటానికి సిద్ధపడుతున్నారు. కాగా ఇండియాలో ఒక అనాథాశ్రయానికి సేవలందిస్తున్న క్రమంలో గెరాల్డ్ కాటన్ డిసంబరు 9న చనిపోయారని జనవరి 14న సోషల్ మీడియా ద్వారా కంపెనీ ప్రకటించింది.



'సర్వీస్ నౌ' అకాడమీ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా తెలంగాణ ఐటీ శాఖ కార్యదర్శి జయేష్ రంజన్, 'టాస్క్' సీఈఓ సుజీవ్ నాయర్ తదితరులు

రిజిస్ట్రీ కలెక్షన్స్‌తో రోసెట్టా భాగస్వామ్యం



బెంగళూరు: లగ్జరీ వెకేషన్ సేవలందిస్తున్న రోసెట్టా, రిజిస్ట్రీ కలెక్షన్స్‌తో భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇందులో భాగంగా తమ కస్టమర్లకు హాలిడే సేవలను ప్రపంచవ్యాప్తంగా 240కిపైగా అఫిలియేటెడ్ రిసార్టుల ద్వారా తక్కువ ధరలకే అందించనున్నామని క్లబ్ రోసెట్టా ప్రకటించింది. తమ క్లబ్ మెంబర్లకు వేలకొద్దీ ఆప్షన్లను ఇప్పటికే దగ్గర చేశామని వెల్లడించిన సంస్థ సీఎండీ ఎరోల్ ఫెర్నాండెజ్, భారత లగ్జరీ హాస్పిటాలిటీ మార్కెట్‌లో సాధ్యమైనంత ఎక్కువ మార్కెట్ వాటాను నమోదు చేయడమే తమ లక్ష్యమని అన్నారు.

మా చట్టాలను గౌరవించాల్సిందే

చదువుకోసం వెళ్లే అమెరికా విద్యార్థులకు ట్రంప్ కఠిన హెచ్చరిక



● తప్పుడు మార్గాల్లో ప్రవేశిస్తే కఠిన చర్యలు ● యూఎస్ కాంగ్రెస్ సమావేశంలో ట్రంప్

వాషింగ్టన్: ఏదైనా విద్యను అభ్యసించాలని అమెరికాకు వచ్చే వారు ఎవరైనా, ఇక్కడి చట్టాలను తప్పనిసరిగా గౌరవించాల్సిందేనని, ఏమాత్రం నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినా, తప్పుడు మార్గాల్లో దేశంలోకి ప్రవేశించినా కఠిన చర్యలు తప్పవని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. యూఎస్ కాంగ్రెస్ సంయుక్త సమావేశంలో పాల్గొని ప్రసంగించిన ఆయన, అక్రమ వలసదారులకు అడ్డుకట్ట వేయాల్సిందేనని అభిప్రాయపడ్డారు. గతంలో ఈ గదిలో ఉన్న వారంతా గోడ కట్టేందుకు అంగీకరించారు. అయితే, ఆ పని మాత్రం జరుగలేదు. నేను పూర్తి చేసి చూపిస్తాను అని ఆయన అన్నారు.

కాగా, మెక్సికో సరిహద్దుల్లో 5.7 బిలియన్ డాలర్ల వ్యయంతో శాశ్వత సరిహద్దును నిర్మించాలని ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలకు అటు అధికార, ఇటు విపక్ష పార్టీల సభ్యుల నుంచి వ్యతిరేకత వస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం స్తంభించింది. 35 రోజులకు పైగా ఆర్థిక లావాదేవీలు నిలిచిపోయాయి. పరిస్థితిని చక్కదిద్దేందుకు కొందరు సీనియర్ ప్రజా ప్రతినిధులు కృషి చేస్తున్నారు. తాజా సంక్షోభానికి ట్రంప్ వైఖరే కారణమని 50 శాతం మంది అమెరికన్లు అభిప్రాయపడుతున్నట్టు రాయ్ టర్స్ వెల్లడించింది.

మోంటే కార్లో నుంచి వాలెంటైన్ కలెక్షన్స్



హైదరాబాద్; రానున్న వాలెంటైన్స్ డేను పురస్కరించుకొని ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ మోంటే కార్లో ప్రత్యేక దుస్తుల కలెక్షన్స్‌ను మార్కెట్‌లోకి ప్రవిశపెట్టింది. ప్రేమికులు ఎంతో ఇష్టపడే పింక్, వైట్ కలర్స్‌లో స్టయిలిష్ కాట్స్‌తో బ్లేజర్స్, జాకెట్స్, షర్ట్స్, ట్రౌజర్స్, జీన్స్ స్కర్ట్స్ తదితర దుస్తులు అందుబాటులో ఉన్నాయని సంస్థ ఈడీ మోనికా ఓస్వాల్ వెల్లడించారు. ఈ వాలెంటైన్ డే సేకరణ పరిపూర్ణ దుస్తుల ప్రపంచాన్ని దగ్గర చేస్తుందని, ఇవి అందరికీ అందుబాటు ధరల్లో మోంటే కార్లో ప్రత్యేక బ్రాండ్ ఔట్లెట్స్ మరియు బహుళ బ్రాండ్ ఔట్లెట్లలో లభిస్తాయని తెలిపారు.

నోకియా 5.1 ప్లస్ కొత్త వర్షన్



హైదరాబాద్: స్మార్ట్ ఫోన్ నోకియా 5.1 ప్లస్ అధిక మెమరీ వేరియంట్స్‌ను అందుబాటులోకి చెచ్చింది. ఈ ఫోన్ కొత్త వేరియంట్స్ 6 జిబి / 64 జిబి, 4 జిబి/64 జిబి వేరియంట్‌లోనూ లభ్యమవుతాయని హెచ్ఎండి గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్, కంట్రీ హెడ్ అజయ్ మెహతా ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ మాధ్యమాల్లో అధిక రేటింగ్‌ను సాధించిన ఈ ఫోన్ అభిమానుల ఆదరణను ఇప్పటికీ చూరగొంటూనే ఉందన్నారు. నోకియా 5.1 ప్లస్ 6 జిబి/64 జిబి వేరియంట్‌లో రూ.16,499లకు లకు మరియు 4 జిబి/ 64 జిబి వేరియంట్‌లో రూ. 14,499 ధరలకు లభిస్తాయని అన్నారు.

పాన్, ఆధార్ అనుసంధానం తప్పనిసరి

న్యూఢిల్లీ : ఆదాయవు పన్ను రిటర్న్లు దాఖలు చేయడం కోసం పాన్‌ను ఆధార్‌తో అనుసంధానం చేయడం తప్పనిసరి అని సుప్రీంకోర్టు తెలిపింది. ఆదాయవు పన్ను చట్టంలోని సెక్షన్ 139ఏఏను సమర్థించింది. జస్టిస్ ఏ కే సిక్రి, జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ధర్మాసనం బుధవారం ఈ తీర్పునిచ్చింది. పాన్, ఆధార్ అనుసంధానం లేకుండా ఆదాయవు పన్ను రిటర్నులను దాఖలు చేసేందుకు ఢిల్లీ హైకోర్టు అనుమతి ఇవ్వడంపై కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అపీలు చేసింది. ఢిల్లీ హైకోర్టు శ్రేయ సేన్, జయశ్రీ అనే ఇద్దరు వ్యక్తులకు ఈ అనుమతి ఇచ్చింది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి పాన్, ఆధార్ అనుసంధానం లేకుండానే ఐటీ రిటర్నులను దాఖలు చేయవచ్చునని తెలిపింది. దీనిపై సుప్రీంకోర్టు స్పందిస్తూ హైకోర్టు ఈ తీర్పును ఈ అంశంపై విచారణ సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నవుడు ఇచ్చిందని, ఆదాయవు పన్ను చట్టంలోని సెక్షన్ 139ఏఏ ఉద్దేశాన్ని సుప్రీంకోర్టు సమర్థిస్తూ తీర్పునిచ్చిందని, అందువల్ల ఇప్పుడు ఐటీ రిటర్నుల దాఖలుకు పాన్, ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని తీర్పు చెప్పింది.

పీఎస్‌యూల విక్రయంపై పీఎంఓ భేటీ

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ సంస్థల (పీఎస్‌యూ) వ్యూహాత్మక విక్రయ ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ) బుధవారం కీలక సమావేశం నిర్వహించింది. నీతి ఆయోగ్ సూచించిన పీఎస్‌యూల విక్రయంలో సత్వరమే ముందుకెళ్లే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై ఈ భేటీలో చర్చించారు. ఎయిర్ ఇండియా, డ్రెడ్జింగ్ కార్పొరేషన్, బీఈఎంఎల్, స్కూటర్స్ ఇండియా వంటి 35 పీఎస్‌యూలను విక్రయించాల్సిన జాబితాలో నీతి ఆయోగ్ పొందుపరిచింది. నిర్దిష్ట పీఎస్‌యూ విక్రయాల్లో కొన్ని సంస్థల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న క్రమంలో వీటిని ఎదుర్కొంటూ అవరోధాలను అధిగమించి, మొత్త విక్రయ ప్రక్రియను వేగిరపరిచేందుకు పీఎంఓ ప్రయత్నిస్తోందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. మరోవైవు మలిదశలో బాగంగా ప్రభుత్వ రంగ సంస్థలు హిందుస్థాన్ ఫ్లోరోకార్బన్, హిందుస్థాన్ న్యూస్‌ప్రింట్, హెచ్ఎల్ఎల్ లైఫ్‌కేర్, సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ వంటి పలు పీఎస్‌యూల విక్రయ ప్రకియను చేపట్టనున్నారు.

హ్యుందాయ్ రోడ్ సేఫ్టీ వీక్



న్యూఢిల్లీ: ఇండియాలో అత్యధికంగా కార్లను విక్రయిస్తున్న రెండో అతిపెద్ద సంస్థ హ్యుందాయ్, రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఫిబ్రవరి 10 వరకూ జరిగే కార్యక్రమాల్లో భాగంగా, అధిక వేగంతో వెళ్లరాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వాడరాదని, సీట్ బెల్ట్ ధరించాలని ప్రజలకు అవగాహన కల్పించనున్నట్టు సంస్థ సీనియర్ జీఎం పునీత్ ఆనంద్ వెల్లడించారు. వీటితో పాటు మద్యం తాగి వాహనాలు నడపరాదని, మైనర్లకు బండ్లు ఇవ్వరాదని, పాదచారుల రక్షణ ముఖ్యమని కూడా చెప్పనున్నామని అన్నారు.

స్విస్‌లో ఆకాశ్ అంబానీ బ్యాచిలర్ పార్టీ

● అంబానీల ఇంట మరో పెళ్లి సందడి ● వైభవంగా ఆకాశ్ అంబానీ వివాహ ఏర్పాట్లు ● శ్లోకా మెహతాతో త్వరలోనే వివాహం ● సెయింట్ మోరిట్జ్ హొటల్ వేదికగా పార్టీ ● హాజరవ్వనున్న రణ్‌బీర్, కరణ్‌జోహార్ సహా 500 మంది అతిథులు



ముంబై: ప్రముఖ పారిశ్రామిక వేత్త ముకేశ్ అంబానీ ఇంట మళ్లీ పెళ్లి సందడి మొదలు కానుంది. ఇటీవలే ముకేశ్ గారాల పట్టి ఈశా అంబానీ వివాహం అంగరం వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. ఇప్పుడు ముకేశ్-నీతాల కొడుకు ఆకాశ్ అంబానీ వివాహానికి కూడా ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నట్లు తెలుస్తోంది. ఆకాశ్‌కు వజ్రాల వ్యాపారి కుమార్తె శ్లోకా మెహతాతో గతేడాది వైభవంగా నిశ్చితార్థం జరిగింది. ఈ నేపథ్యంలో వీరిద్దరి వివాహం త్వరలోనే జరగనుందని సమాచారం. ఇందులో భాగంగా ఆకాశ్ బ్యాచిలర్ పార్టీని స్విట్జర్లాండ్‌లో నిర్వహించనున్నారట.

ఈనెల 23 నుంచి 25 వరకు స్విస్‌లోనే బ్యాచిలర్ పార్టీ వేడుకలు జరగనున్నాయని సమాచారం. ఇందుకోసం ఆకాశ్ స్నేహితులైన బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కవూర్, దర్శక నిర్మాత కరణ్ జోహార్ స్విస్‌కు ప్రయాణం కానున్నారట. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకలకు భారత్ నుంచి రెండు ప్రత్యేక విమానాలు స్విస్‌కు వెళ్లనున్నాయి. స్విస్‌లోని అత్యంత విలాసవంతమైన సెయింట్ మోరిట్జ్ హోటల్ వేదికగా జరిగే ఈ కార్యక్రమానికి 500 మంది అతిథులు హాజరవ్వనున్నారట. బ్యాచిలర్ పార్టీ తర్వాత వివాహ క్రతువును జరిపించడానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారని ఓ మీడియా తెలిపింది. ఆకాశ్‌కు కాబోయే భార్య శ్లోకా సైతం తరచు షాపింగ్ చేస్తూ ముంబయిలో కనిపిస్తుండటం ఈ వార్తలకు మరింత ఊతాన్నిస్తోంది. వివాహ తేదీలు మాత్రం అంబానీ, మెహతా కుటుంబాలు ఇంకా ప్రకటించలేదు.

యూరప్‌లో దాల్మియా భారత్ విస్తరణ



న్యూఢిల్లీ: దాల్మియా భారత్ గ్రూప్ అనుబంధ దాల్మియా-ఓసీఎల్, యూరప్‌లో విస్తరణ ప్రణాళికలను ప్రకటించింది. ఇందులో భాగంగా జీఎస్‌బీ గ్రూప్ సంస్థను విలీనం చేసుకున్నామని సంస్థ సీఈఓ సమీర్ నాగ్‌పాల్ వెల్లడించారు. యూరప్‌లో రీఫ్రాక్టరీస్ వ్యాపారంలో మార్కెట్ వాటాను పెంచుకునేందుకు ఈ విలీనం తమకెంతో సహకరిస్తుందని భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఉక్కు ఉత్పత్తుల పరిశ్రమలో మరింతగా విస్తరించనున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

గత లోక్ సభ ఎన్నికల్లో మిస్ అయ్యా... ఈసారి బరిలోకి దిగుతున్నా : హార్దిక్ పటేల్

- గత ఎన్నికల్లో పోటీ చేసేందుకు సాధ్యం కాలేదు
- ఎన్నికల్లో పోటీ చేసేందుకు వయసు సరిపోలేదన్న హార్దిక్
- హార్దిక్‌పై పోటీకి అభ్యర్థిని నిలబెట్టకూడదనుకుంటున్న కాంగ్రెస్



లక్నో : త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల బరిలోకి దిగనున్నానని గుజరాత్ పటీదార్ అనామత్ ఆందోళన్ సమితి నేత హార్దిక్ పటేల్ ప్రకటించారు. లక్నోలో బుధవారం జరిగిన ఓ ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ, ఎన్నికల్లో పోటీ చేస్తానని తెలిపారు. 2014లోనే లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించినా, సాధ్యపడలేదని చెప్పారు.

ఎన్నికల్లో పోటీ చేసేందుకు తన వయసు సరిపోలేదని తెలిపారు. మరో వైపు, గుజరాత్‌లోని అమ్రేలి ప్రాంతం నుంచి హార్దిక్ బరిలోకి దిగే అవకాశం ఉందని సమాచారం. ఆయనపై తమ అభ్యర్థిని పోటీకి నిలబెట్టకూడదని కాంగ్రెస్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా హార్దిక్ పోరాడుతున్న సంగతి తెలిసిందే.

గత నెలలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ నిర్వహించిన ప్రతిపక్షాల ఐక్యత ర్యాలీకి కూడా హార్దిక్ హాజరయ్యారు. ఈ ర్యాలీలో తొలి ప్రసంగం చేసింది హార్దిక్ పటేలే.

వెలమ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు

ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు

- 'పశ్చిమ'కు ఛైర్మన్ పదవి ఇవ్వాలి
- రూ.1000 కోట్లు కేటాయించాలి
- కైకరంలో జరిగిన జిల్లా సమావేశం తీర్మానం



ఉంగుటూరు, మేజర్‌న్యూస్ : వెలమ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలువుతున్నామని జిల్లా కొపల వెలమ సంఘం నాయకులు పేర్కొన్నారు. బుధవారం కైకరం గ్రామంలోని శ్రీ సుబ్రహ్మణేశ్వర స్వామి కళ్యాణ మండపంలో ఉంగుటూరు జెడ్పిటిసి చింతల వాసు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు నాయకులు ప్రసింగించారు. వెలమ కార్పొరేషన్ సాధన కమిటీ సంధాన కర్త, 'సూర్య' దిన పత్రిక డైరెక్టర్ కూనిరెడ్డి శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని నడిపించారు. ఈ సమావేశంలో వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి పశ్చిమగోదావరి జిల్లాకు కేటాయించాలని కోరారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎంపి, ఎమ్మెల్యే పదవులు ఇస్తున్నందు వలన జిల్లాకు కొత్తగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు. అదేవిధంగా కార్పొరేషన్‌కు రూ.1000 కోట్లు బడ్జెట్ కేటాయించాలని సమావేశంలో తీర్మానించారు. ఏలూరు, ఉంగుటూరు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాలలో కొపల వెలమ కులస్థులు సంఖ్య గణనీయంగా ఉన్నందువలన, గతంలో ఏలూరు సీటు మరడాని రంగారావుకు ఇచ్చిన విధముగా ఈసారి జరగబోవు ఒక స్థానం తమకు ఇవ్వాలని కోరారు. ఈ వినతులను ముఖ్యమంత్రి చంద్రబాబును స్వయంగా కలిసి వివరించాలని తీర్మానించారు. గత 50 ఏళ్ళ పాటు బీసీలుగా ఉన్న కొవ్వుల వెలమలు బీసీ కార్పొరేషన్ నుంచి అతి తక్కువ స్థాయిలో లబ్ది పొందుతున్నారని అందువలన గత మూడు సంవత్సరాలుగా వెలమ కార్పొరేషన్ డిమాండ్గ వచ్చిందని, రాష్ట్రంలో ఈ ఉద్యమం తీవ్రస్థాయికి చేరుకుందని, అన్ని జిల్లాల నుంచి వెలమలు కార్పొరేషన్ జేఏసీ పేరుతో ఐక్య వేదిక ఏర్పాటు చేసి కార్పొరేషన్ ద్వారానే వెలమలకు న్యాయం జరుగుతుందని నినదించారని వక్తలు పేర్కొన్నారు. ఆ ఉద్యమ ఫలితమే రాజమండ్రిలో జరిగిన జయహో బీసీ సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొవ్వుల వెలమలకు కార్పొరేషన్ ప్రకటించడం, అయితే ఆ కార్పొరేషన్ పూర్తిస్థాయిలో రూపం దాల్చి జనాభా నిష్పత్తి ప్రకారం కార్పొరేషన్కు కేటాయించి కార్పొరేషన్ ఛైర్మన్‌గా పశ్చిమగోదావరి జిల్లా నుంచి ఎంపిక చేయాలని ఆశిస్తున్నాంమన్నారు. ఆ డిమాండ్గ నేపథ్యంతోనే ఈరోజు కైకరం గ్రామంలో పశ్చిమగోదావరి జిల్లా కొవ్వుల వెలమ ప్రతినిధులు, రాష్ట్రంలోని ముఖ్య బిసి నాయకులు హాజరయ్యారని జిల్లా సంఘం అధ్యక్షులు మరడాని శ్రీనివాస్‌ప్రభు పేర్కొన్నారు. కార్పొరేషన్ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఈ సమావేశం పూర్వకంగా కతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశానికి స్థానిక జెడ్గ పి టి సి చింతల వాసు అధ్యక్షత వహించారు. సంధానకర్తగా వెలమ కార్పొరేషన్ సాధన సమితి కమిటీ తరఫున కూనిరెడ్డి శ్రీనివాస్ వ్యవహరించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని వెలమ కులానికి చెందిన కొయ్యలగూడెం జడ్పిటిసి సభ్యురాలు, మాజీ జెడ్గపి వైస్ ఛైర్మన్ చింతల వెంకటరమణ, పెంటపాడు జడ్పిటిసి కిలపర్తి వెంకటరావు, పెనుగొండ జడ్పిటిసి రొంగల రవిలతో పాటు తాడేపల్లిగూడెం మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొర్రెల శ్రీధర్, ఇంకా పలువురు వెలమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ బాక్స్ ఐటమ్)

మరడాని శ్రీనివాస్‌ప్రభు కొనసాగింపు

ఉంగుటూరు, మేజర్‌న్యూస్ : ఉంగుటూరు మండలం కైకరంలో బుధవారం జరిగిన జిల్లా కొపల వెలమ సంఘం జిల్లా అధ్యక్షులుగా మరడాని శ్రీనివాస్‌ప్రభును కొనసాగించాలని సమావేశం తీర్మానించింది. సాధారణ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు త్వరలో జరుగుతున్నందు వల్ల అప్పటి వరకు శ్రీనివాస్ ప్రభును కొనసాగించాలని నిర్ణయించారు. ఎన్నికల తరువాత నూతన కమిటీ ఎన్నిక అంశాన్ని పరిగణలోనికి తీసుకోవాలని తీర్మానించారు.

శబరిమల దేవస్థానం బోర్డు వైఖరి మారింది



న్యూఢిల్లీ : శబరిమల అయ్యప్ప దేవాలయంలోకి అన్ని వయసుల మహిళలను అనుమతించాలని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) సుప్రీం కోర్టుకు తెలిపింది. ఇది టీడీబీ గతంలో అనుసరించిన తీరుకు పూర్తి విరుద్ధం. ఈ దేవాలయాన్ని నిర్వహిస్తున్న బోర్డు ఇదేనన్న విషయం తెలిసిందే. కేరళలోని శబరిమల అయ్యప్ప దేవాలయంలోకి అన్ని వయసుల మహిళలను అనుమతించవచ్చునని గతంలో ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ దాఖలైన రివ్యూ పిటిషన్లపై సుప్రీం కోర్టు విచారణ ప్రారంభమైంది. ఐదుగురు సభ్యుల ధర్మాసనం ముందు నాయర్ సర్వీస్ సొసైటీ తరఫున సీనియర్ న్యాయవాది కె పరాశరన్ వాదనలు వినిపించారు. ఈ తీర్పును రద్దు చేయాలని కోరారు. ట్రావన్‌కోర్ దేవస్థానం బోర్డు తన వైఖరిని పూర్తిగా మార్చుకుంది. అన్ని వయసుల మహిళలను దేవస్థానంలోకి అనుమతించాలని సుప్రీం కోర్టుకు తెలిపింది. రాజ్యాంగ ధర్మాసనంలోని జస్టిస్ ఇందు మల్హోత్రా బోర్డు తరఫు న్యాయవాదిని ఉద్దేశించి మాట్లాడుతూ, రిట్ పిటిషన్లపై తీర్పు సందర్భంగా చేసిన వాదనలో మార్పు వచ్చిందా అని అడిగారు. దీనిపై బోర్డు తరఫు న్యాయవాది సమాధానం చెబుతూ, 'ఔను, తీర్పును గౌరవించాలని బోర్డు నిర్ణయించింది, దీనికి సంబంధించి దరఖాస్తు కూడా చేసింది' అని చెప్పారు. ఈ ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్, జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ ఇందు మల్హోత్రా, జస్టిస్ ఎ ఎం ఖన్విల్కర్, జస్టిస్ ఆర్ ఎఫ్ నారిమన్ ఉన్నారు. మహిళలు వచ్చినందుకేమీ కాదన్న ప్రధాన పూజారి : తిరువనంతపురం : జనవరి 2న కేరళ శబరిమలలోని అయ్యప్ప ఆలయంలోకి బిందు అమ్మణ్ణి, కనకదుర్గ ప్రవేశించిన తరువాత ఆలయ ప్రధాన పూజారి రాజీవరు గర్భగుడి తలుపులు మూసివేసి, సంప్రోక్షణం జరిపిన సంగతి తెలిసిందే. ఈ చర్య సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ఉందని బిందు అమ్మణ్ణి కోర్టును ఆశ్రయించింది కూడా. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలని కేరళ సీఎం పినరయి విజయన్ టీబీడీ (ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు)ను ఆదేశించారు. దీనితో టీబీడీ రాజీవరుకు నోటీసులు జారీ చేయగా, 'ఆలయం ఎన్నో రకాలుగా అశుభ్రతకు గురవుతుంది. జనవరి 2న జరిగిన శుద్ధి కార్యక్రమం కూడా అందులో భాగమే. మహిళలు వచ్చినందుకు మేమేమీ ఆలయాన్ని శుద్ధి చేయలేదు' అని తెలిపారు. వాదనలు వింటున్న సీజే ఆధ్వర్యంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం : న్యూఢిల్లీ : కేరళ రాష్ట్రంలోని శబరిమలలోని అయ్యప్పస్వామి ఆలయంలోకి 10 నుంచి 50 ఏళ్ల లోపు మహిళల ప్రవేశాన్ని అనుమతిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్‌పై విచారణ బుధవారం ప్రారంభమైంది. తీర్పును ఉపసంహరించుకోవాలని కోరుతూ నాయర్ సర్వీస్ సొసైటీ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అప్పటి ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం మహిళలపై ఆంక్షలు విధించడం అంటే లింగ వివక్షను ప్రోత్సహించడమే అని పేర్కొంటూ, నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు సెప్టెంబర్ 28న తీర్పు ఇచ్చింది. దాంతో వందల ఏళ్ల నాటి ఆలయ సంప్రదాయాన్ని పక్కన పెడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ కేరళలో పెద్ద ఎత్తున నిరసనలు చెలరేగాయి. ఈ తీర్పును వ్యతిరేకిస్తూ మొత్తం 64 పిటిషన్లు సుప్రీం కోర్టులో దాఖలు కాగా, అందులో నాయర్ సొసైటీ పిటిషన్ ఒకటి. ఈ పిటిషన్‌ను స్వీకరించిన కోర్టు చీఫ్ జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలో ఐదుగురు సభ్యుల ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. ఈ ధర్మాసనం ముందు పిటిషనర్ తరఫు న్యాయవాది కె. పరాశరన్ తన వాదనలు వినిపించారు.

మొదటి పేజీ తరువాయి

జిల్లాకో కేంద్రీయ విద్యాలయం



విశ్వవిద్యాలయాన్ని ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని కడియం తెలిపారు. అలాగే 10–15 రోజుల్లో కొత్త నవోదయ విద్యాలయాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు సైతం త్వరలో చేపడతామని హామీ ఇచ్చారని కడియం చెప్పారు.

జిల్లాకోక విద్యాలయంపై కేంద్రమంత్రి సానుకూలం : కేంద్ర మానవవనరుల అభివృద్ధి శాఖ ప్రతి జిల్లాకో జవహర్ నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేస్తూ వస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోయిన తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల సంఖ్య ప్రస్తుతం 10 నుంచి 31కి పెరిగింది. ఈ క్రమంలో నవోదయ విద్యాలయా సంఖ్య పెంచాలని రాష్ట్ర ఎంపీలు, కేంద్ర మానవవనరుల మంత్రిత్వ శాఖకు విన్నవిస్తూ వస్తున్నారు.

కానీ కేంద్రసర్కారు ఇప్పటి వరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే కేంద్రమంత్రి జవదేకర్‌తో భేటీ అయిన అనంతరం కడియం మాట్లాడుతూ జిల్లాకోక నవోదయ విద్యాలయ ఏర్పాటుకు కేంద్రం సానుకూలంగా స్పందించిందని తెలిపారు.

ప్రస్తుతం తొమ్మిది నవోదయలు : తెలంగాణ రాష్ట్రంలో పాత పది జిల్లాల పరిధిలో మొత్తం తొమ్మిది జవహర్ నవోదయ విద్యాలయాలున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్‌కు సంబంధించి ప్రస్తుతం కాగజ్‌నగర్‌లో నవోదయ విద్యాలయం కొనసాగుతోంది. ప్రస్తుతం ఈ జిల్లా మంచిర్యాల, కుమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్‌గా విడిపోయింది. ఇందులో కుమరంభీం జిల్లాను మినహాయిస్తే మిగిలిన మూడు జిల్లాల వాసులు నవోదయ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర మంత్రి కొత్త జిల్లాల్లో నవోదయ విద్యాయాల ఏర్పాటుకు అంగీకరించడం ద్వారా, అదే జరిగితే మూడు జిల్లాలకు మూడు నవోద య విద్యాలయాలు వచ్చే అవకాశ ముంది. 2019–20 విద్యాసంవత్సరానికి సంబంధించిన ప్రవేశ పరీక్ష దరఖాస్తుల స్వీకరణ ఇప్పటికే ముగియడంతో వచ్చే విద్యా సంవత్సరం కల్లా నవోదయ విద్యాలయాలు పూర్తిచేసేలా రాష్ట్ర ఎంపీలు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పాత నవోదయల్లో పెరిగిన సీట్లు : తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం తొమ్మిది నవోదయ విద్యాలయాలుండగా, ఏటా ఈ విద్యాయాల్లో ఆరో తరగతిలో ప్రవేశానికి ప్రవేశపరీక్ష నిర్వహిస్తారు. మొత్తం 80 సీట్లకు గాను వేలాదిమంది దరఖాస్తు చేసుకుంటున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి దేశ వ్యాప్తంగా 5 వేల సీట్లు పెంపునకు కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్ ఇటీవల ఆమోదముద్ర వేశారు.

దీంతో తెలంగాణలోని ప్రతి విద్యాలయానికి 8 చొప్పున సీట్లు పెరగనున్నాయి. ప్రస్తుతం 80 సీట్లు ఉండగా ఈ విద్యా సంవత్సరం నుంచి వీటి సంఖ్య 88కి చేరనుంది. గడిచిన నాలుగేళ్లలో దేశవ్యాప్తంగా నవోదయ విద్యాలయాల్లో 9 వేల సీట్లు పెరిగాయి. ప్రస్తుతం దేశంలో నవోదయ సీట్ల సంఖ్య 51 వేలకు చేరగా తెలంగాణలో 792 ఉన్నాయి.

ఒంటరీ పోరే



అమలు చేస్తాం. ఆ పథకాలు అందించడంలో మీ పాత్ర కీలకం. న్యాయానికి, అన్యాయానికి ఎన్నికలు జరగబోతున్నాయి. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ రాబోతుంది. వైసీపీ అధికారంలోకి రావాలంటే మీరంతా కీలక బాధ్యత తీసుకోవాలి. చాలాచోట్ల వైసీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తున్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగిస్తున్నారు. 59 లక్షల దొంగ ఓట్లు నమోదు చేయించారు. ఎల్లో మీడియా సాయంతో దొంగ సర్వేలు చేయిస్తున్నారు. చంద్రబాబు పాలనలో పడరాని పాట్లు పడ్డారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో చాలా గ్రామాల్లో సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు. ఎన్నికలు వస్తున్నాయంటే పోలీసులతో గూండాగిరి చేయిస్తుంటారు. వచ్చే ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య జరిగే ఎన్నికలు. విశ్వసనీయత, మోసానికి మధ్య జరిగే ఎన్నికలు, రానున్న ఎన్నికలు ఆప్యాయతకు, డబ్బుకు మధ్య జరిగే ఎన్నికలు. 2014లో చంద్రబాబు మొదటి సినిమా చూపించారు. ఆ ఎన్నికల్లో చంద్రబాబు ప్రచారాన్ని గుర్తు చేసుకోండి. నరేంద్ర మోదీతో కలిసి చంద్రబాబు ప్రచారం చేశారు. ఆయనొస్తున్నాడు.. రెండు నెలల్లో అన్నీ అయిపోతాయని చెప్పారు. జాబు రావాలంటే బాబు రావాలని ప్రచారం చేశారు. వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని చెప్పారు. రూ.5వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి అని చెప్పారు. డ్వాక్రా రుణాలు మాఫీ అన్నారు. బెల్టు షాపులు రద్దు చేస్తామన్నారు. అక్కాచెల్లెమ్మలు తాకట్టు పెట్టిన బంగారం నెల రోజుల్లోనే ఇంటికొస్తుందని చెప్పారు. కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్య అందిస్తామన్నారు. పేదవారికి ఇల్లు కట్టిస్తామన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని డైలాగులు కొట్టారు. ప్రత్యేక హోదాను ఐదు కాదు, పదికాదు 15 ఏళ్లు తెప్పిస్తామన్నారు. హోదా తెస్తానని డ్రామాలు చేస్తూ చివరకు ఎన్నికలకు ఆరు నెలల ముందు చంద్రబాబు నల్లచొక్కా వేసుకున్నారు. ఇక మేనిఫెస్టోలో ప్రతి కులానికి ఒక పేజీ కేటాయించి మోసం చేశారు. అలాగే పసుపు–కుంకుమ పేరుతో నాటకాలు. చంద్రబాబు పాలనలో పడరాని పాట్లు పడ్డారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో చాలా గ్రామాల్లో సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు. ఎన్నికలు వస్తున్నాయంటే పోలీసులతో గూండాగిరి చేయిస్తుంటారు. ఇక ఎల్లో మీడియా గురించి చెప్పాల్సిన పని లేదు, నాలుగున్నరేళ్లుగా అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోచుకున్న టీడీపీ సర్కార్ ఎన్నికలు సమీస్తున్న వేళ కొత్త డ్రామాకు తెర తీసింది, ప్రతి ఓటర్ ఓటు వేసేలా బూత్ కమిటీలు బాధ్యత తీసుకోవాలి, చంద్రబాబు ఒక్కరే మనకు పోటీ కాదని ఎల్లో మీడియాతో కూడా పోరాటం చేయాలి, ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్లుగా ఎల్లో మీడియా చూపిస్తోందన్నారు.

చంద్రబాబు ఎన్నికలకు ఆరు నెలల ముందు, మూడు నెలల కోసం మరో సినిమా చూపిస్తున్నారు, గత ఎన్నికల్లో గెలిచాక మొదలైన బాబు కొత్త సినిమా కథ రాష్ట్రాన్ని ఎలా దోచుకోవాలనేది ప్రతి కాంట్రాక్ట్‌లోనూ కమీషన్లే. ఇసుక, మట్టి, భూములు సహా దేన్నీ వదిలి పెట్టలేదు. ఈ అయిదేళ్లలో చంద్రబాబు రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకున్నారు. పై స్థాయిలో చంద్రబాబు, కిందస్థాయిలో జన్మభూమి కమిటీలు దోచుకున్నాయి. నాలుగేళ్లు పాటు బీజేపీ, పవన్ కల్యాణ్తో కలిసి రాష్ట్రాన్ని ముంచేశారు. ఇప్పుడు యూటర్న్ తీసుకుని డ్రామాలాడుతున్నారు. తాజాగా ప్రధాని మోదీతో పోరాటం చేస్తున్నట్లు నాటకాలాడుతున్నారు. పోలవరం ప్రాజెక్ట్ కట్టకుండానే జాతికి అంకితం చేయడం చంద్రబాబు సినిమాలో చూశాం. ఇక రాష్ట్రానికి ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టింది చంద్రబాబే. హోదా కోసం పోరాటం చేస్తున్నవారిపై కేసులు పెట్టడమే కాకుండా, జైలుకు పంపుతామని బెదిరించారు. ఇప్పుడు హోదా కోసం పోరాటం అంటూ చంద్రబాబు నల్ల చొక్కాలు వేసుకుంటున్నారు. హోదా కోసం పోరాటం అంటూ ఘరానా మోసం చేస్తున్నారు. డ్వాక్రా మహిళల రుణమాఫీ కోసం అయిదేళ్లగా ఏం మాట్లాడలేదు. 14వేల కోట్లు రుణం ఉంటే, అయిదేళ్లలో 25వేల కోట్లకు ఎగబాకాయి. పసుపు–కుంకుమ పేరుతో మళ్లీ మహిళలను మోసం చేయాలని చూస్తున్నారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు రైతులకు కేటాయించారట. రైతుల చెవుల్లో పువ్వులు పెట్టడానికి చంద్రబాబు యత్నిస్తున్నారు. కట్టని రాజధానిలో వేల ఎకరాల భూములను అమ్ముకుంటున్నారు. బాహుబలి గ్రాఫిక్స్‌తో మభ్యపెడుతున్నారు. నాలుగున్నరేళ్లపాటు నిరుద్యోగులకు జాబులు ఇవ్వరు. 57 నెలలు మోసం చేసి, ఇప్పుడు నిరుద్యోగ భృతి అంటున్నారు. మన నవరత్నాలను చంద్రబాబు కాపీ కొడుతున్నారు. పాదయాత్రలో ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు ప్రకటించా. చంద్రబాబు ఇప్పుడు ఖాకీ డ్రస్ వేసుకుని కాపీ కొట్టారు. 45 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు 75వేలు ఇస్తామని మనం చెప్పాం. ఐదేళ్లు పట్టించుకోకుండా ఇప్పుడు ప్రతి కులానికి కార్పొరేషన్ అంటున్నారు. 2014కు ముందు చేసిన బీసీ డిక్లరేషన్ చంద్రబాబుకు గుర్తుకు రాదు. ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ఇప్పుడు మళ్లీ బీసీలకు హామీలిస్తున్నారు. అంగన్‌వాడీలకు జీతాలు పెంచేందుకు బాబుకు మనసు రాదు. పాదయాత్రలో అంగన్ వాడీలకు జీతాలు పెంచుతామని చెప్పాను. తాజాగా చంద్రబాబు నిన్ననే ఒక సినిమా తీశారు. చంద్రబాబు తనది కాని బడ్జెట్ ఆరో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ప్రజలను మభ్యపెట్టే విధంగా చంద్రబాబు బడ్జెట్ పెట్టారు. కాపీ కొట్టడం కూడా ఆయనకు సరిగా రావడం లేదని అన్నారు.

విజయవంతంగా జీశాట్-31 ప్రయోగం



కౌరు : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో ఉపగ్రహాన్ని విజయవంతంగా నింగిలోకి ప్రయోగించింది. ఫ్రెంచ్ గయానాలోని కౌరు అంతరిక్ష కేంద్రం నుంచి బుధవారం తెల్లవారు జామున 2.31 గంటలకు జీశాట్ 31 ప్రయోగం జరగగా, ఏరియన్ స్పేస్ సంస్థకు చెందిన ఏరియన్ 5 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహం అంతరిక్షానికి చేరింది. కమ్యూనికేషన్ సేవలను అందించే ఈ శాటిలైట్ 15 సంవత్సరాల పాటు పని చేస్తుంది. జీశాట్ 31తో పాటే సౌదీకి చెందిన 1 హెల్లాస్ శాట్ 4 ఉపగ్రహాన్ని కూడా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టారు. జీశాట్ 31 బరువు 2535 కిలోలు కాగా, అత్యంత సమర్థమైన కేయూ బ్యాండ్ ప్రసార వ్యవస్థను ఇది కలిగి ఉంటుంది. భారత భూభాగం, ద్వీపాలు, అరేబియా సముద్రం, బంగాళాఖాతం పరిసరాల సమాచారాన్ని ఇది అందించనున్నది. ఇదే సమయంలో వీశాట్ నెట్‌వర్క్, టెలివిజన్ అప్‌లింక్స్, డిజిటల్ శాటిలైట్, డీటీహెచ్, సెల్యులార్ బ్యాకప్ తదితరాలకు అనుకూలమైన సాంకేతికత ఇందులో ఉందని ఇస్రో తెలిపింది.

జయరామ్ హత్యకేసు తెలంగాణాకు బదలీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కోస్టల్ బ్యాంకు డైరెక్టర్ చిగురుపాటి జయరామ్ హత్య కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. కేసును తెలంగాణకు బదిలీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జయరామ్ హత్య కేసులో మేనకోడలు శిఖా చౌదరి పాత్రపై మృతుని భార్య పద్మశ్రీ అనుమానం వ్యక్త చేశారు. కేసును తెలంగాణ పోలీసులే దర్యాప్తు చేయాలని కోరుతూ జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. గత నాలుగు రోజుల నుంచి ఆంధ్రప్రదేశ్ పోలీసులు తన భర్త హత్యపై రకరకాల ప్రచారాలు చేస్తూ, టీవీ సీరియల్స్‌లా సాగదీసి ఏమాత్రం తేల్చలేకపోయారని, ఈ నేపథ్యంలో ఆంధ్రా పోలీసులపై నమ్మకం కోల్పోయానని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం రాత్రి ఆమె ఫిర్యాదు చేశారు.(ఆంధ్రా పోలీసులపై నమ్మకం లేదు) కేసు వ్యవహారాలన్నీ తెలంగాణతో ముడిపడి ఉండడంతోనే జయరామ్ కేసును బదిలీ చేసినట్టు ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. పద్మశ్రీ ఆరోపణల నేపథ్యంలో కేసును బదిలీ చేయకుండా మరింత వివాదాలకు తావు ఇవ్వకూడదని ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. జయరామ్ హత్య కేసులో శిఖాకు ఎలాంటి సంబంధం లేదని ఏపీ పోలీసులు చెప్పడంతో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. మేనకోడలు శిఖా, సొంత అక్కనుంచి ప్రాణహాని ఉందంటూ జయరామ్ గతంలో తనతో చెప్పినట్టు పద్మశ్రీ మీడియాకు వెల్లడించారు.

యూపీలో 40 లక్షల మంది ఉద్యోగుల సమ్మె



లక్నో : ఏకంగా 40 లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు బుధవారం సమ్మె బాట పట్టడంతో ఉత్తర ప్రదేశ్‌లో తీవ్ర ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. టీచర్లు, ఇంజనీర్లు, తహసీల్దార్లు, రవాణా శాఖ సిబ్బంది సమ్మెలో పాల్గొంటున్నారు. ప్రస్తుత పెన్షన్ స్కీమ్‌ను ఎత్తివేసి పాత స్కీమ్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వారంతా ఏడు రోజుల సమ్మెకు దిగారు. మరో వైపు, సమ్మెకు దిగిన ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం కన్నెర్ర జేసింది. ఎస్మా చట్టాన్ని ప్రయోగించింది. ఆరు నెలల పాటు అన్ని విభాగాలు, కార్పొరేషన్లలోని ఉద్యోగులు ఎలాంటి సమ్మెలు చేపట్టరాదంటూ ఎస్మా నోటిఫికేషన్ ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనూప్ చంద్ర పాండే జారీ చేశారు. ఎస్మా అమలులో ఉంటే ఎలాంటి వారెంటూ లేకుండా అరెస్ట్ చేసే పరిస్థితి ఉంటుంది. ఏడాది జైలు శిక్ష, రూ. 1000 జరిమానా, లేదా రెండు కలిపి విధించే అవకాశం ఉంటుంది.

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్‌లో మొదలైన ప్రియాంకం



వద్ద డ్రాప్ చేసిన అనంతరం నేరుగా ఏఐసీసీ కార్యాలయానికి చేరుకున్న ప్రియాంక పార్టీ బాధ్యతలు స్వీకరించారు. కాగా, వాద్రాకు ఈ నెల 16 వరకు మధ్యంతర బెయిల్‌ను ఢిల్లీ కోర్టు మంజూరు చేసింది. వినాయక పూజతో పగ్గాలు పట్టిన సింధియా : కొత్తగా ఎవరే పని తలపెట్టినా వినాయకుడే తొలి పూజలు అందుకుంటూ ఉంటాడు. పశ్చిమ ఉత్తర ప్రదేశ్ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జిగా ఇటీవల నియుక్తుడైన జ్యోతిరాదిత్య సింధియా బుధవారం వినాయక పూజ అనంతరం పార్టీ బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో పూజ చేసిన సింధియా ఇందుకు సంబంధించిన వీడియోను ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. యూపీలో పార్టీని పటిష్ఠం చేయాలన్న సంకల్పంతో ఏఐసీసీ కార్యాలయంలో తొలుత గణేశుని పూజ నిర్మహించి ఆ తరువాత బాధ్యతలు స్వీకరించానని ఆయన తెలియజేశారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉత్తర ప్రదేశ్‌లో గణనీయమైన సీట్లు గెలుచుకోవడం, 2022లోనూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు ఇదే సరైన తరుణమని అన్నారు. గ్వాలియర్ రాజ కుటుంబానికి చెందిన సింధియాకు ఇటీవల పశ్చిమ యూపీ కాంగ్రెస్ ఇన్‌చార్జి బాధ్యతలను రాహుల్ గాంధీ అప్పగించారు. గత లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమ యూపీ నుంచి కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు. సింధియా పని తీరు, నైపుణ్యంతో యూపీలో కీలక సీట్లు దక్కించుకోవచ్చని కాంగ్రెస్ గట్టి నమ్మకంతో ఉంది. ఇందులో భాగంగానే తూర్పు యూపీ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జి బాధ్యతలను ప్రియాంక గాంధీ వాద్రాకు జనవరి 23న కాంగ్రెస్ అప్పగించింది. ఈస్ట్ యూపీ పరిధిలోకే ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నియోజవర్గాలు వస్తాయి.

గ్రామాభివృద్ధికి ఊతం

ఏజెంట్లుగా మార్చే బాధ్యతలను రిసోర్స్ సభ్యులు చేపట్టాలి. గ్రామ పంచాయతీలకు అధికారాలను బదిలీ చేసే విషయంలో, నిధులు కేటాయించే విషయంలో అత్యంత ఉదారంగా ఉంటాం. అదే సమయంలో నిధుల దుర్వినియోగాలనికి పాల్పడినా, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినా సర్పంచులు, గ్రామ కార్యదర్శులను సస్పెండ్ చేసే విధంగా కఠిన చట్టం రూపొందిస్తమని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

సూర్య
హైదరాబాద్ గురువారం 7 ఫిబ్రవరి 2019




ఎన్నికల ముందే ప్రలోభాలకు గురిచేస్తున్నారు

ఎస్వీ మోహన్ రెడ్డి

అమరావతి, సూర్య ప్రతినిధి : రానున్న ఎన్నికల్లో వైసీపీకి అనుకూలంగా ఉండాలని కోరుతూ ఈ పార్టీ నేత మాగంటి వెంకటరామారావు డబ్బు కవర్లతో పీఎస్‌కు వెళ్లి పోలీసులకు లంచం ఇవ్వజూపిన వ్యవహారంపై కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు కవర్లతో వెళ్లారని, రేపు సూట్‌కేసులతో వెళతారని అన్నారు. జగన్ ఇంతకుముందు జలయజ్ఞాన్ని ధన యజ్ఞం చేశారని, ఆ డబ్బులు ఈ రకంగా ఎన్నికల్లో బయటకు తీస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు నుంచే పోలీసులను ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఏపీ పోలీసులపై నమ్మకం లేదని చెప్పిన వ్యక్తి ఇప్పుడు వాళ్లకు డబ్బులు ఇచ్చి.. వైసీపీ వైపు తిప్పుకోవాలని చూస్తున్నారని మోహన్ రెడ్డి విమర్శించారు. ఇదంతా కేసీఆర్ ఫార్ములానే అనురిస్తున్నారనిపిస్తోందన్నారు.

లేదా కేసీఆరే డబ్బులు పంపించారా? అనే అనుమానం కలుగుతోందన్నారు. తెలంగాణలో ఇదే మాదిరిగా జరిగిందని, తాను ప్రత్యక్షంగా చూశానని మోహన్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వం దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని, ఈసీ కూడా స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

జగన్ నీతిమంతుడులా ఢిల్లీకి పోయి చంద్రబాబుపై సీఈసీకి పిర్యాదు చేశారని, మరి దీనిపై ఆయన ఏం సమాధానం చెబుతారని మోహన్ రెడ్డి ప్రశ్నించారు.



ఇది పేదల ప్రభుత్వం

- విభజనతో ప్రారంభమైన సమస్యలు
- సీఎం చరిత్రాత్మక నిర్ణయం
- ఆ రోజు తప్పకుండా వస్తుంది
- వారు తప్పుడు పనులు చేయడానికి వెళ్లలేదు
- బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది టీడీపీనే
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనతో చాలా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని ఆంధ్రరపదేశ్ నారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. జీవన ప్రమాణాలు పెంచాలనే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామన్నారు. ఏపీ అసెంబ్లీలో బుధవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతూ "పొలం పిలుస్తోంది, బడికి పోదాం వంటి కార్యక్రమాలు చేపట్టాం. ఇది పేదల ప్రభుత్వం, పేద వారి జీవన ప్రమాణాలు పెంపొందించడాకి క షి చేస్తాం. ప్రజా భాగస్వామ్యానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాం. నీరు-మీరు, వనం-మనం, ఆనంద ఆదివారం, సంక్రాంతి కానుకలు ఇచ్చాం. ఈ ఐదు సంవత్సరాలు మనం చేసిన పనుల వల్ల ప్రజలు సంతప్తి చెందారు. ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రం రెండంకెల అభివద్ధిని సాధిస్తోందని వెల్లడించారు. కరువులు ఇబ్బందులు ఉన్నా 11 శాతం అభివ ద్ధి సాధించడం అంటే గొప్ప. ఏపీలో 300 శాతం ఎఫ్‌డీఐలు పెరిగాయి. దేశంలో అత్యధిక స్థాయిలో ఎఫ్‌డీఐలు సాధించింది మనమే. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రెండు సంవత్సరాలు తొలిస్థానంలో నిలిచాము. నేను కష్టపడినా, మంత్రులు కష్టపడినా, అధికారులు కష్టపడినా పేదల ముఖంలో ఆనందం చూడాలనే లక్ష్యంగా పెట్టుకొన్నాం. రూపాయికి కేజీ బియ్యం, చక్కెరను ఇచ్చాం. దేశంలో ఎవరికీ రానన్ని అవార్డులు ఏపీకి వచ్చాయి." అని తెలిపారు.

ఆ రోజు తప్పకుండా వస్తుంది...

రాష్ట్రంలో నూతన అధ్యాయనానికి శ్రీకారం చుట్టామని, హైకోర్టు అమరావతి నుంచే పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతిలో జరుగుతున్నఅభివద్ధి కార్యక్రమాలు చూస్తే, విమర్శించేవారుండరని అన్నారు. తక్కువ సమయంలో ఇంత అభివ ద్ధి చేశామని గర్వపడే రోజు వస్తుందని సీఎం అన్నారు. అమరావతి నిర్మాణం చాలా కష్టమని, అయినా తెలుగుజాతికి బ్రహ్మాండమైన నగరాన్ని నిర్మించాలనే సంకల్పంతో ఉన్నామని, ప్రపంచంలోని ప్రసిద్ధి చెందిన ఐదు ముఖ్య నగరాలలో అమరావతి ఉండాలనే భావనతో కష్టపడి పనిచేస్తున్నామని చంద్రబాబు అన్నారు. రాజధాని నిర్మాణంలో ప్రజలు చాలా వరకు భాగస్వాములు అయ్యారని కొనియాడారు. కేంద్ర బడ్జెట్‌లో పేదల సంతోషాన్ని పట్టించుకోలేదని చంద్రబాబు విమర్శించారు.

చంద్రబాబు చరిత్రాత్మక నిర్ణయం...

సీఎం చంద్రబాబు చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. దళిత క్రైస్తవులను ఎస్సీల్లో చేర్చాలంటూ అసెంబ్లీలో చంద్రబాబు తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీ ర్మానాన్ని అసెంబ్లీ ఆమోదించింది. తీర్మానాన్ని ఏపీ అసెంబ్లీ కేంద్రానికి పంప నుంది. దళిత క్రైస్తవులను ఎస్సీల్లో చేర్చాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉంద ని, కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఇటీవల గుంటూరులో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చంద్రబాబు మాట్లాడుతూ 'దళిత క్రైస్తవుల్లో ఎంతోమంది పేదవాళ్లు ఉన్నారు. వారు వెను కబడిన కులాల్లో ఉండడం వల్ల చాలా నష్టపోతున్నారు. దళిత క్రైస్తవులను కూ డా ఎస్సీ కులాల జాబితాలో చేర్చాలని తొలి నుంచీ టీడీపీ ప్రభుత్వం కోరు తోంది. దీనిని కేంద్రం అమలు చేసే వరకు వారికి అండగా నిలబడుతుంది' హామీ ఇచ్చారు.

వారు తప్పుడు పనులు చేయడానికి వెళ్లలేదు...

తెలుగు విద్యార్థులు అమెరికాకు చదువుకోడానికి వెళ్లారని, తప్పుడు పనులు చేయడానికి కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. చదువు కోడానికి వెళ్లిన విద్యార్థులను అరెస్టు చేయడం దారుణమని, ఈ విషయమ్మై గట్టిగా పోరాడుతామని అన్నారు. అమెరికాలో ఇబ్బందులు పడుతున్న తెలుగు విద్యార్థులను సురక్షితంగా తిరిగి తీసుకువచ్చే బాధ్యత టీడీపీ ప్రభుత్వం తీసు కుంటుందని అన్నారు. విద్యార్థులు బ్రోకర్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్తగా ఉండాలని సీఎం సూచించారు. విదేశీ విద్య కోసం రూ. 15 లక్షలు ఇస్తున్నా మని చంద్రబాబు తెలిపారు.

బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది టీడీపీనే...

బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది టీడీపేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అగ్రవర్ణాలకు న్యాయం చేసిన రాష్ట్రం మనదేనన్నారు. విదేశీ విద్య కోసం రూ. 15 లక్షలు ఇస్తున్నామని, పోలీస్ కానిస్టేబుళ్లకు ప్రమోషన్లు ఇచ్చామని సీఎం చెప్పారు. వీఆర్వో, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు జీతాలు పెం చామని తెలిపారు. క్షేత్రస్థాయి ఉద్యోగులకు మూడు రెట్లు జీతాలు పెంచామని, సమాజంలో అందరికీ న్యాయం జరగాలని ఆకాంక్షించారు. సీపీఎస్ విధానం తొలగింపు సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రూ. 80 వేల కోట్లతో 30 లక్షల ఇళ్లు కడుతున్నామని తెలిపారు. ఏప్రిల్ నుంచి 5 లక్షల ఆరోగ్య బీమా అమలు చేస్తామని, అమెరికాలో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను సురక్షితంగా తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

21.47 కోట్లతో వ్యవసాయ పరిశోధన సంస్థల భవనాలు

- చింతపల్లె ప్రాంతీయ పరిశోధన స్థానంలో రూ. 3.50 కోట్లతో నిర్మించే పరిశోధన, ప్రయోగశాల సముదాయం
- శ్రీకాకుళం జిల్లా సీతంపేట వ్యవసాయ పరిశోధన స్థానంలో రూ.1.70 కోట్లతో
- నూతన ప్రయోగశాల, ట్రైనింగ్ సెంటర్
- వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

బాపట్ల, సూర్య ప్రతినిధి : రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో రూ.21.47 కోట్లతో చేపట్టిన వ్యవసాయ పరిశోధన సంస్థల భవనాలకు గుంటూరు జిల్లా బాపట్లలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీ లాంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వర్సిటీ వీసీ వల్లభనేని దామోదర్ నాయుడు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.14.37 కోట్లతో శంకుస్థాపనలు చేశారు. చింతపల్లె ప్రాంతీయ పరిశోధన స్థానంలో రూ. 3.50 కోట్లతో నిర్మించే పరిశోధన, ప్రయోగశాల సముదాయం, శ్రీకాకుళం జిల్లా సీతంపేట వ్యవసాయ పరిశోధన స్థానంలో రూ.1.70 కోట్లతో నూతన ప్రయోగశాల, ట్రైనింగ్ సెంటర్, చింతపల్లెలో రూ. 90 లక్షలతో నిర్మించే నూతన సాంకేతిక పరిజ్ఞాన వ్యాప్తి కేంద్రము, రైతుల వసతి గహం, విజయనగరంలో రూ.100 లక్షలతో నిర్మించే చిరుధాన్యాల శుద్ధి, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ కేంద్రం, అనకాపల్లిలో రూ. 75 లక్షలతో నిర్మించే విత్తన గిడ్డంగి నూర్పిడి కళ్ళం వేశారు. ఆముదాలవలసలో రూ. 52.50 లక్షలతో నిర్మించే విత్తన గిడ్డంగి, విత్తన శుద్ధి కేంద్రం, రాగోలు (శ్రీకాకుళం)లో రూ.100 లక్షలతో నిర్మించే నూతన పరిశోధనా భవనం, నైరా వ్యవసాయ కళాశాలలో రూ. 2.5 కోట్లతో కేంద్రీయ పరికరాల కేంద్రం, పశ్చిమ గోదావరి జిల్లా ఉండి కషి విజ్ఞాన కేంద్రములో రూ. 70 లక్షలతో కోత అనంతర పరిజ్ఞానం, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారి కేంద్రం, ఆముదాలవలస కషి విజ్ఞాన కేంద్రంలో రూ. 1.8 కోట్లతో వ్యవసాయ శిక్షణ, నైపుణ్య అభివద్ధి కేంద్రం, రూ.7.1 కోట్లతో ప్రారంభోత్సవాలు చేశారు. నైరా వ్యవసాయ కళాశాలలో రూ. 60 లక్షలతో నిర్మించిన విత్తన నిల్వ గోదాము, రూ.2 కోట్లతో నిర్మించిన అనుభవ పూర్వక అభ్యాసన కార్యక్రమ భవనం, రూ. 2.25 కోట్లతో నిర్మించిన బాలికల వసతి గహం, రూ. 2.25 కోట్లతో నిర్మించిన బాలుర వసతి గహాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, జెడ్పీ చైర్మన్ జానీ మూన్, పాలక మండలి సభ్యులు లక్ష్మీనారాయణ, విశ్వవిద్యాలయం అధికారులు, విద్యార్థులు,



జనంలోకి జనసేన ప్రజా చైతన్యయాత్ర



విజయవాడ, సూర్య బ్యూరో : జనసేన పార్టీ కష్ణాజిల్లా నాయ కులు స్పీకర్ ప్యానల్ సభ్యులు పోతిన వెంకట మహేష్ ఆధ్వ ర్యంలో జనంలోకి జనసేన ప్రజా చైతన్యయాత్రలో పార్టీ సి ద్ధాంతాలను పార్టీ మానిఫెస్టోను ప్రచారంతో పాటు కాకతీయ కళా బందంవారితో ప్రజలను చైతన్య పరిచి ప్రభుత్వ వైఫల్యాలను జనసేన పార్టీ సిద్ధాంతాలను పవన్‌కళ్యాణ్ భావజాలాన్ని ఆట పాట రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పోతిన వెంకట మహేష్ మాట్లా డుతూ సంక్షేమం సామాన్య ప్రజలకు అందాలన్న రాష్ట్రంలో అభివద్ధి వికేం ద్రీకరణ జరగాలన్న పవన్ కళ్యాణ్‌కి రాష్ట్ర ప్రజలు తమ విలువైన ఓటు ద్వారా మద్దతు ఇవ్వాలని కోరారు. బడ్జెట్ ఉద్దేశించి మహే ష్ మాట్లాడుతూ ఈ బడ్జెట్ అప్పుల బడ్జెట్ అని 40 సంవత్సరాల అనుభవం ఉన్న చంద్రబాబు అభివద్ధితో ఆదాయ మార్గాలను అన్వేషించకుండా ప్రజల ఆస్తులను తాకట్టు పెడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరిని రుణాలు బారినపడే లాగా చేస్తున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుండి పసువు కుంకుమ పథకం కింద చెక్కులు జారీ చేశా రని, అమరావతిలో అంబేద్కర్ స్మతి వనంకు ఒక్క పైసాకూడా కూడా కేటా యించలేదన్నారు. ఈ బడ్జెట్ కేవలం ఎన్నికలను దష్టిలో పెట్టుకొని పేద సామా న్య ప్రజలను మహిళలను రైతులను నిరుద్యోగ యువతను మోసం చేసేలా ఉందన్నారు. ఈ సందర్భంగా పార్టీ ఎన్నికల గుర్తు ఐన గాజుగ్లాసును పజలకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో లింగం శివ ప్రసాద్, అమీర్‌భాష, జోషి, ఎస్ దుర్గారావు, టి చిట్టిబాబు, పి సతీష్, పి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా టీడీపీలోకి ఘట్టమనేని ఆదిశేషగిరిరావు



విజయవాడ, సూర్య బ్యూరో : ఘట్టమనేని ఆదిశేషగిరిరావు టీడీపీలో చేరికకు సూపర్‌స్టార్ నటశేఖర కృష్ణ అభిమానులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఏడో తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో శేషగిరిరావు టీడీపీలో చేరనున్నారు. అదే రోజు కృష్ణ అభిమానులు నగరంలో పలు చోట్ల బైకులు, ఆటోలు, కార్లతో భారీ ర్యాలీలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే నగరవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నాలుగు దశాబ్దాలుగా వేర్వేరు మార్గాల్లో ప్రయాణిస్తున్న నందమూరి, ఘట్టమనేని అభిమానులు ఎట్టకేలకు ఒకే రాజకీయ వేదికపైకి వస్తున్నారు. ఎన్టీఆర్ 1983లో తెలుగుదేశం స్థాపించిన తర్వాత కొద్ది కాలానికే కష్ణ కూడా రాజకీయ ప్రవేశం చేశారు. 1989లో కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. అప్పటి నుంచి ఎన్టీఆర్, కృష్ణ వేర్వేరు పార్టీల్లో కొనసాగుతూ వచ్చారు. వారి అభిమానుల మధ్య కూడా దూరం కొనసాగుతూ వచ్చింది. ఈ అంతరానికి ఘట్టమనేని ఆదిశేషగిరిరావు తెరదించుతున్నారు. ఈ నెల ఏడో తేదీన ఆయన టీడీపీలో చేరుతున్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో భారీ ఎత్తున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా నగరవ్యాప్తంగా వెలిసిన ఫ్లెక్సీలు ఆకట్టుకుంటున్నాయి.

కృష్ణ అభిమానుల్లో ఉత్సాహం...

సూపర్‌స్టార్ కష్ణ కుటుంబం నుంచి రాజకీయాల్లో ప్రస్తుతం క్రియాశీలకంగా ఉన్నది ఘట్టమనేని ఆదిశేషగిరిరావు ఒక్కరే. తన సోదరుడు కష్ణతో పాటే రాజకీయ అరంగేట్రం చేసినా క్రియాశీలక రాజ కీయాలకు శేషగిరిరావు చాలాకాలం దూరంగా ఉన్నా రు. సోదరుడు కృష్ణ రాజకీయ కార్యక్రమాలన్నింటినీ ఆయనే పర్యవేక్షించేవారు. కష్ణ క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉండటం మొదలుపెట్టిన తర్వాత శేషగిరిరావు కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా వ్యవహరించడం ప్రారంభించారు. పీసీసీ జనరల్ సెక్రటరీగా, ఏఐసీసీ సాంస్క తిక వ్యవహారాల కమిటీ కన్వీనర్‌గా చేశారు. 2014 ఎన్నికల ముందు ఆయన వైసీపీలో చేరారు. ఆ పార్టీ విధానాలతో విభేదించి ఇటీవలే వైసీపీకి రాజీనామా చేశారు.

12 మంది ఐఏఎస్‌ల బదలీ


విజయవాడ, సూర్య బ్యూరో : ఏపీలో 12 మంది ఐఏఎస్‌ల బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎక్సైజ్ కమిషనర్‌గా ఎంకే మీనాకు పూర్తి బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం మీనా టూరి జం సెక్రటరీగా ఉన్నారు. హ్యాండ్లూమ్స్ కార్యదర్శిగా లక్ష్మీనరసింహం నియమించారు. ప్రస్తుతం ఆయన ఎక్సైజ్ కమిషనర్‌గా ఉన్నారు. మైన్స్ సెక్రటరీగా నరేష్, పశుసంవర్ధకశాఖ కార్యదర్శిగా శ్రీధర్‌కు బాధ్యతలు అప్పగించారు. వీరితో పాటుగా కష్ణా కలెక్టర్‌గా ఇంతియాజ్, శ్రీకాకుళం కలెక్టర్‌గా ఎం.రామారావు, టూరిజం డైరెక్టర్‌గా కె.ధనుంజయరెడ్డి, గుంటూరు జాయింట్ కలెక్టర్‌గా హిమాన్షు శుక్లా, కష్ణాజాయింట్ కలెక్టర్‌గా కతికా శుక్లా, టీటీడీ జేఈవోగా లక్ష్మీకాంతంలకు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. అంతేకాకుండా ముగ్గురు ఐపీఎస్ అధికారుల బదిలీ చేశారు. గుంటూరు రేంజ్ ఐజీగా ఆర్కే మీనా నియామించారు. ఏపీఎస్పీ బెటాలియన్ ఐజీగా కె.వి.వి.గోపాలరావు, మంగళగిరి ఏపీఎస్పీ కమాండెంట్‌గా గజరావు భూపాల్‌ను బదిలీ చేశారు.

పోలవరం డీపీఆర్-2 ప్రక్రియలో ముందడుగు

అమరావతి, సూర్య బ్యూరో : ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న పోలవరం పథకం డీపీఆర్-2ను ఆమోదించే ప్రక్రియలో ముందడుగు పడింది. రూ.57,940 కోట్ల అంచనాతో సమర్పించిన ప్రాజెక్టు నివేదికకు 'సాంకేతిక సలహా కమిటీ' (టీఏసీ) ఆమోదమే కీలకం. ఈ డీపీఆర్‌పై చర్చించేందుకు ఈ నెల 8న టీఏసీ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర జల వనరుల శాఖ కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు సమాచారం ఇచ్చారు. కేంద్ర జల సంఘం నుంచి ఇంకా నోట్ రావాల్సి ఉందని, ఒకటి రెండు రోజుల్లో అది అందుకుంటామని జల వనరుల శాఖ అధికారులు తెలిపారు.

సహజవనరుల విద్యుత్ ఉత్పత్తిలో ప్రపంచానికే ఏపి ఆదర్శం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



విజయవాడ, సూర్య బ్యూరో : దేశంలో ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి ఫలితాలను ప్రజలకు చేరువ చేయడంతో 24 గంటల పాటు న్యాయమైన విద్యుత్‌ను అందించగలుగుతున్నామని ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. బుధవారం నగరంలో అంతర్జాతీయ ఇంధన సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ వచ్చే ఏడాది నుంచి అమరావతిలో ఉత్తమ సోలార్ నగరం పురష్కారాన్ని అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. 800 మంది డెలిగేట్స్, 80 మంది స్పీకర్లు, 40 సంస్థల ప్రతినిధులు, 20 దేశాల నుంచి ముఖ్యంగా జపాన్, యూకే, స్పెయిన్, పోలాండ్గ లాంటి తదితర దేశాల నుంచి డెలిగేట్స్ హాజర య్యారన్నారు. ఏ దేశమైనా, రాష్ట్రం అయినా, ప్రజలైన అభివృద్ధి సాధించా లంటే ఇన్నోవేషన్ అనేది తప్పక జరగాలన్నారు. ఇపడు మనం నాలుగవ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ ఐవోటి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించే కాలంలో ఉన్నామన్నారు. అందరూ సిలికాన్ వ్యాలీ గురించే మాట్లాడతారని అక్కడ ఉన్న వారిలో తెలుగువారి తలసరి ఆదాయామే ఎక్కువ అని అన్నారు. సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటూ సాంకేతికతను ప్రోత్సహిస్తుందన్నారు. ప్రపంచంలో ఇంగ్లీష్ మాట్లాడే ప్రజలు ఎక్కువగా ఏపిలోనే ఉన్నారని ముఖ్యంగా యువత ఎక్కువగా ఉన్న దేశం కూడా భారతదేశమేనన్నారు. భారతదేశం వివిధ ఉత్పత్తులకు మంచి మార్కెట్‌గా, పెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉందన్నారు. అభివృద్ధి లక్ష్య సాధనలో కొత్త కాన్సెప్ట్ వయాడప్ట విధానాన్ని ప్రవేశపెట్టమన్నారు. ఆర్టిఫిషియల్ లెర్నింగ్, ఊబరైజేషన్ విధానాలను తీసుకువస్తున్నామన్నారు. ఊబరైజేషన్‌తో పంచాయతీలలో చెత్త సేకరణ చేసి రైతులకు ఎరువుగా మార్చి తిరిగి అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి మంచి అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తుందన్నారు. కరెప్షన్ ఫ్రీ సొసైటీగా, నివాసయోగ్యమైన ప్రాంతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయంలో రాష్ట్రం ప్రపంచంలోనే ఎంతో ముందుందన్నారు. ఈ ఉత్పత్తులు వాడటం వల్ల ప్రజలకు ఆరోగ్యపరంగా మేలు చేస్తుందన్నారు. అభివృద్ధిలో ఐటీ పరిశ్రమ చాలా కీలకమని, ఐవోటితో ఏదైనా సాధ్యమేనన్నారు. ఆంధ్రప్రదేశ్ కూడా సమాచార సాంకేతిక రంగాలకు కేంద్రంగా ఉందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఈ స్థానాన్ని నిలబెట్టుకోవడంతో పాటు డిస్టెన్స్ నెంబర్‌వన్‌గా నిలిచే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్, దేశంలో తొలిసారిగా 199798 వ సంవత్సరంలో విద్యుత్ రంగంలో సంస్కరణలు ప్రారంభించిది నేనేనన్నారు. విభజన సమయంలో 25 మిలియన్ యూనిట్ల లోటులో ఉన్న విద్యుత్ ఉత్పత్తిని తర్వాత నాలుగన్నర ఏళ్లలోనే మిగులు విద్యుత్ రాష్ట్రంగా సాధించామన్నారు. ఏ ప్రజాస్వామ్య దేశంలోనూ ల్యాండ్గ పూలింగ్ ద్వారా రాజధానికి ఇంత పెద్ద మొత్తంలో భూమి సమీకరించిన దాఖలాలు లేవన్నారు. విద్యుత్ సరఫరాలలో నష్టాలను గణనీయంగా తగ్గించామని వచ్చే నాలుగేళ్లలో ప్రభుత్వ వాహనాలను విద్యుత్ వాహనాలుగా మారుస్తామన్నారు. అజయ్ జైన్, విజయానంద్ ఇద్దరూ విద్యుత్ రంగంలో ఆపార అనుభవం ఉన్నావారన్నారు. 2019 మార్చి చివరి నాటికి అన్ని గ్రామాల్లో ఎల్‌ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, నెడ్గ క్యాప్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఇంధన సదస్సు జరిగింది. ఈ సదస్సులో 200 పైగా విద్యుత్ ఉత్పత్తి, పరికరాల తయారీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, నామమ్త్రాంగా నష్టాలు, గ్రీన్ ఎనర్జీ విధానం అమలుపై రెండు రోజుల పాటు సదస్సులో చర్చించారు. పలు సంస్థలు వునరుత్పాదక విద్యుత్ ఉత్పాదన అంశంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. 1366 టెక్నాలజీస్ సంస్థ విజేతగా నిలిచింది. చక్ర ఇన్నోవేటివ్ టెక్నాలజీస్ సంస్థ మొదటి రన్నరప్‌గా నిలిచింది. రెండవ రన్నరప్‌గా స్కేలాన్సర్ టెక్నాలజీస్ సంస్థ నిలిచింది. భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచమని చెబుతూ పోస్టర్‌ను అవిష్కరించారు. నెడ్గ క్యాప్ ఆధ్వర్యంలో రూపొందించిన అక్షర శక్తి జర్నల్ ను ముఖ్యమంత్రి అవిష్కరించారు. 1366 టెక్నాలజీస్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. ఎనర్జీ ఇన్నోవేషన్ సమ్మిట్ కార్యక్రమంలో నెడ్గక్యాప్ వీసీ మరియు ఎండీ ఎం.కమలాకర్‌బాబు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మెమెంటో అందించారు. రెండు రోజుల సమ్మిట్‌లో వివిధ సంస్థల ప్రతినిధులు, డెలిగేట్స్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రయోజనం చేకూర్చే విధంగా బడ్జెట్: సీఎం చంద్రబాబు



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుఅన్నారు. రాష్ట్ర బడ్జెట్ పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందని చెప్పారు. టీడీపీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్ని ఆర్థిక కష్టాలున్నా, అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామంటే మన సమర్థతే కారణమన్నారు. సమాజంలో ఎవరినీ నిరాదరణకు గురికానివ్వమని చెప్పారు. టీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వైసీపీ అధ్యక్షుడు జగన్ తప్ప బెంగాల్ చర్యను అంతా ఖండించారని, దీంతో ఆ ఇద్దరూ ప్రధాని మోదీ కనుసన్నల్లో ఉన్నారన్నది సుస్పష్టమైందన్నారు. కుల, మత విద్వేషాలతో అమాయకులకు వల పన్నుతున్నారని చంద్రబాబు ఆరోపించారు. పేదరిక నిర్మూలనే తమ కులమని, పేదరికంలో ఉన్నవారిని గుర్తించి తోడ్పాటు అందించే ఏకైక పార్టీ టీడీపీ అని సీఎం అన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అందర్నీ పైకి తీసుకొస్తామని చెప్పారు. వ్యవసాయం పండగ పేరిట రైతులకు చెక్కులిచ్చే కార్యక్రమాన్ని త్వరలో చేపడతామని చంద్రబాబు వివరించారు.

అమరావతి నిర్మాణంలో మాలక్ష్మి కీలక భూమిక

● సాధారణ పరిపాలన శాఖ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ గౌతం సవాంగ్
● మాలక్ష్మి నేతృత్వంలో అంతర్జాతీయ విద్యాసంస్థ, ఐదు నక్షత్రాల హోటల్‌కు భూమి పూజ

విజయవాడ,సూర్యప్రధానప్రతినిధి : నిర్ణీత కాలంలోనే ప్రతిష్టాత్మక సంస్థలను ఏర్పాటు చేసేలా యుద్ధ ప్రాతిపదికన కార్యక్రమాలను పూర్తి చేయటం ద్వారా మాలక్ష్మి గ్రూప్ అమరావతి నిర్మాణంలో కీలక భూమికను పోషించనుండటం ముదావహమని సాధారణ పరిపాలనశాఖ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జనరల్ గౌతం సవాంగ్ అన్నారు. మాలక్ష్మి గ్రూపు నేతృత్వంలో అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థతో పాటు ఐదు నక్షత్రాల హోటల్ సైతం నవ్యాంధ్రలో ఏర్పడనుండటం స్వాగతించదగ్గ పరిణామమన్నారు. సీడ్ యాక్సిస్ రోడ్డులో తిరుమల తిరుపతి దేవస్థానముల నేతృత్వంలో నిర్మాణం జరుపుకుంటున్న శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవాలయం ఎదురుగా బుధవారం వీటి నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సవాంగ్ ప్రభుత్వం పలు సంస్థలకు భూములు కేటాయించినప్పటికీ మాలక్ష్మి తొలిగా భూమిపూజకు రాగలగటం విశేషమన్నారు.









మాలక్ష్మి సామాజిక బాధ్యత ముదావహం: మీనా

ప్రత్యేక అతిధిగా హాజరైన పర్యాటక, బాషా, సాంస్కృతిక, పురావస్తు శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ సామాజిక బాధ్యతను గుర్తెరిగి మాలక్ష్మి, గ్లెండేల్ సంస్థలు అమరావతి ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోవాలని నిర్ణయించటం స్పూర్తిదాయకమన్నారు. రాజధాని పరిధిలోని మూడు మండలాలలో 100 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేలు ఉపకార వేతనంగా ఇవ్వాలని నిర్ణయించటం వారి ఔదార్యాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. మాలక్ష్మి వ్యవస్థాపకులు వై. హరిశ్చంద్ర ప్రసాద్ మాట్లాడుగతూ రూ.200 కోట్ల అంచనా వ్యయంతో మాలక్ష్మి డబుల్ ట్రీ బై హిల్టన్ పేరిట ఏదు నక్షత్రాల హోటల్ రూపుదిద్దుకోనుందని నాలుగు ఎకరాల విస్గీర్ణంలో అత్యాధునిక హంగులతో మాలక్ష్మి డబుల్ ట్రీ అమరావతికే ప్రతిష్టాత్మకంగా అవతరించనుందన్నారు. 2000 మంది ఏకకాలంలో వీక్షించగలిగేలా కన్వేన్షన్ సెంటర్, వరల్డ్ క్లాస స్విమ్మింగ్ పూల్, సర్వీస్ అపార్ట్ మెంట్స్ సైతం ఈ నిర్మాణంలో అంతర్భాగంగా ఉంటాయన్నారు. ఈ రంగంలో అగ్రగామి బ్రాండ్గా పేరు గాంచిన హిల్టన్తో తాము భాగస్వామ్యం అయ్యామన్నారు.

చిన్నారులకు కేంబ్రిడ్జ్ సిలబస్: మరోవైవు ఎనిమిది ఎకరాల విస్గీర్ణంలో మాలక్ష్మి గ్లెండేల్ పేరిట నిర్మించనున్న అంతర్జాతీయ విద్యాసంస్థను రానున్న విద్యాసంవత్సరం నాటికే అమరావతి వాసులకు అందుబాటులోకి తీసుకురావాలన్న ధ్యేయంతో వేగంగా ముందడుగు వేస్తున్నామని సంస్థ సిఇఓ సందీప్ మండవ పేర్కొన్నారు. ఇందుకోసం రూ 80 కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. ఇక్కడ కేంబ్రిడ్జ్ సిలబస్ చిన్నారులకు బోధించటం జరుగుతుందని, విద్యార్ధి ఉపాధ్యాయిల నిష్పత్తి పరంగానూ తాము నూతన అధ్యాయానికి నాంది పలుకుతున్నామని తెలిపారు. సాధారణ బోర్డింగ్ విధానానికి భిన్నంగా చిన్నారులు తమ తల్లిదండ్రులకు దగ్గరగా ఉండేలా డే బోర్డింగ్, వీక్ బోర్డింగ్ వంటి సేవలను అందుబాటులో ఉంటాయన్నారు. డే బోర్డింగ్లో మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారం అందిస్తామని, వీక్ బోర్డింగ్ సోమవారం ఉదయం ప్రారంభమై శుక్రవారం సాయంత్రం ముగుస్తుందని తెలిపారు. ఈ వెంచర్ల ద్వారా అద్భుత అమరావతి నిర్మాణంలో తాము భాగస్వాములం అవుతున్నందుకు సంతోషంగా ఉందని, తమకు నిరంతర సహకారం అందిస్తూ అమరావతి నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు, పంచాయితీరాజ్ శాఖ మంత్రి లోకేష్, మంత్రి నారాయణ, సిఆర్డిఎ కమీషనర్ శ్రీధర్, ఇతర అధికారులకు ఈ సందర్భంగా కృాఎతజ్ఞతలు తెలువుతున్నామన్నారు. ఈ సందర్భంగా అమరావతి అభివృాఎద్దిని కాంక్షిస్తూ సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు





ఆకట్టుకున్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఐటీ శాఖల అవార్డులు

● ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు మంత్రులు గ్యాలరీ సందర్శన ● వివిధ మంత్రిత్వశాఖలు సాధించిన అవార్డులు, రివార్డుల పరిశీలన ● పథకాలు గ్రామీణాభివృద్ధి విభాగానికి దేశవ్యాప్తంగా పేరు ● మంత్రి నారా లోకేశ్‌ను ప్రశంసించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

(వెలగపూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన అవార్డుల గ్యాలరీ అలరించింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు మంత్రులు గ్యాలరీని సందర్శించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో వివిధ మంత్రిత్వశాఖలు సాధించిన అవార్డులు, రివార్డులను పరిశీలించారు. ఈ ప్రదర్శనలో యువ మంత్రి నారా లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఐటీ శాఖలకు సంబంధించిన అవార్డులు కొలువుదీరాయి. మహాత్మాగాంధీ జాతీయ



గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు, అమలు చేసిన పథకాలు గ్రామీణాభివ ద్ధి విభాగానికి దేశవ్యాప్తంగా పేరుతెచ్చి పెట్టాయి. వివిధశాఖలలో అభివద్ధి పనులను నరేగాకు అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన సూచనను అమలు చేయడంలో మంత్రి లోకేశ్ కీలకపాత్ర పోషించారు. కేంద్రం విధించిన 60-40 నిష్పత్తి పాటిస్తూ అనుసంధానంతో గ్రామీణాభివద్ధిలో దేశంలో ఏ రాష్ట్రమూ సాధించలేని ప్రగతి సాధించగలిగారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి శాఖలు అద్భుతమైన పనితీరు కనబరిచి నాలుగేళ్లలో 53 అవార్డులు సాధించింది. ఇందులో జాతీయ, రాష్ట్రీయ అవార్డులున్నాయి. లోకేశ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక అతి ఎక్కువ అవార్డులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ అనే ప్రశ్న వినపడితే ఏంటీ? అని ఆశ్చర్యంగా చూసే పరిస్థితి నవ్యాంధ్రగా ఏర్పడిన కొత్తలో ఉండేది. నారా లోకేశ్ ఐటీ, కమ్యూనికేషన్ల మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక ఐటీలో ఏపీని సాటిలేని మేటిగా తీర్చిదిద్దారు. ప్రపంచం ఆంధ్రప్రదేశ్ వైవు చూసేలా వినూత్నమైన పాలసీలు తీసుకొచ్చారు. ఐటీ కంపెనీల ఏర్పాటుకు అనువైన పరిస్థితులు, సదుపాయాలు కల్పించారు. రాయితీలు ప్రకటించారు. దీంతో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కంపెనీలు ఏపీకి తరలివచ్చాయి. ఐదేళ్లలో ఐటీ, కమ్యూనికేషన్ల శాఖలో వివిధ విభాగాలకు 38 అవార్డులు వచ్చాయి. ఇందులో 32 లోకేశ్ ఐటీ మంత్రి అయిన తరువాత వచ్చినవి కావడం విశేషం. అవార్డుల గ్యాలరీని సందర్శించిన వివిధశాఖల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మంత్రి నారా లోకేశ్‌ని అభినందించారు. అవార్డులు సాధించి ఏపీని దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిపారని కొనియాడారు.

ఉత్కంఠ కలిగిస్తున్న మైదుకూరు రాజకీయాలు

● డీఎల్, పుట్టా ఇద్దరిలో ఎమ్మెల్యే సీటు ఎవరికో?
● పావులు కదుపుతున్న ఆశావహులు
● కీలకం కానున్న మైదుకూరు నియోజకవర్గం

(కడప సూర్య ప్రత్యేక ప్రతినిధి) :సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడే కొద్దీ అన్ని నియోజకవర్గాలలో రాజకీయ విశ్లేషణలు, రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. దానిలో భాగంగా కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గ రాజకీయాలు ప్రజల దష్టిని మరింతగా ఆకర్షిస్తున్నాయి. మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి టీడీపీలో చేరడం దాదావు ఖాయమైంది. ఈ మేరకు 10వ తేదీన అనుచరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది. అయితే పార్టీలోకి ఎవరొచ్చినా సీటు తనదేనని టీటీడీ ఛైర్మన్ వుట్టా సుధాకర్‌యాదవ్ ధీమాగా చెబుతున్నారు. ఈ పరిణామాలు మైదుకూరు రాజకీయాన్ని రంజుగా మార్చేశాయి. ఈ నియోజకవర్గం నుంచి ఆరుసార్లు శాసనసభ్యుడిగా గెలుపొంది మంత్రిగా పనిచేసిన డీఎల్ రవీంద్రారెడ్డి ఇప్పుడు సైకిల్ ఎక్కేందుకు సిద్ధమవడం చర్చనీయాంశమైంది. 2014 నుంచి రాజకీయాలకు కొంతదూరంగా ఉంటున్న ఆయన ఈసారి ఎన్నికల బరిలో నిలవాలని పట్టుదలతో పావులు కదువుతున్నారు. ఈ మేరకు ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీల్లో ఏదో ఒక పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలోనే జనవరి 12న ఇడువులపాయకు వచ్చిన వైసీపీ అధ్యక్షుడు జగన్‌ను కలిసిన డీఎల్ అనుచరులు తమ నేతకు సీటు ఇవ్వాలని అడిగారు. ఎమ్మెల్యే ఇవ్వడం కుదరదన్న జగన్. ఎమ్మెల్సీ ఇస్తానని ప్రతిపాదించారు. అక్కడ లాభం లేదనుకున్న డీఎల్ ఆ వెంటనే తెలుగుదేశం నేతలతో మంతనాలు జరిపారు. రెండుసార్లు నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి చర్చలు జరిపారు. ఈ చర్చల్లో సానుకూల సంకేతాలు అందినట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగా ఈ నెల 10న అనుచరులతో ఆత్మీయ సమావేశం నిర్వాహణకు సిద్ధమయ్యారు. అదేరోజు డీఎల్ భవిష్యత్ కార్యాచరణ ప్రకటించే వీలుంది. డీఎల్ రవీంద్రారెడ్డి తెలుగుదేశంలో చేరతారనే ప్రచారం జోరందుకోవడంతో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న టీటీడీ ఛైర్మన్ వుట్టా సుధాకర్‌యాదవ్ అప్రమత్తమయ్యారు. తనకున్న పరిచయాలతో పావులు కదువుతున్నారు. టికెట్ తనదేనని ధీమాగా ఉన్నారు. ఈనెల 1న మైదుకూరు వచ్చిన మంత్రి ఆదినారాయణరెడ్డి సుధాకర్ యాదవ్ మాటలకు బలం చేకూర్చేలా కొన్ని వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం



అభ్యర్థిగా వుట్టానే బరిలో ఉంటారని ప్రకటించారు. అప్పటి నుంచి వుట్టా మరింత ఉత్సాహంగా ఉన్నారు. డీఎల్ వచ్చినా తన సీటుకు ఇబ్బంది ఉండదని నమ్ముతున్నారు. టికెట్ ఇస్తామన్న హామీ రావడంవల్లే టీడీపీలో చేరేందుకు డీఎల్ సిద్ధపడ్డారని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలాంటిదేమీ లేకుండా అటువైవు అడుగులు వేసే అవకాశం లేదని భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో డీఎల్‌కు సీటు కేటాయిస్తారా? వుట్టాకు ఖరారు చేస్తారా? అన్నది ఉత్కంఠ కలిగిస్తుంది. ఏది ఏమైనా కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గ రాజకీయాలు ప్రజల దష్టిని మరింతగా ఆకర్షిస్తున్నాయి.

అబ్కారీ కమిషనర్‌గా ముఖేష్ కుమార్ మీనా

● ప్రస్తుతం పర్యాటక, బాషా, సాంస్కృతిక, పురావస్తు శాఖ కార్యదర్శిగా ఉన్న మీనా ● పర్యాటక శాఖ కార్యదర్శిగా ఆయన పూర్తి అదనపు బాధ్యత ● ఆ శాఖలో పలు సంస్కరణలకు శ్రీకారం ● నవోదయం కార్యక్రమం విజయవంతమై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ ● తన పదవీ కాలంలో అబ్కారీ శాఖలో పలు కీలక సంస్కరణలు


అమరావతి, సూర్యప్రధానప్రతినిధి :సమర్దుడు, సౌమ్యుడిగా పేరొందిన సీనియర్ ఐఎఎస్ అధికారి ముఖేష్ కుమార్ మీనాను మరోసారి అబ్కారీ కమీషనర్ గా ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం పర్యాటక, బాషా, సాంస్కృాఎతిక, పురావస్తు శాఖ కార్యదర్శిగా ఉన్న మీనా తాజా మార్పులలో భాగంగా అబ్కారీ శాఖకు బదిలీ అయ్యారు. అయితే పర్యాటక శాఖ కార్యదర్శిగా ఆయన పూర్తి అదనవు బాధ్యతలలో ఉంటారు. సాధారణంగా సివిల్ సర్వీస్ అధికారులు తమ పదవీ కాలంలో ఒకే పదవిని రెండు సార్లు నిర్వహించటం అరుదు. ఇప్పుడు మీనా ఆకోవలో చేరారు. రాష్ట్ర విభజన తరువాత అబ్కారీ కమీషనర్గా విధులు నిర్వహించిన మీనా ఆశాఖలో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్న సారాయి రక్కసిని రాష్ట్రం నుండి తరిమి కొట్టే దిశలో మీనా చేపట్టిన నవోదయం కార్యక్రమం విజయవంతమై రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ఆంధ్రప్రదేశ్ లోని మూడొంతుల జిల్లాలు సారాయి రహిత జిల్లాలుగా అధికారికంగా ప్రకటించబడ్డాయి. ప్రభుత్వం ఆదేశాలను మానవీయ కోణంలో అమలు చేసే అధికారిగా పేరొందిన మీనా తన పదవీ కాలంలో అబ్కారీ శాఖలో పలు కీలక సంస్కరణలు తీసుకు వచ్చారు.

అబ్కారీ అంటే ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే విభాగమే అయినప్పటికీ ఉద్యోగుల బాగోగులు, పదోన్నతుల పట్ల ఆయన ప్రత్యేక శ్రద్ద చూపటంతో సంవత్సరాల తరబడి పేరుకు పోయిన సమస్యలు పరిష్కారానికి నోచుకున్నాయి. ఉద్యోగంలో ప్రవేశించినప్పటికీ తదుపరి ఎటువంటి శిక్షణకు నోచుకోని అబ్కారీ కానిస్టేబుళ్లకు శిక్షణ అవకాశం కల్పించి వారిని శారీరకంగా, మానసికంగా వునరుత్తేజితులను చేసారు. రాష్ట్ర విభజన ఫలితంగా అబ్కారీ అకాడమీ తెలంగాణకు తరలిపోగా, శిక్షణ అవకాశాలు లేని నేపధ్యంలో అనంతవురం, తిరుపతి, ఒంగోలులలోని పోలీసు శిక్షణా కళాశాలలతో సమన్వయం చేసుకుని వీరికి శిక్షణ అందించిన విషయాన్ని ఇప్పటికీ ఎక్సైజ్ విభాగంలోని కానిస్టేబుల్స్ గుర్తు చేసుకుంటూ



ఉంటారు. సాధారణంగా ప్రతి ఏకరూప విభాగానికి ఒక కరదీపిక ఉంటుంది. కాని అబ్కారీ శాఖకు అది లేకపోవటంతో దాని రూపకల్పనను సైతం మీనా తలకెత్తుకున్నారు. విభాగ మనుగడకు కరదీపిక ఎంతో కీలకం కాగా, ఎవరి పరిధిలు ఏమిటి, అధికారాలు ఏలా ఉంటాయి వంటి అంశాలతో ఈ నిబంధనావళి రూవుదిదుకునేలా ఆయన స్పష్టమైన కార్యాచరణ ప్రకటించారు. మునుపెన్నడూ లేనివిధంగా గంజాయి తోటలను ధ్వంశం చేయటం కూడా ముఖేష్ కుమార్ మీనా పదవీ కాలంలోనే చోటు చేసుకుంది. గంజాయి తుది దశ ఉత్పత్తిని పట్టుకోవటం పైనే అప్పటి వరకు ప్రభుత్వం శ్రద్ధ వహిస్తూరాగా మొక్క దశలోనే తోటలను నిర్మూలించటంపై దృాఎష్టి సారించారు. ఇలా మీనా చేపట్టిన పలు చర్యలు పరోక్షంగా ప్రభుత్వ అదాయాన్ని పెంపొందించాయి. ఉత్తర్వులు ఉన్నప్పటికీ అమలుకు నోచుకోని నూతన అబ్కారీ డిపోలను ప్రారంభించి వ్యవస్థను పటిష్టపరిచారు. మీనా అబ్కారీ కమీషనర్గా జాయిన్ అయ్యే సమయానికి ఇబ్బందులలో ఉన్న వ్యవస్థను గాడిలో పెట్టారు. ట్రబుల్ ఘూటర్గానే అనాడు మీనాను కమీషనర్గా పంపగా, సాంకేంతికంగానూ కమీషనరేట్ను అభివృాఎద్ది చేసారు. మీనా కమీషనర్గా వ్యవహరించిన కాలంలోనే హెచ్పిసిఎస్ విధానాన్ని పటిష్టంగా అమలు లోకి తీసుకువచ్చి పాలనలో వేగం, వ్యవస్థలో పారదర్శకత పెంచారు. ఇలా వివాద రహితునిగా పేరు గడించటంతో పాటు, అబ్కారీ శాఖ గురించి పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా ముఖేష్ కుమార్ మీనాకు ప్రభుత్వం మరో సారి అవే బాధ్యతలను అప్పగించింది. ఐఎఎస్గా తన పదవీ కాలంలో నెల్లూరు, విశాఖపట్నంలలో అసిస్టెంట్ కలెక్టర్, ఐటిడిఎ పిఓ, కర్నూలు జాయింట్ కలెక్టర్, ప్రకాశం – కర్నూలు కలెక్టర్, భూసంస్కరణల విభాగం ప్రాజెక్టు డైరెక్టర్, సిఎస్కు ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్, విశాఖపట్నం నగర పాలక సంస్థ కమీషనర్, క్రీడాభివృాఎద్ది సంస్థ ఎండి, ఖనిజాభివృాఎద్ది సంస్థ ఎండి, రాష్ట్ర విభజన వంటి అత్యంత కీలక సమయంలో హైదరాబాద్ కలెక్టర్, జిఎడి కార్యదర్శి పదవులలలో మీనా రాణించారు.

ప్రభుత్వం పనితీరుకు గీటురాయి ఈ అవార్డులు : సీఎం చంద్రబాబు




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు, ప్రజా ప్రతినిధులంతా సమష్టిగా పనిచేయడం వల్లే మంచి ఫలితాలతో మన రాష్ట్రానికి 670 అవార్డులు వచ్చాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు కేంద్రం ఇచ్చిన అవార్డులతో శాసన సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఏపీకి ఇన్ని అవార్డులు రావటం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పనితీరుకు గీటురాయి ఈ అవార్డులన్నారు. మనం చేసిన పనికి ఈ అవార్డులు గుర్తింపు అని ఆయన వ్యాఖ్యానించారు. కొత్త రాష్ట్రంలో ఇబ్బందుల నడుమ పనులు ప్రారంభించామని, చిత్తశుద్ధితో పనిచేస్తూ రాష్ట్రాన్ని అభివద్ధిపథంలో నడిపిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ అవార్డులు రావడంతో ప్రభుత్వ ప్రతిష్ఠ మరింతగా పెరిగిందని అభిప్రాయపడ్డారు. బాగా పని చేసేందుకు ఈ అవార్డులు స్ఫూర్తినిస్తాయని సీఎం అన్నారు. ఐదేళ్లలో ఏం సాధించామో ప్రజలకు చెప్పేందుకు ఈ ప్రదర్శన ఉపయోగపడుతుందని చెప్పారు. అసెంబ్లీ ప్రాంగణంలో వివిధ శాఖలు సాధించిన అవార్డులను ప్రభుత్వం గ్యాలరీలో ప్రదర్శనకు ఉంచింది. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ కోడెల, మండలి ఇన్‌ఛార్జ్ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

శాసనమండలి చైర్మన్ పదవికి షరీఫ్ నామినేషన్ దాఖలు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీ శాసనమండలి చైర్మన్ పదవికి ఒకే ఒక్క నామినేషన్ దాఖలైంది. టీడీపీ తరవున ఎమ్మెల్సీ ఎం.ఎ.షరీఫ్ నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం ఉదయం మంత్రులు యనమల రామకృష్ణుడు, నారా లోకేష్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కె.ఎస్.జవహర్ తో పాటు శాసనమండలి చీఫ్ విప్ పయ్యావుల కేశవ్ తో కలిసి నామినేషన్ పత్రాలను అసెంబ్లీ కార్యదర్శి సత్యనారాయణకు షరీఫ్ అందజేశారు. సాయంత్రం వరకూ ఒక్క నామినేషన్ పత్రమే దాఖలైందని, గురువారం ఉదయం 11.30 నిమిషాలకు శాసనమండలి చైర్మన్ ఎన్నిక ఫలితాలు ప్రకటిస్తామని అసెంబ్లీ కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు.

ఏపీ అసెంబ్లీలో 6 బిల్లులు ప్రవేశపెట్టిన ప్రభుత్వం



వెలగపూడి, సూర్య ప్రతినిధి : ఏపీ అసెంబ్లీ సమావేశాలలో బుధవారం 6 బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రైవేటు వర్సిటీల స్థాపన, క్రమబద్ధీ కరణ సవరణ బిల్లు, ప్రపంచ స్థాయి డిజిటల్ విద్యా బోధనకు సంబంధించిన బిల్లులను మంత్రి గంటా శ్రీనివాసరావు, బీసీ ఉప ప్రణాళిక బి ల్లుతో పాటు మరో మూడు బిల్లులను మంత్రి అచ్చెన్నాయుడు సభలో ప్రవేశ పెట్టారు. ఈబీసీలో కావులకు చదువు, ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్‌కు ఉద్దేశించిన బిల్లుతో పాటు ఇతర అగ్రవర్ణాల పేదలకు సంబంధించి మరో బిల్లు, వ్యాట్ సవరణ బిల్లులను మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టారు. మొత్తంపై నాలుగు బిల్లులను మంత్రి అచ్చెన్నాయుడు రెండింటిని మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రవేశపెట్టారు. అనంతరం పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదికను బీజేపీ సభ్యుడు విష్ణుకుమార్‌రాజు సభలో ప్రవేశపెట్టారు.


ఏపీకి ఇచ్చిన విభజన హామీలను నెరవేర్చాలి : టీడీపీ ఎంపీలు



న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : ఏపీకి ఇచ్చిన విభజన హామీలను నెరవేర్చాలంటూ పార్లమెంట్ ఆవరణలో టీడీపీ ఎంపీలు చేస్తున్న ఆందోళన కొనసాగుతోంది. ప్రధాని మోదీ పాలనతో దేశంలో అశాంతి నెలకొందని పలువురు ఎంపీలు అభిప్రాయపడ్డారు. కొన్ని రాష్ట్రాలపై కక్షవూరితంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రత్యేకహోదా, రైల్వేజోన్ సహా రాష్ట్రానికి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలంటూ డిమాండ్గ చేశారు. మోదీ హటావో దేశ్ బచావో అంటూ ఎంపీలు నినాదాలు చేశారు. గుజరాత్‌తో పాటు తన అనుకూల రాష్ట్రాలకే ప్రధాని మోదీ నిధులు కేటాయిస్తున్నారని ఎంపీ మురళీమోహన్ ఆరోపించారు. మోదీ పాలనతో దేశంలో ఏ ఒక్కరూ ఆనందంగా లేరని మరో ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వాలే కేంద్రప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన పరిస్థితిని తీసుకొచ్చారని ఆయన మండిపడ్డారు.

బ్యాలట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తే నష్టమేంటి?

మంత్రి జవహర్



విజయవాడ, సూర్య బ్యూరో : 2019 ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో నిర్వహిస్తే కేంద్రానికి వచ్చే నష్టమేంటని ఏపీ మంత్రి జవహర్ ప్రశ్నించారు. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయొచ్చని గతంలో బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు వుస్తకం రాసిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. చాలా దేశాలు ఈవీఎంలను పక్కనపెట్టేశాయని జవహర్ అన్నారు.

ఓట్ల కోసమే శంకుస్థాపనలు : విష్ణుకుమార్‌రాజు




అమరావతి, సూర్య ప్రతినిధి : కడప స్టీల్ ప్లాంట్‌పై బుధవారం ఏపీ అసెంబ్లీలో టీడీపీ, బీజేపీ మధ్య మాట ల యుద్ధం జరిగింది. స్టీల్ ప్లాంట్ విషయంలో టీడీపీ ప్రభుత్వం కేంద్రంపై బురద జల్లుతోందని బీజేపీ శాస నసభ్యుడు విష్ణుకుమార్ రాజు మండిపడ్డారు. స్టీల్ ప్లాంట్ నిర్మాణ సాధ్యాసాధ్యలపై కేంద్ర ప్రభుత్వం గతంలో అనేకసార్లు వివరాలు అడిగితే రాష్ట్ర ప్రభు త్వం స్పందించలేదని ఆయన గుర్తుచేశారు. ఎన్నికలు దగ్గరు పడుతుండటంతో ఓట్ల కోసమే సీఎం చంద్రబాబు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారని విమర్శించారు. టీడీపీ నేతల వ్యవహారం చూస్తుంటే విశాఖ రైల్వేజోన్ కూడా చంద్రబాబే ప్రకటించుకునేలా ఉన్నారని విష్ణుకుమార్ రాజు ఎద్దేవా చేశారు.

బీసీ హోదాపై కేంద్రానికి నివేదిక పంపినా స్పందన లేదు: కొత్తపల్లి సుబ్బారాయుడు



విజయవాడ, సూర్య బ్యూరో : అగ్రవర్ణాల పేదల్లో 50 శాతం ఉన్న కావులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో ఎలాంటి తప్పులేదని కావు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బీసీ హోదా కాకుండా విద్య, ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామన్నారు. బీసీ హోదా కోసం కేంద్రానికి నివేదిక పంపినా ఎలాంటి స్పందన లేదని విమర్శించారు. గురువారం అసెంబ్లీలో బిల్లుపై చర్చ సందర్భంగా కావులకు ఇంకా ఏంకావాలో ప్రతిపాదిస్తామని ఆయన అన్నారు. బిల్లు విషయంలో న్యాయపరమైన చిక్కులను అధిగమిస్తామని, అవసరమైతే కోర్టులో కెవియట్ కూడా వేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే కావు కార్పొరేషన్‌కు రూ. 4,100 కోట్లు కేటాయించినట్లు కొత్తపల్లి సుబ్బారాయుడు తెలిపారు.



కూచిపూడి నుంచి కార్గిల్ దిశగా...

అడుగులేసిన హైదరాబాదీ



భారత సైన్యం అంటేనే పురుష ఆధిపత్యం అత్యధికం. అలాంటి చోట ఆరు నెలలుగా నెగ్గుకు రావటమే కాదు రిపబ్లిక్ పెరేడ్ దళానికి కమాండ్ చేసే స్థాయికి ఎదగటం అంటే మాటలు కాదు. అందునా పురుష దళానికి కమాండర్‌గా నేతృత్వం వహించిన తొలి మహిళా కమాండర్‌గా చరిత్ర సృష్టించిన భావన దేశ ప్రజలతో ఔరా అనిపించుకుంది. యూనిఫారం ధరించి దేశం పని చేయాలన్న తన కల నెరవేర్చుకున్న ఆమె సైన్యంలో ఉన్నత శిఖరాలు అధిరోహించక ముందు తన కూచిపూడి నృత్యంలో అందర్నీ ఆకట్టుకునేది. నృత్యాన్ని ఎంత తదేక దీక్షగా అభ్యసించిందో సైన్యంలోనూ ప్రత్యేక స్థానం దక్కించుకునేలా కృషి చేస్తోంది 26 ఏళ్ల హైదరాబాదీ లెఫ్టినెంట్ భావనా కస్తూరి.

కశ్మీర్ నుంచి.. కన్యాకుమారి వరకు అని ఏ గొంతు నుంచి ఆమాట వినిపించినా.. ఈ దేశ పౌరుల రోమాలు ఒక్కసారిగా నిలబడతాయి. గుండెలోతుల్లో ఉన్న దేశభక్తి స్ఫూర్తిని రగలించినట్లవుతుంది! కళ్లెదురుగా జాతీయ జెండా రెపరెపలాడుతు,. భరతమాత ముంగిట సాక్షాత్కరించిన అనుభూతి కలిగినట్లవుతుం ది! కార్గిల్ పేరు వింటే.. కాస్త భయం.. కాస్త తడబాటు లకు గురవుతాం. అలాంటి కార్గిల్‌లో ఆర్మీ ఆఫీసర్‌గా. ఓ అమ్మాయిపని చేస్తోందంటే. ఆమె ఎంతటి ధీశాలి అయి ఉండాలి? దేశ సరిహద్దు రక్షణ చర్యల్ని పటిష్టం చేసే క్రమంలో ఆమె ఎంతటి ధైర్యసాహసాలు ప్రదర్శించాలి? ఎంతటి దేశభకు్తరాలు కావాలన్న ప్రశ్నలు ఉదయించక మానదు. అతిసాధా రణ అమ్మాయి ఇప్పుడు. భారత్-పాక్ సరిహద్దు ల్లోని కార్గిల్లో ఆర్మీ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ ఆర్మీ లెఫ్టినెంట్ ఆఫ్ కార్గిల్‌గా వ్యవహరిస్తున్నారు భావన కస్తూరి. అమె గురించి వివరాలలోకి వెళితే...

పురుషదళానికి కమాండర్‌గా

భారత ఆర్మీలోని పురుషదళానికి నేతృత్వం వహించిన తొలి మహిళా కమాండర్‌గా భావన కస్తూరి చరిత్ర సృష్టించింది. జనవరి 26న దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ పరేడ్‌లో భావన కస్తూరి నేతృత్వంలోని పురుషదళం ప్రదర్శన ఇచ్చింది. సైనికదళాల సైన్యాధిపతి ముందు 144మంది జవాన్లు ఆదళంలో ఉన్నారు. ప్రస్తుతం ఆర్మీలో లాగిస్టిక్ నిర్వహణ బాధ్యతలు నిర్వర్తిస్తున్న భావన కస్తూరి . హైదరాబాద్ కు చెందిన అమ్మాయి. భారత సైన్యంలో చేరి చురుగ్గా అన్ని విష యాలను నేర్చుకుంటూ అంచెలంచెలుగా ఎదిగింది. నిజానికి ఓ దళానికి నేతృత్వం వహించడం అయితే భావనకు ఇది మొదటిసారి కాదు. తొమ్మిదేళ్ల క్రితం నేషనల్ కెడెట్ కార్ప్స్ టీమ్‌లో భాగంగా రిపబ్లిక్ వేడుకల్లో పాల్గొన్నారు..

కూచిపూడి నృత్యంలో

డిగ్రీ కంటే ముందు ఆర్మీతో ఎలాంటి అనుబంధం లేని ఆమె నిత్యం కూచిపూడి నృత్యం, సంగీతం నేర్చుకున్నారు. నిత్యం దానిని ప్రాక్టీస్ చేయడం.. పలు చోట్ల అభిరుచి మేరకు ప్రదర్శనలు ఇవ్వటం, ఆటలు ఆడటం , పాటలు వినడం.. ఇలా సరదాగా సాగిపోతున్న జీవితంలో పిల్లలకు సం గీత శిక్షణఇచ్చే టీచం కొన్నాళ్లు పనిచేసిందామె. తల్లి శశిరేఖ కార్మిక న్యాయస్థానం లో స్టెనోగ్రాఫర్‌గా



పనిచేస్తునే భావన ఆలనా పాలనా చూసుకునే సాధారణ మహిళ. ఆమె భావన లోని భావాలను ఓ స్నేహితురాలిగా పంచుకుం టారామె.

మైక్రో బయాలజీ డిగ్రీ అయ్యాక ఎమ్మెస్సీ చేసి, పీహెచ్‌డి చేద్దామనుకున్న భావన డిగ్రీలోనే ఎన్‌సిసీలో మహిళా గ్రూప్‌చేరింది. అక్కడ శిక్షణ, క్రమశిక్షణతో మిలటరీ అంటే ఆసక్తి ఏర్పడింది ఆమెకు. ఎన్‌సిసీ కార్యక్రమా ల్లో భాగంగా గణతంత్ర వేడుకలకు రాజ్‌పథ్ వెళ్లిన సమయంలో కొందరు కమాండర్లు ఇచ్చిన సూచనలతో స్ఫూర్తి పొందింది. రిపబ్లిక్ డే పరేడ్‌కు వచ్చే సోల్జర్స్ చేసే కవాతు, . గౌరవవందనం చూస్తే, అంతటి గౌరవం వేరే ఎవ్వరికీ దక్కకపోవచ్చునిపించడంతో దేశానికి సేవ చేయడంలో దక్కే గౌరవమేంటో ఈమెకి తెలిసింది. అలా.. డిగ్రీ పూర్తి కావస్తున్న క్రమంలోఆర్మీలో చేరేందుకు మరింత ఆసక్తి చూపింది భావన.

తల్లిదండ్రుల ప్రోత్సాహం

ఆర్మీలో చేరి ఈదేశానికి సేవలందించాలన్న తపనని తన తల్లిదండ్రులతో పంచుకుంది భావన. వాళ్లు తొలుత ఆశ్చర్యపోయినా ఆపై ప్రోత్సహించారు. ముందు చదువు పూర్తి చేయమని సలహా ఇవ్వటంతో ఉస్మానియా యూనివర్సిటీలో మైక్రోబయాలజీ పూర్తి చేసి, అనంతరం సైన్యంలో చేరేందుకు నిర్ణయించుకుంది. ఓ వైపు విద్యాభ్యసం చేస్తూనే ఆర్మీలో చేరేందుకు శిక్షణ వైపు దృష్టి సారించింది. మూడు సార్లు ప్రయత్నించి. మెరిట్ కోల్పోయినా నిరుత్సాహపడిపోలేదామె. రెట్టింపు ఆత్మవిశ్వాసంతో తన చదువుకుంటూనే ప్రయత్నించి నాలుగో ప్రయత్నంలో ఎంపికయింది. ఫ్రెండ్స్.. మా వాళ్లంతా నువ్వు ఆర్మీ ఏంటి? అనేవాళ్లు. ఇప్పుడు గొప్పగా చెబుతోంటే చాలా సంతోషంగా ఉంటోంది అంటు న్నారు భావన.

ఇది శుభ పరిణామం

2015 అక్టోబర్‌లో ట్రెనింగ్ అకాడమీలో జాయిన్ అయిన భావన ఇరవై మూడేళ్ల తర్వాత రిపబ్లిక్డే పరేడ్‌లో పాల్గొనేందుకు ఆర్మీ సర్వీసెస్ కార్ప్స్ కాంటింజెంటే సిద్ధమైంది. నిజానికి ఈ ఆర్మీ గ్రూప్‌ని లీడ్ చేయడానికి మగవాళ్లు చాలా కష్టపడ్తారు. కనీసం యేడాది పాటు ప్రాక్టీస్ చేసినా ఒక్కో సారి ఏం జరగబోతోందో అన్న ఆందోళనా ఉంటుంది. ఈ విషయమై ఆమెని అడిగి తే... అవును కష్టమైనదే... మాది బెంగళూరు సెంటర్. నా రెజిమెంటల్ నుంచి వచ్చి దాదాపు ఆరునెలల పాటు ప్రాక్టీస్ చేసా, నాతో పాటు ఇంకో ఇద్దరు పురుష అధికారులు కాంటిజెంట్ కమాండర్స్‌గా ప్రాక్టీస్ చేసారు. కానీ ఆర్మీ కాంటిజెంట్‌కు సారథ్యం వహించే అవకాశం మహిళా అధికారికి వచ్చింది అంటే ఆర్మీలో మహిళల పట్ల ఆమోదనీయత వచ్చినట్లే. ఇది శుభ పరిణామం అన్నారు భావనా కస్తూరి

భర్త ఆర్మీలోనే డాక్టర్

భావనా భర్త ఆర్మీలోనే డాక్టర్‌గా సేవలందించడం విశేషం. ఆర్మీలోకి చేరే తన ప్రయాణంలోని ప్రతి అడుగుకీ వారు సాక్షీభూతమన్నారు. తన స్కూల్ మేట్స్, కాలేజీ సహచరులు తాను సైన్యంలో చేరడాన్ని ఎంతో ఆసక్తిగా చూస్తారని, అక్కడ ఎలా ఉంటుంది? యూనీఫార్మ్ వేసుకుంటావా? వంటి ప్రశ్నలు వేస్తుంటారని భావనా చెప్పారు. తన కుటుంబం ఇప్పుడు తననుచూసి ఎంతో గర్వ పడుతోందన్నారు భావన.

ఆర్మీలో అమ్మాయిలకు అవకాశాలు

ఆర్మీలో అమ్మాయిలకు మంచి అవకాశా లున్నాయని భావనా కస్తూరి చెప్పారు. మనలో చాలామందికి ఓ ఆలోచన ఉంటుంది. పిల్లల్ని మంచిగా బాగా చదివించాలి. పెండ్లి చేసేయాలి. మన కళ్ల ముందు కనిపించాలి అనుకుంటారు. ఇది తప్పుకాదు రోజు లు మారుతున్నాయి కదా? ఇప్పుడు అమ్మాయిలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారు. తల్లిదండ్రులు తమ బిడ్డల జీవితాలు ఎలా తీర్చిదిద్దుకునేలా పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వాలి. దేశ రక్షణలో భాగస్వామ్యం అయ్యేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులే తీసుకోవాలి.

అనుక్షణం ఉద్వేగం

ఆర్మీలో ప్రతి రోజు, ప్రతి క్షణం ఎంతో ఉత్తేజభరి తంగా ఉంటుందన్నారు భావన కస్తూరి. యూనీఫాం వేసుకొంటే ఎంతో గౌరవంగా ఉంటుందని, దాంతో పాటు బాధ్యతలు కూడా అంతే గొప్పగా ఉంటాయన్నారు. మాకు వేరే జీవితం ఉండదు. సైన్యం అంటే తన కన్నా దేశానికి సేవ చేయడమే ముఖ్యంగా భావిస్తారు. సైన్యంలో పని చేస్తుంటే ఎన్నో అద్భుతైన విషయాలు ఎదురవుతుంటాయి. భారత సైన్యం గురించి వర్ణించాలంటే మాటలు సరిపోవుఅంటారు ఉద్వేగ పూరితంగా లెఫ్టినెంట్ భావనా కస్తూరి.

గుండె తరుక్కు పోతోంది

ఇండియన్ ఆర్మీలో వార్ మెమోరియల్ చూస్తే చాలా బాధగా ఉంటుందని చెప్పారు భావన. ఈ దేశ రక్షణ కోసం కుటుంబాలను విదిలి సరిహద్దులలో ఆవాసాలు ఏర్పాటు చేసుకు న్న జవాన్ వాతావరణం, శత్రుసైన్యం ఇలా అనేక పరిస్థితు లతో పోరాటం చేయాల్సిందే. అనూహ్యంగా . ఆ సోల్జర్స్‌కు ఏదైనా జరిగితే అతనిపై ఆధారపడి ఉన్న కుటుంబసభ్యులు పరిస్థితి కళ్లారా చూస్తున్నప్పుడు కళ్ల చమరుస్తాయి. ఆర్మీలో ఉంచే వార్ మెమోరియల్ దగ్గరకు వచ్చే చిన్నపిల్ల లు.. పెద్దలు వచ్చి నివాళులర్పిస్తుంటే గుండె తరుక్కుపోతుంది. అయినా ఈ దేశం కోసం వారు చేసిన ప్రాణ త్యాగా లు గర్వపడేలా చేస్తాయి అని భావన చెప్పారు. వారిని చూస్తే నా మనసులో ఎన్నో భావాలు ఏర్పాడ తాయ న్నారామె.

ఇప్పుడు నేను సాహేబ్‌ని

రిపబ్లిక్ పేరెడ్‌లో పాల్గొనే ఓ పురుష బృందానికి ఓ మహిళా అధికారి సారథ్యం వహించడం ఆర్మీ చరిత్రలోనే ప్రప్రథమం ఆ ఆఫీసర్ నేనే కావటం ఎంత ఆనందంగా ఉందో చెప్పలేనంటారు లెఫ్టినెంట్ భావనా కస్తూరి. ఆర్మీ సర్వీస్ కార్ప్స్‌కు ఇంత కాలం పురుష దళపతే రిపబ్లిక్ పెరేడ్‌లో కమాండర్‌గా ఉండడం రివాజుగా వస్తోంది. ఈ బాధ్యత తన భుజస్కందాలపై పడటం కించత్ గర్వంగా ఫీలయ్యాను అయితే తక్కువ సమయంలోనే దానిని నిల బెట్టుకునేందుకు చేసిన ప్రయత్నం ఫలించిందంటారు. ఇప్పుడు తన పురుష దళంలోని వారంతాఅందిస్తున్న ప్రోత్సాహం అంతా ఇంతా కాదు, తనను చూసి వారెంతో గర్వపడు తుండటం చూస్తే మనసు ఉప్పొంగిపోతూ ఉంటుంది అని కస్తూరి సంతోషంగా చెప్పారు. ఇప్పుడు జవాన్లంతా భావనా సాహిబ్ అని పిలవడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారామె.

నేను ఇది చెయ్యగలను అని ముందుకెళితే ఏదైనా సాధ్యం. ఉన్నత శిఖరాలు అధిరోహించి అరుదైన రికార్డులు సాధించొచ్చని అయితే తన లక్ష్యం ఏంటి? అని అమ్మాయిలు నిర్ధారించుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలియజెప్పే లెఫ్టనెంట్ భావన కస్తూరి ఎందరో మహిళలకు స్ఫూర్తి అనటంతో సందేహం లేదు.

– సత్య గోపాల్, హైదరాబాద్



కఠోర శిక్షణ

బయటి వాతావరణానికి.. ట్రెయినింగ్ వాతావరణానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. అక్కడ అమ్మాయిలు.. అబ్బాయిలూ అని తేడా ఉండదు. భావన ట్రైయినింగ్ పొందిన బ్యాచ్‌లో మొత్తం 250 మంది కాగా వారిలో అమ్మాయిలు 30 మంది మాత్రమే. కనీసం 50 కిలోమీ టర్లు పరుగెత్తే మగ జవాన్లకు ధీటుగా రన్నింగ్ చేయాల్సి వచ్చేది మహిళా జవాన్లు. కానీ అలవాటు లేని పని కావటంతో భావనతో సహా అనేక మంది మహిళా జవాన్లు కుప్పకూలి పోయిన సందర్భం అనేకం ఉన్నాయి. కానీ గెలవాలన్న పట్టుదల వారికి భరోసా ఇచ్చేది. భావన సైతం అలసటను సైతం మరచిపోయి రోప్.. వుషిం గ్స్.. ఫైరింగ్ అన్నింట్లో మెరిట్ సాధించడంతో పాటు అకాడమీలోనే టాపర్‌గా నిలవటం గమనార్హం. ట్రెయినింగ్ పూర్తి చేసిన ఆమెను కార్గిల్లో ఆర్మీ ఆఫీసర్గా పోస్టింగ్ ఇవ్వటంతో ఉద్వేగభరితమైంది ఆమె. కార్గిల్లో పోస్టింగ్ అనగానే. అమ్మో కార్గిలా ? అని మొదట అనుకున్నా, అక్కడ పనిచేసిన మేజర్ పద్మపాణి ఆచార్య గుర్తు తెచ్చుకుని దేశభక్తితో ముందుకు సాగింది. ఎక్కడ జాతీయజెండా కనిపించినా పులకించిపోయే తన మనసు కార్గిల్లో దేశమాతకు సేవ చేసేలా మరింత ప్రోత్సహించింది. అదే తనని విజయవంతంగా నడిపిస్తోందని మీడియాతో చెప్పారు భావన.

తెలుగు అక్షర కూలీ

వేటూరి ప్రభాకర శాస్త్రి

నేడు జయంతి




నూనూగు మీసాల నాడే సపాదిచుకున్న శతావధాని వేటూరి ప్రభాకరశాస్త్రి అనే గొప్ప పేరును త్యాగం చేసి, పరిశోధనా రంగ ం వైపు సాగిపోవాలనే నిర్ణయం తీసుకున్నారు. వాస్తవాలను వెల్లడించటమే సాహిత్యానికి పరమావధి అయితే, పరిశోధనే అందుకు సరయిన మార్గంగా ఆయన భావించారు. సాహిత్య ఏ ఒక్కరికో కాదు, అన్నివర్గాలవారికి అనుభవింప దగినదిగా ఉడాలన్నారు. భాష అడవి వటిది- కవిత ఉద్యానవన వంటిది. ఉద్యాన పెం వు సొంవులకు అరణ్య పరిశోధన అవసరమైనట్టే సుకవితకి భాషా పరిశోధన అవసరం అనేది ఆయన నిశ్చితాబిప్రాయం. జనులలో ఎన్ని అంతరములున్నవో భాషా రీతులకు నన్ని అంతరము లున్నవి. భూములకు వలె బాషలకును సర్వే జరగవలెను అంటారా యన! వారి లక్ష్యానికి మద్రాసు ప్రాచ్యలిఖిత భాడాగాంరలో కొలువు తోడ్పడరిది. అక్కడ తెలుగు క్యాటలాగులు వ్రాసే ఉద్యోగి సెలవు పెడితే, ఆ స్థానంలో వేటూరివారు తాత్కాలిక ఉద్యోగిగా నియమితులయ్యారట. మానవల్లి రామకృష్ణ కవి ఆయనలో పరిశోధకుణ్ణి తట్టి లేపారు. మాన వల్లి వారు పూర్వకాలవు సకలన గ్రథమైన ప్రబథ మణిభూషణాన్ని బైటపెట్టగా ప్రభాకర శాస్త్రిగారు దాని విలువను తెలిసినవారై, చాటు పద్యం మణిమంజరి రెడు భాగాలను, ప్రబంధ రత్నావళిని వలవేసి బైటికి లాగేరు. రామకృష్ణకవి క్రీడాభిరామాన్ని తెలుగువారికి అందజేయగా, శాస్త్రిగారు ఆ వుస్తకాన్నే ముచ్చట లొలికే పండిత కూర్పును, చక్కని పీఠికతో విందు జేసేరు... మానవల్లి వారి దోవ ప్రభాకర శాస్త్రిగారికి ఘంటాపథ మయింది.

కృష్ణా జిల్లా, మోపిదేవి మండలములో కృష్ణా నది తీరములోని పెదకళ్ళేపల్లిలో వైద్యుడైన వేటూరి సుందరశాస్త్రి, శేషమ్మలకు మూడవ సంతానముగా 1888, ఫిబ్రవరి 7న జన్మించిన శాస్త్రిగారు తండ్రి వద్ద, మద్దూరి రామావధాని వద్ద సంస్కృతాంధ్రములను నేర్చుకొన్నారు. ఉపనయనమైన తర్వాత శాస్త్రాలు అభ్యసించడానికి చల్లపల్లిలోని అద్దేపల్లి సోమనాథశాస్త్రి వద్ద చేరారు. చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి బందరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారని తెలిసి కొందరు సహాధ్యాయులతో కలిసి అక్కడ చేరాడు. ఈ కాలములో చెళ్ళపిళ్ళ వారి వినోదగోష్ఠిలో విని చాలా నేర్చు కున్నదేనని పభాకరశాస్త్రి చెప్పుకున్నారు. 19వ యేట మద్రాసు చేరి వెస్లీ మిషన్ హైస్కూలులో తెలుగులో తనకు తెలిసినదంతా చెప్పి, తెలుగు పండితునిగా రెండేళ్ళు పనిచేశాడు. ఆ సమయములో మద్రాసు ప్రాచ్యలిఖిత వుస్తక శాలకు వెళ్ళి అక్కడి గ్రంథాలను చదువుతుండేవాడు.

వేటూరి ప్రభాకరశాస్త్రి, తెలుగు కవి, భాష పరిశోధకుడు, చరిత్రకారుడు, రచయిత, విమర్శకుడు, రేడియో నాటక రచయిత మరియు తెలుగు, సంస్కృత పండితుడుగానే కాదు చరిత్రలో లభ్యమౌతున్న మొట్టమొదటి తెలుగు పదము నాగబు అని కనుగొన్నది ఈయనే. సాహిత్య చరిత్ర ఆ జాతి మనోవికాస వైభవానికి చిహ్నంగా నిలచిన ఆయన ప్రపంచ సాహితీ చరిత్రకు ప్రకాశము వంటి వారు. తెలుగులో అనేక కావ్యములు రచించడంతో పాటు అనువాదాలు, వివరణా గ్రంథాలు రచించాడు. ఈయన ప్రాచ్య లిఖిత వుస్తకాలయములో అనేక తెలుగు గ్రంథాలను చారిత్ర కాధా రములతో సవివరముగా పరిష్కరించి ప్రకటించాడు. అందుకే ఆయన అసాధారణ మేధావి మాత్రమే కాదు..తెలుగు భాషా, చారిత్రక సాహిత్య నిర్మాణానికి అక్షరాలు మోసిన కూలీ! ఆయన వట్టి రచయిత కాదు.. విమర్శనావ్యాస రచనకు ఆద్యుడు.

పన్నెండో ఏటే పరభాషలో కవితా సుమాలు వెదజల్లిన అనన్యుడు. కందుకూరు వీరేశలింగం గారు ఆంధ్ర కవుల చరిత్ర ప్రథమ భాగాన్ని సంస్కరణ చేసేటప్పుడు శాస్త్రిగారే ఏ ఏ విషయాలు ఎలా ఉండాలో సూచనలు, సంస్కరణ విధానాలు, పద్యాలురాసి పెద్దకట్ట సమాచారాన్ని పంపారట! సోమన శివ తత్త్వసార గ్రంథాన్ని కొమర్రాజు వారికి పరిష్కరించి ఇవ్వగా ఆయన 1922లో ఆధ్ర సాహిత్య పరిషత్తు పక్షాన ప్రచు రించారు. అన్నమయ్య ఉనికిని లోకానికి చాటి చెప్పింది కూడా ప్రభాకరులే! కనీస ఐదు శతాబ్దాలపాటు మరు గున పడిపోయి, ఆ పదకవితా పితామహుని గురిచి ఏమీ తెలియని పరిస్థితుల్లో 1948లో అన్నమయ్య జీవితం గురించి, ఆయన రచనల గురించీ ఎన్నో విశేషాలను శాస్త్రిగారు వెలుగులోకి తెచ్చారు. తాళ్ళపాక చిన్నన్న వ్రాసిన అన్నమాచార్య చరిత్రను పరిష్కరించి ప్రచురించారు. అన్నమాచార్య ఉత్సవాలకు శ్రీకారం చుట్టి, ఆయన వ్రాసిన పదాలకు ప్రాచుర్య కల్పిచారు. సి.పి. బ్రౌను గురించి, తొలి తెలుగు కవయిత్రి తిమ్మక్కను గురించీ ఈ తరానికి తెలియజేసింది ప్రభాకర శాస్త్రిగారే! తిరు మల కొండపైన ఒక వురావస్తు ప్రదర్శన శాల ఏర్పాటు కోసం అడవులు, వాగులూ, వంకలూ అన్నీ తిరిగి ఎన్నో అవురూప శిల్ప సపదను సేకరించి తెచ్చి భద్రపరచారు. 1914లో తంజావూరి ఆంధ్రరాజుల చరిత్రను ప్రకటించారు. బాసుని సంస్కృత నాటకాలు కొత్తగా వెలుగులోకి వచ్చిన ఆ కాలంలో ప్రభాకర శాస్త్రిగారు ప్రతిమా నాటక, కర్ణ భార, మధ్యమ వ్యాయోగం మొదలైన వాటిని తెలుగు జేసి ప్రకటించారు. 1913లో కనకాభిషేక అనే చిన్న వుస్తకం ద్వారా శ్రీనాథ మహాకవి జీవితా న్ని తెలియచెప్పారు. ఆ తరువాత 1923లో శృంగార శ్రీనాథ అనే మరో ప్రామాణిక రచన చేశారు. వెంకటేశ్వర వచనములు, శృగారామరుకము, సుభద్రాకళ్యాణం గ్రంథాలను ప్రకటిచారు. 1914లో చాటుపద్యమణి మంజరిలో నవరత్నములు అన్న శీర్షిక క్రింద గుడభూపాలు నరసిరహ మడలేంద్ర! అన్న మకుటంతో ఉన్న పద్నాలుగు పద్యాలను ప్రచురించారు. ఆధ్ర భాష వుట్టుకయే గానాత్మక అని ప్రకటిచిన ఒక గొప్ప భాషా శాస్త్రవేత్త ఆయన. నేటి నవ్య సాహిత్య విశారదుల నవ నవో రీ భణములన్నీ, నాకు పరమానద ప్రదములే! మన పరిపూర్ణత రేపటి రోజుల్లో ఉన్నదిగానీ, నిన్నటి రోజుల్లో లేదు అని పలికిన పరిశోధనా పితామహుడాయన.



తెలుగు భారతీ సంతానములో చిరస్మరణీయులు, తెలుగువారికి ప్రాతఃస్మరణీయులు అనటంలో సందేహం లేదు.

సేకరణ : శ్రీవల్లి తన్మయి, హైదరాబాద్

cinema@suryaa.com
సూర్య సినిమా

సాంగ్స్ కోసం శ్రద్ధగా





యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తోన్న ప్రెస్టీజియస్ చిత్రం సాహో. సుజీత్ దర్శకత్వంలో యు.వి క్రియేషన్స్ పతాకంపై హిట్ చిత్రాల నిర్మాతలు వంశీ, ప్రమోద్ నిర్మిస్తోన్న ఈ చిత్రం క్లైమాక్స్ చిత్రీకరణ రామోజీ ఫిలిం సిటీలో వేసిన భారీ సెట్‌లో జరుగుతోంది. ఈ నెల 15వరకు షెడ్యూల్ జరపనున్నారు. దీని తర్వాత పాటలను చిత్రీకరిస్తారు. టాప్ టెక్నీషియన్స్ అందరూ ఈ చిత్రానికి పనిచేస్తున్నారు. అత్యున్నత సాంకేతిక విలువలతో, హైటెక్నికల్ వేల్యూస్‌తో హాలీవుడ్ స్థాయికి దీటుగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రభాస్ పుట్టిన రోజు కానుకగా విడుదలైన టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి సాహో చిత్రాన్ని ఆగస్టు 15న రిలీజ్ చేయనున్నారు!!

పూరి పోరడి తదుపరి చిత్రం ఎవరితో?



తొలి చిత్రం మెహబూబా నిరాశపరిచిన నేపథ్యంలో తన తనయుడి తదుపరి చిత్రం గురించి పూరి జగన్నాథ్ ఆచితూచి అడుగేస్తున్నారు. పూరి ఆకాష్‌తో సినిమాలు తీసేందుకు పలువురు దర్శకులు, నిర్మాతలు ఆసక్తి చూపుతున్నా.. పూరి మాత్రం వేచి చూసే ధోరణిలో ఉన్నారు. పూరి ప్రస్తుతం రామ్‌తో ఇస్మార్ట్ శంకర్ తీస్తున్నారు. దర్శకుడిగా తనకు కూడా ఇది ప్రతిష్టాత్మకం కావడం, ఈ చిత్రానికి నిర్మాత కూడా తనే కావడం వంటి కారణాల వల్ల ఇస్మార్ట్ శంకర్‌పై పూరి పూర్తి స్థాయిలో దృష్టి పెడుతున్నారు. ఈ చిత్రం షూటింగ్ పూర్తయి, పోస్ట్ ప్రొడక్షన్ స్టార్టయ్యాక కానీ, పూరి తన పోరడి రెండో చిత్రం గురించి ఆలోచించే అవకాశం లేదని పూరి సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి!!

పాదయాత్రతో ప్రజానేతగా




మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి ప్రధాన పాత్రలో 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మహి.వి రాఘవ్ దర్శకత్వంలో విజయ్ చిల్లా, శశి దేవరెడ్డి సంయుక్తంగా నిర్మించిన చిత్రం యాత్ర. దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి జీవితంలో జరిగిన పాదయాత్ర ఘట్టాన్ని ఇతివృత్తంగా తీసుకొని రూపొందించిన యాత్ర చిత్రం ఫిబ్రవరి 8న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ప్రెస్ మీట్‌ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రంలో దిల్ రాజు, దర్శకుడు మహి.వి రాఘవ్, చిత్ర నిర్మాత విజయ్ చిల్లా పాల్గొన్నారు.

దిల్ రాజు మాట్లాడుతూ.. యాత్ర సినిమాని మా సంస్థ ద్వారా నైజాం, వైజాగ్ ఏరియాల్లో విడుదల చేస్తున్నాం. వై.యస్ రాజశేఖర్ రెడ్డి గారి పాదయాత్ర ఎంత సెన్సషనల్ అయ్యిందో అందరికీ తెల్సు. ఆ ఐడియాతో ఆ పాదయాత్రలో వున్న మూమెంట్స్‌ని, ఎమోషన్‌ని క్యారీ చేస్తూ మహి ఈ సినిమా తీశాడు. టీజర్, ట్రైలర్ చూశాక ఎక్సయిట్‌మెంట్ కలిగింది.. అన్నారు!!

కొత్తా ట్రెండండీ బాబు!

ఫెయిలైన సినిమాలపై హీరోలు సారీలు చెప్పడం ఇప్పుడు సరికొత్త ట్రెండ్‌గా మారింది!!











లెటర్ రాయలేదు కానీ.. భాయ్ సినిమా గురించి నాగార్జున అక్కినేని బహిరంగంగానే విచారం వ్యక్తం చేశారు. తన కెరీర్‌లో అదొక కళాఖండమని ప్రకటించారు. మొన్న రామ్‌గోపాల్‌వర్మ ఆఫీసర్ విషయంలోనూ పబ్లిక్‌గా చెప్పకపోయినా.. తన సన్నిహితుల వద్ద ఆయన అలాంటి వ్యాఖ్యలే చేశారు.

అలాగే నాగచైతన్య కూడా శైలజారెడ్డి సినిమా గురించి చెప్పాడు. క్రిటిక్స్‌తోపాటు.. ఆడియన్స్‌ని కూడా శైలజారెడ్డి ఆశించిన స్థాయిలో అలరించలేదని మీడియా సాక్షిగా అంగీకరించాడు అక్కినేని నాగచైతన్య.


ఇక కెరీర్ బిగినింగ్ నుంచి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నాడు తాజా సంచలనం విజయ్ దేవరకొండ. ద్వారక, ఏ మంత్రమేశావే, నోటా సినిమాలపై దేవరకొండ కూడా ఇలాంటి కామెంట్లే చేశాడు.

బాలీవుడ్‌లో అమీర్‌ఖాన్ కూడా తన తాజా చిత్రం థగ్స్ ఆఫ్ హిందుస్థాన్ నిరాశకు గురి చేయడంపై ఒక లేఖ రాశాడు. తన మీద ఎంతో నమ్మకంతో ఆ చిత్రానికి వచ్చి, అసహనానికి గురైనవారందరికీ క్షమాపణలు చెప్పాడు.

ఇప్పుడు తాజాగా మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ కూడా ఇదే పని చేశాడు. తను నటించిన వినయ విధేయ రామ అంచనాలను అందుకోలేకపోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశాడు. ఇకపై తన సినిమాల విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటానని హామీ ఇచ్చాడు.

ఇలా కొత్తగా మొదలైన ఈ ట్రెండ్ ఇంకెన్ని కొత్త పుంతలు తొక్కుతుందో వేచి చూడాల్సిందే!!

3 రోజుల్లో 33 మిలియన్ల వ్యూస్



రామ్ కథానాయకుడిగా నటించిన ఉన్నది ఒకటే జిందగీ హిందీ డబ్బింగ్ వెర్షన్ నెం.1 దిల్ వాలా యూ ట్యూబ్‌లో విడుదలైన మూడు రోజుల్లోనే 33 మిలియన్ల వ్యూస్ సాధించి రికార్డు క్రియేట్ చేసింది. ఇంతకు పూర్వం హిందీలో విడుదలైన ఏ తెలుగు సినిమాకు కూడా మూడు రోజుల్లో ఇన్ని వ్యూస్ రాకపోవడం గమనార్హం. దీన్ని బట్టి హీరో రామ్ పోతినేనికి బాలీవుడ్ జనాల్లో ఉన్న క్రేజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు.

కిశోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఉన్నది ఒకటే జిందగీ.. స్నేహం విలువను చెప్పే అందమైన ప్రేమ కథా చిత్రం. కోరుకున్న అమ్మాయిని స్నేహితుడు ప్రేమిస్తున్నాడని తెలిసి.. వదులుకున్న అబ్బాయి కథ. స్నేహితులుగా రామ్, శ్రీ విష్ణు నటించారు. ఫ్రెడ్స్ గ్యాంగ్‌లో ప్రియదర్శి, కిరీటి దామరాజు అల్లరి మాటలు నవ్వులు పంచాయి.

స్రవంతి సినిమాటిక్స్ పతాకంపై స్రవంతి రవికిశోర్, కృష్ణ చైతన్య సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది. అనుపమ పరమేశ్వరన్, లావణ్య త్రిపాఠి నాయికలుగా నటించారు. రామ్, అనుపమ, శ్రీవిష్ణు ,లావణ్య నటన, స్నేహం విలువ చెప్పిన కథ, కథనం, దేవిశ్రీ ప్రసాద్ సమకూర్చిన బాణీలు, నేపథ్య సంగీతం సినిమాకు హైలైట్ అయ్యాయి.

ఈ చిత్రాన్ని హిందీలో గోల్డ్ మైన్స్ టెలీ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై మనీష్ షా విడుదల చేశారు. యూట్యూబ్‌లో పెట్టిన మూడు రోజుల్లోనే 33 మిలియన్ల వ్యూస్ సాధించడం పట్ల హిందీ అనువాద హక్కులు తీసుకున్న గోల్డ్ మైన్స్ టెలీ ఫిల్మ్స్ మనీష్ షా ఆనందం వ్యక్తం చేశారు!!

చూపరా రోషం



శ్రీవిష్ణు హీరోగా నటిస్తున్న తిప్పరా మీసం సినిమా ఫస్ట్ లుక్ విడుదలైంది. శ్రీవిష్ణు లుక్ చాలా కొత్తగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. పగిలిన అద్దాలు అతని క్యారెక్టరైజేషన్ చూపిస్తున్నాయి. అసుర సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న దర్శకుడు కృష్ణ విజయ్.ఎల్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. హీరో శ్రీ విష్ణుతో ఆయనకు ఇదే తొలి సినిమా. యాక్షన్ డ్రామాగా తిప్పరా మీసం తెరకెక్కుతుంది. నిక్కి తంబోలీ, రోహిణి ఇందులో హీరోయిన్లుగా నటిస్తున్నారు. అచ్యుత్ రామారావు, బెనర్జీ, రవిప్రకాష్, రవి వర్మ, నవీన్ నేని, ప్రవీణ్, నేహా దేశ్ పాండే తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. సురేష్ బొబ్బిలి ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా.. సిధ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. తిప్పరా మీసం షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌లో బిజీగా ఉంది. రిజ్వాన్ ఎంటర్టైన్మెంట్స్, శ్రీ ఓం సినిమా బ్యానర్స్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. వేసవిలో సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు దర్శక నిర్మాతలు!!

సుందరి విత్ సువర్ణసుందరి



జయప్రద, పూర్ణ, సాక్షి చౌదరి ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'సువర్ణసుందరి'. ఈ సినిమాను సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా దర్శకుడు సూర్య ఎమ్.ఎస్.ఎన్ తెరమీదకు తీసుకు వస్తున్నారు. ఎస్.టీమ్ పిక్చర్స్ పతాకంపై ఎమ్.ఎల్. లక్ష్మి నిర్మిస్తున్న ఈ చిత్రం అతి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రముఖ దర్శకులు బి.గోపాల్ థియేట్రికల్ ట్రైలర్‌ను ఆవిష్కరించారు.

హీరోయిన్ సాక్షి చౌదరి మాట్లాడుతూ.. చాలా అద్భుతమైన చిత్రం. మంచి పాటలు. ఫైట్స్ చాలా బాగా వచ్చాయి.. అన్నారు.

హీరో ఇంద్ర మాట్లాడుతూ... నాపైన నమ్మకం ఉంచి నాకు మంచి పాత్రను ఇచ్చినందుకు సూర్యకు జీవితాంతం రుణపడి ఉంటాను.. అన్నారు.

పూర్ణ మాట్లాడుతూ.. ఒక మనిషికి సహనం అంటే అది సూర్య గారినుంచే నేర్చుకోవాలి. ప్రతి ఒక్కరికీ చాలా ఓర్పుగా తమ తమ పాత్రల గురించి చాలా చక్కగా వివరించి ఆయనకు ఏమి కావాలో ఆ అవుట్ పుట్ తెప్పించుకున్నారు.. అన్నారు.

హీరో రామ్ మాట్లాడుతూ.. నాకు ఈ చిత్రంలో అవకాశం రావడానికి కారణం సాయి కార్తిక్. ఇది నా మొదటి చిత్రం. నా ఫస్ట్ సినిమా పూర్ణలాంటి ఎక్స్‌పీరియన్స్ హీరోయిన్‌తో చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను.. అన్నారు.

డైరెక్టర్ సూర్య మాట్లాడుతూ..

ఈ చిత్రంలో వీఎఫెక్స్ విజువల్స్ ఉండడం వల్ల లేట్ అయింది. వీఎఫ్ఎక్స్ కోసం కనీసం ఏడాదిపాటు వర్క్ జరిగింది.. అన్నారు.

ఈ కార్యక్రమంలో తమ్మారెడ్డి భరద్వాజ, విజయేంద్రప్రసాద్, డైరెక్టర్ సాగర్, స్టంట్ మాస్టర్ రామ్ సుంకర, రైటర్ ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు!!



తమిళనాడు కాంగ్రెస్ ఇన్‌చార్జిగా ప్రియాంకకు మరో బాధ్యత?

న్యూఢిల్లీ : 'పార్టీ ప్రధాన కార్యదర్శిగా నా సోదరి ప్రియాంక వాద్రాపై దేశంలోని బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసే బాధ్యత ఉంది'. ఇటీవల ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్న మాటలు త్వరలో అమలులోకి రానున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. మరికొన్ని రోజుల్లోనే తమిళనాడు పార్టీ పగ్గాలు ప్రియాంక చేతుల్లో పెట్టే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ బాధ్యతలు నిర్వహిస్తున్న ముకుల్ వాస్నిక్‌ను తప్పించి ప్రియాంకను నియమిస్తారని రాజకీయ వర్గాలు సూచిస్తున్నాయి. జయలలిత మృతి తరువాత అన్నా డీఎంకేను గుప్పిట్లో పెట్టుకుని భారతీయ జనతా పార్టీ ఆ రాష్ట్రంలో బలపడాలని చూస్తుండడంతో కాంగ్రెస్ అప్రమత్తమైంది. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న తరుణంలో ఇది ముఖ్యమైన సమయంగా భావించిన రాహుల్ ఇటీవలే టీపీసీసీ అధ్యక్షునిగా కె.ఎస్. అళగిరిని నియమించారు. రాష్ట్రంలో సీనియర్ నేతలు చిదంబరం, ఇళంగోవన్, తిరునావుక్కరసర్ వర్గాల మధ్య విభేదాలు తార స్థాయికి చేరిన నేపథ్యంలో అందరినీ కట్టడిచేసి ఒక తాటిపై నడిపించేందుకు తన సోదరి ప్రియాంక అజమాయిషీ అక్కరకు వస్తుందన్నది రాహుల్‌గాంధీ యోచనగా చెబుతున్నారు. మరో వైపు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి తనను తప్పించడంతో తిరునావుక్కరసర్ తిరుగుబాటు ఎగురవేసే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలోనూ ప్రియాంక నియామకాన్ని సత్వరం చేపట్టాలన్న ఆలోచనలో కాంగ్రెస్ అధిష్ఠానం ఉందని తెలుస్తోంది. ప్రియాంకకు పార్టీ బాధ్యతలు అప్పగించడం ద్వారా ముందు రాష్ట్రంలోని పార్టీ శ్రేణులు అన్నింటినీ ఒక్క తాటిపైకి తేవచ్చని, ఆ తరువాత డీఎంకేతో సయోధ్య నెరపి ఎన్నికలకు వెళ్లడం ద్వారా సత్ఫలితాలు సాధించవచ్చునన్నది రాహుల్ వ్యూహంగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఈ నెలలో కిమ్‌తో భేటీ: ట్రంప్

వాషింగ్టన్ : ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌తో ఈ నెలలో భేటీ కానున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారికంగా ప్రకటించారు. మంగళవారం ఆయన యుఎస్ కాంగ్రెస్‌లో జరిగిన స్టేట్ ఆఫ్ ది యూనియన్ స్పీచ్ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉత్తర కొరియాతో చర్చల విషయాన్ని వెల్లడించారు. సరిహద్దుల్లో గోడ నిర్మిస్తానని ఆయన పునరుద్ఘాటించారు. గుడ్డుకు ఈకలు పీకే ధోరణితో అమెరికాలో శాంతిని డెమోక్రాట్లు దెబ్బ తీస్తున్నారని మండిపడ్డారు.

వారు గోడ నిర్మాణానికి నిధుల మంజూరుపై వ్యతిరేకతను వీడాలన్నారు. ఈ గోడ నిర్మాణంతో అమెరికాలోకి అక్రమ వలసలు, స్మగ్లింగ్‌ను నిరోధించవచ్చని పేర్కొన్నారు. దేశంలోకి అక్రమ వలసలను ఆయన అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యగా అభివర్ణించారు. గతంలో ఈ సభలో ఉన్న చాలా మంది గోడ నిర్మాణానికి అనుకూలంగా వోటు వేశారని, కానీ, గోడ నిర్మాణం మాత్రం జరగలేదని అన్నారు. తాను దానిని కచ్చితంగా నిర్మిస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు.



27న వియత్నాంలో

ఉత్తరకొరియా అధినేత కిమ్‌తో ఈ నెల 27న వియత్నాంలో భేటీ కానున్నట్లు ట్రంప్ వెల్లడించారు. ఈ భేటీ రెండు రోజుల పాటు జరుగుతుందన్నారు. ఉత్తర కొరియా అణ్వాయుధాలను త్యజించేలా తన కృషి కొనసాగుతుందన్నారు. గతంలో సింగపూర్‌లో జరిగిన భేటీతో సుహృద్భావ వాతావరణం నెలకొందని తెలిపారు. కొరియా ద్వీపకల్పంలో శాంతిని స్థాపించేందుకు తమ ప్రయత్నాలు కొనసాగిస్తామన్నారు.

మన నాయకుల్ని అనాలి... చైనాను కాదు

అమెరికాను అలుసుగా తీసుకొన్నందుకు చైనాను నిందించకూడదని ట్రంప్ అన్నారు. దీనికి తమ దేశ నాయకులదే తప్పని తేల్చారు. వారే చైనాకు ఆ అవకాశం ఇచ్చారని తెలిపారు. డ్రాగన్‌పై 250 బిలియన్ డాలర్ల మేరకు పన్నులు విధించడంతో ఖజానాకు బిలియన్ల కొద్దీ నిధులు సమకూరుతున్నాయన్నారు. అమెరికాలో ఉద్యోగాలను, మేధోసంపత్తిని చైనా దొంగిలిస్తోందని మండిపడ్డారు. తాము దూకుడు వ్యవహరిస్తూ దీనికి అడ్డుకట్ట వేస్తున్నామని చెప్పుకొన్నారు. అమెరికాను దోచుకోవడం ఇక కుదరని పని అని చైనాకు తేల్చి చెప్పామన్నారు. వాస్తవ పరిస్థితిలో మార్పులు ఉంటేనే ఆ దేశంతో ఒప్పందం చేసుకొంటామన్నారు.

ఆర్థిక వ్యవస్థలో అద్భుతాలు: తాను అధికారం చేపట్టిన తరువాత ఆర్థిక వ్యవస్థ బాగా కోలుకొందని ట్రంప్ వెల్లడించారు. నిరుద్యోగం ఐదు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత తక్కువగా ఉందని చెప్పారు. తమ దేశ ఉద్యోగుల్లో మహిళలు కూడా అత్యధికంగా ఉన్నారని పేర్కొన్నారు. దేశ కాంగ్రెస్‌లో కూడా వారి శాతం ఎక్కువగానే ఉందని గుర్తు చేశారు.

లోక్‌పాల్ నియామకంపై ముందడుగు



న్యూఢిల్లీ : లోక్‌పాల్ నియామకంపై ముందడుగు పడింది. ఈ నెలాఖరులోగా లోక్‌పాల్ సభ్యులను నియమించాలని కేంద్రం భావిస్తోంది. ఇందులో భాగంగానే లోక్‌పాల్ ఛైర్మన్, సభ్యుల నియామకానికి గాను సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజన ప్రకాశ్ దేశాయ్ నేతృత్వంలోని ఎంపిక కమిటీ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఛైర్మన్, సభ్యుల నియామకం కోసం గురువారం నుంచి 22 వరకు కమిటీ దరఖాస్తులు స్వీకరించనున్నది. అనంతరం వీటిని పరిశీలించి ఉన్నత స్థాయి కమిటీకి నివేదించనున్నది. లోక్‌పాల్ నియామకంపై ఎంపిక కమిటీ అనుసరిస్తున్న ధోరణిపై ఇటీవల సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి నెలాఖరులోగా లోక్‌పాల్ ప్యానెల్ కమిటీ సభ్యుల పేర్లను సిఫార్సు చేయాల్సిందిగా న్యాయస్థానం ఎంపిక కమిటీకి గడువు విధించింది. సభ్యులను ఎంపిక చేసుకునేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను, సిబ్బందిని ఏర్పాటు చేయాల్సిందిగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్‌తో కూడిన ధర్మాసనం కేంద్రాన్ని ఆదేశించింది. దీనికి సంబంధించిన తదుపరి విచారణను మార్చి 7కు వాయిదా వేసింది. సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో సమావేశమైన ఎంపిక కమిటీ దరఖాస్తులను ఆహ్వానించేందుకు నిర్ణయం తీసుకున్నది.

ప్రియాంక, రాహుల్ పోస్టర్ల తొలగింపుతో రచ్చ




న్యూఢిల్లీ : దేశ రాజధానిలో ఏఐసీసీ కార్యాలయం వెలుపల ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, పార్టీ చీఫ్ రాహుల్ గాంధీ, రాబర్ట్ వాద్రాలతో కూడిన పోస్టర్లను 24 గంటల్లోనే దుండగులు తొలగించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వమే ఈ పనికి పాల్పడిందని, చౌక బారు రాజకీయాలతో దిగజారిందని కాంగ్రెస్ ఆరోపించింది. 'మోడీ ప్రభుత్వం పనికిమాలిన రాజకీయాలు చేస్తోంది. మం గళవారం రాత్రి ఇక్కడ ఏర్పాటు చేసిన పోస్టర్లను తెల్లారేసరికి తొలగించారు' అని కాంగ్రెస్ నేత జగదీష్ శర్మ ఆరోపించారు. కాగా, ఏఐసీసీ కార్యాలయం ఎదుట వెలిసిన ఈ పోస్టర్లపై రాహుల్, ప్రియాంక, రాబర్ట్ వాద్రాల ఫోటోలతో పాటు దేశ ప్రజలు రాహుల్, ప్రియాంక నాయకత్వాలను కోరుతున్నారని, తమది అతివాద సిద్ధాంతం కాదని, నవ్య ధోరణులతో కూడిన ఆలోచనా విధానమనే నినాదాలను పొందుపరిచారు. మరో వైపువిదేశీ ఆస్తులను అక్ర మంగా కలిగి ఉన్నారనే మనీ లాండరింగ్ కేసులో రాబర్ట్ వాద్రా బుధవారం ఈడీ ఎదుట హాజరయ్యారు. వాద్రాకు ఈడీ సమన్లకు సంబంధించి కాంగ్రెస్‌పై బీజేపీ విమర్శలతో విరుచుకుపడింది. యూపీఏ హయంలో రాబర్ట్ వాద్రా భారీగా లబ్ధి పొందారని, ఈ మొత్తంతో వాద్రా విదేశాల్లో కోట్లాది రూపాయలతో విలాసవంతమైన ఆస్తులను కొనుగోలు చేశారని బీజేపీ ప్రతినిధి సంబిత్ పాత్ర ఆరోపించారు.

ఎంపీ మృతితో లోక్‌సభ వాయిదా



న్యూఢిల్లీ : బిజు జనతా దళ్ ఎంపి లడు కిశోర్ స్వైన్ మృతితో లోక్‌సభ గురువారానికి వాయిదా పడింది. బుధవారం లోక్‌సభ సమావేశాలు ప్రారంభం కాగానే స్పీకర్ సుమిత్రా మహాజన్ ఎంపి కిశోర్ మరణం గురించి సభ్యులకు తెలిపారు. అనంతరం సభ్యులు ఆయన మృతికి సంతాపంగా మౌ నం పాటించారు. ఆ తరువాత సభను గురు వారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రక టించారు. బీజేడీ సీనియర్ నేత అయిన కిశోర్ (71) కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నారు. భువనేశ్వర్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో బీజేడీ తరపున కిశోర్ అస్కా నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. కిశోర్ మృతి పట్ల రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్ర మోదీ, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తదితరులు సంతాపం ప్రకటించారు.

దీదీకి అమిత్ షా వార్నింగ్



అలీగఢ్ : భారతీయ జనతా పార్టీ నేతలను, కార్యకర్తలను రాష్ట్రంలో ప్రవేశించకుండా అడ్డుకుంటున్న పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమ తా బెనర్జీ తన చర్యలతో తీవ్ర పరిణామాలను ఎదుర్కొంటారని బీజేపీ చీఫ్ అమిత్ షా బుధ వారం హెచ్చరించారు. బెంగాల్‌లో బీజేపీకి పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేక ఆమె బీజేపీ నేతలను అడ్డుకుంటున్నారని అలీగఢ్‌లో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా పేర్కొన్నారు. బెంగాల్‌లో 42 లోక్‌సభ స్థానాలకు గాను 23 స్థానాల్లో కమలం విరబూసే వరకు బీజేపీ కార్య కర్తలు విశ్రమించబోరని ఆమెకు తెలియదని స్పష్టం చేశారు. 'బెంగాల్‌లో మంగళవారం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను అనుమతించకుండా అడ్డం కులు సృష్టించారు. నా హెలికాప్టర్ ల్యాండయ్యేందుకు అనుమతించలేదు. శివరాజ్ సింగ్ చౌహాన్‌కూ ఇదే పరిస్థితి ఎదురైంది' అని అమిత్ షా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని సభకు చిన్న మైదానం కేటాయించి, దానికి అనుమ తులు సైతం అర్ధరాత్రి ఇచ్చారని మమతా సర్కార్‌పై ధ్వజమెత్తారు. లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లో బీజేపీ సత్తా చాటనుందనే ఆక్రోశంతోనే దీదీ ఇలా చేస్తు న్నారని ఆయన మండిపడ్డారు. పోలీస్ అధికారికి వత్తాసు పలుకుతూ కోల్‌కతాలో మమతా బెనర్జీ ధర్నా చేయడం పట్ల అమిత్ షా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

గాంధీ బొమ్మను తుపాకీతో కాల్చి సంబరాలు

హిందూ మహాసభ నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు



లక్నో : భారత జాతి పిత మహాత్మా గాంధీని 1948 జనవరి 30న నాథూరాం గాడ్సే కాల్చి చంపిన సంగతి తెలిసిందే. తాజాగా ఉత్తర ప్రదేశ్‌లో హిందూ మహాసభకు చెందిన పూజా పాండే మహాత్మాగాంధీ బొమ్మను తుపాకీతో కాల్చి కలకలం రేపారు. గాంధీ బొమ్మను కాల్చగానే, రక్తం కారుతున్నట్లు సీన్ కూడా సృష్టించారు. అనంతరం వీరంతా కలి సి సంబరాలు చేసుకున్నారు. ఈ ఘటన కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. దీనితో రంగంలోకి దిగిన ఉత్తర ప్రదేశ్ పోలీసులు పూజా పాండేను, ఆమె భర్త అశోక్ పాండేను బుధవారం అరెస్ట్ చేశారు. వీరిద్దరినీ కోర్టు ముందు హాజరుపరచనున్నారు.

కేరళలో బీజేపీ ఇప్పట్లో అధికారంలోకి రాదు

సొంత పార్టీకి షాకిచ్చిన బీజేపీ ఎమ్మెల్యే



తిరువనంతపురం : కేరళలో ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలని భారతీ య జనతా పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో ఆ పార్టీకి సొంత నేత ఒకరు షాక్ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లోనే కాదు... సమీప భవిష్యత్ లోనూ బీజేపీ కేరళలో అధికారంలోకి రాబోదని తేల్చిచెప్పారు. కేరళ అసెంబ్లీలో బీజేపీ ఏకైక ఎమ్మెల్యేగా ఉన్న ఓ రాజగోపాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. కేరళలో నిరుద్యోగంపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ, 'కేరళను బీజేపీ పాలించడం లేదు. ఈ రాష్ట్రంలో బీజేపీ ఎప్పుడూ అధికారంలో లేదు. సమీప భవిష్యత్తులో కూడా కేరళలో బీజేపీ అధికారంలోకి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. మన రాష్ట్రంలో జాతీయ సగటు కంటే నిరుద్యోగిత చాలా ఎక్కువగా ఉంది. దీంతో ఉపాధి కోసం యువతీ యువకులు వలస వెళుతున్నారు. ఇది వాస్తవం' అని తెలిపారు. కాగా, ఈ విషయమై మీడియా కేరళ బీజేపీ చీఫ్ శ్రీధరన్ పిళ్లైను సంప్రదించగా తమకు ఎలాంటి సమాచారమూ లేదని తప్పించుకున్నారు. 2015 గణాంకాల ప్రకారం దేశంలో సగటు నిరుద్యోగిత 5 శాతం కాగా, కేరళలో 12 శాతంగా నమోదైంది.

నిజమే... సన్యాసినులను కొందరు బిషప్‌లు, పాస్టర్లు లైంగికంగా వేధిస్తున్నారు

- పోప్ ఫ్రాన్సిస్ సంచలన ఆరోపణ
- క్యాథలిక్ చర్చిలలో వేధింపులు
- నిజమేనని అంగీకరించిన ఫ్రాన్సిస్
- పరిస్థితి మారాలని అభిలాష



దుబాయి : క్యాథలిక్ చర్చిలలో సన్యాసినులు లైంగిక వేధింపుకు గురవుతున్నారని పోప్ ఫ్రాన్సిస్ సంచలన ఆరోపణలు చేశారు. ప్రీస్టులు, బిషప్‌లు నన్స్‌ను వ్యక్తిగత అవసరాలకు వాడుకోవడం సర్వసాధారణమైపోయిందని ఆయన అన్నారు. 'కొంత మంది మతాధికారులు, బిషప్‌లు ఈ దుర్మార్గాన్ని కొనసాగిస్తున్నారు. ఇది అత్యంత విచారకరం' అని ఆయన వ్యాఖ్యానించారు. తాజాగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో పర్యటించిన ఆయన తిరుగు ప్రయాణంలో మీడియాతో మాట్లాడారు. సన్యాసినులపై లైంగిక వేధింపులను ప్రస్తావించారు. కాగా, వాటికన్ విమెన్ మేగజైన్‌లో గత వారం సన్యాసినులపై లైంగిక వేధింపులంటూ ప్రచురితమైన ప్రత్యేక కథనం తీవ్ర కలకలం రేపింది. సర్వస్వమూ త్యాగం చేసి, దైవ సేవలో గడుపుదామని వచ్చే అతివలను పాస్టర్లు, బిషప్‌లు వేధించుకుతింటున్నారని చెబుతూ స్టోరీని ప్రచురించింది. వారి వేధింపుల కారణంగా తాము బిడ్డల తల్లులమైతే, వారికి తండ్రులుగా అంగీకరించేందుకు కూడా బిషప్‌లు అంగీకరించడం లేదని సన్యాసినులు వాపోతున్నట్టు తెలిపింది. తమ బిడ్డలను తండ్రి లేని అనాథలుగా పెంచాల్సి వస్తోందని వారు ఆరోపించారని పేర్కొంది. కాగా, ఈ తరహా వేధింపులు ఇండియాలోనూ జరుగుతున్నాయన్న సంగతి తెలిసిందే. కేరళలోని ఓ బిషప్ తనపై పలు మార్లు అత్యాచారం చేశారని ఓ సన్యాసిని ఆరోపించిన ఘటన దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. ఈ కేసు ఇంకా ఓ కొలిక్కి రాలేదు. ఇక నన్స్ రక్షణ కోసం చర్చిలు కీలక చర్యలు చేపట్టాల్సి ఉందని ఫ్రాన్సిస్ అభిప్రాయపడ్డారు. కేవలం కొన్ని చర్చిలలో ఈ సమస్య ఉందన్న ఆయన, మరిన్ని నిర్ణయాలు తీసుకోవడం, కఠిన చర్యలు గైకొనడం ద్వారా వీటిని అరికట్టవచ్చని అన్నారు. ఇది తీవ్రమైన సమస్య కాక ముందే క్యాథలిక్ సంఘాలు స్పందించాలని సలహా ఇచ్చారు. మహిళను విలాస వస్తువుగా చూడడం మానుకోవాలని పిలుపు ఇచ్చారు.

ఎలాగైనా ఆపాలనుకుంటున్నారా?

ఎన్ఆర్సీ వ్యవహారంలో కేంద్రంపై సుప్రీం కోర్టు ఆగ్రహం



న్యూఢిల్లీ : అస్సాంలో జాతీయ పౌర రిజిస్టర్ (ఎన్ఆర్సీ) ప్రక్రియను ఎలాగైనా అడ్డుకోవాలని కేంద్రం భావిస్తోందని సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏప్రిల్, మే నెలల్లో జరుగుతాయని భావిస్తున్న సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర సాయుధ బలగాలు విధులు నిర్వర్తించాల్సి ఉందని, ఆ సమయంలో ఈ ప్రక్రియను రెండు వారాల పాటు నిలిపేయాలని కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ దాఖలుచేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఎన్ఆర్సీని పూర్తి చేయడానికి గతంలో విధించిన జూలై 31 గడువును పొడిగించేది లేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని బెంచ్ మంగళవారం తేల్చి చెప్పింది. ఈ వ్యవహారంలో కేంద్రం సహకరించడం లేదని, ఎన్ఆర్సీ ప్రక్రియను మొత్తం నాశనం చేసేలా హోమ్ శాఖ వ్యవహరిస్తోందని తప్పు పట్టింది. రాష్ట్ర అధికారులకు లోక్‌సభ ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇచ్చే అవకాశాల్ని పరిశీలించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. లోక్‌సభ ఎన్నికల వల్ల ఎన్ఆర్సీ నమోదుకు ఆటంకం కలగకుండా చూడాలని ఇది వరకే అత్యున్నత ధర్మాసనం అస్సాం ప్రభుత్వం, ఎన్ఆర్సీ కో ఆర్డినేటర్, ఈసీలకు సూచించింది.

గడువులోనే పూర్తి చేస్తాం: రాజ్‌నాథ్

నిర్దిష్ట గడువులోగా ఎన్ఆర్సీని పూర్తి చేయడానికి కట్టుబడి ఉన్నామని హోమ్ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. విదేశీయులకు ఈ జాబితాలో స్థానం కల్పించబోమని, అలాగే ఒక్క భారతీయుడిని కూడా విస్మరించబోమని హామీ ఇచ్చారు. ఎన్ఆర్సీ ప్రక్రియ న్యాయబద్ధంగా జరగాలని కోరుకుంటున్నామని, ఇందుకు అవసరమైన అన్ని నిధుల్ని అస్సాంకు సమకూర్చామని చెప్పారు. సుప్రీం కోర్టు కేంద్రానికి చీవాట్లు పెట్టిన కొన్ని గంటల తరువాత రాజ్‌నాథ్ ఈ విధంగా స్పందించారు.

పెళ్లి అయినా భార్యతో కలసి ఉన్న ఒక్క ఫోటో కూడా లేదు

- మోడీపై సంజయ్ సింగ్ తీవ్ర వ్యాఖ్యలు
- ప్రియాంకగాంధీ, రాబర్ట్ వాద్రా అనుబంధం కలకాలం ఉంటుంది
- వీరిని ఎన్నో వివాదాల్లోకి లాగినా బీజేపీ నిరూపించలేకపోయింది
- రేపు ఈడీ ముందుకు మోడీ కూడా వస్తారు



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ సీనియర్ నేత సంజయ్ సింగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పెళ్లి అయినప్పటికీ భార్య జశోదా బెన్‌తో మోడీ కలసి ఉన్న ఒక్క ఫోటో కూడా లేదని ఎద్దేవా చేశారు. ప్రియాంకా గాంధీ, రాబర్ట్ వాద్రా అనుబంధం కలకాలం ఉంటుందని చెప్పారు. ఎన్నో వివాదాల్లోకి వీరి పేర్లను లాగినప్పటికీ వాటిని భారతీయ జనతా పార్టీ నిరూపించలేక పోయిందని అన్నారు. విదేశాల నుంచి ప్రియాంకా గాంధీ తిరిగి వచ్చిన సందర్భంగా, ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం వెలుపల రాహుల్ గాంధీ, ప్రియాంక, రాబర్ట్ వాద్రా కలసి ఉన్న పోస్టర్లను ఏర్పాటు చేశారు. అయితే, ఈ పోస్టర్లను న్యూ ఢిల్లీ మునిసిపల్ కౌన్సిల్ (ఎన్డీఎంసీ) తొలగించింది. ఈ నేపథ్యంలోనే, మోడీపై సంజయ్ సింగ్ విమర్శలు గుప్పించారు. ఇదే సమయంలో ఆయన మరో వ్యాఖ్య చేశారు. ఈడీ ముందు రాబర్ట్ వాద్రా విచారణకు హాజరవుతున్నారని, రేపు ఈడీ ముందుకు మోడీ వెళ్లాల్సి వస్తుందని అన్నారు. 2009లో జరిగిన పెట్రోలియం డీల్‌కు సంబంధించిన కేసులో ఈడీ ముందు రాబర్ట్ వాద్రా హాజరు కానున్నారు. మరో వైపు, మనీ లాండరింగ్ కేసులో ఈ నెల 16 వరకు ఢిల్లీలోని ఓ కోర్టు రాబర్ట్ వాద్రాకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

'అయోధ్య రామాలయంపై మీ అభిప్రాయం ఏమిటో స్పష్టం చేయండి'



అలీగఢ్ : అయోధ్య రామాలయం నిర్మాణంపై మీ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీలను భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా డిమాండ్ చేశారు. ఉత్తర ప్రదేశ్‌లోని అలీగఢ్‌లో నిర్వహించిన ర్యాలీలో అమిత్ షా ప్రసంగిస్తూ, రాముడు జన్మించిన స్థలంలో ఆయన ఆలయాన్ని నిర్మించాలని బీజేపీ కోరుకుంటోందని చెప్పారు. రామాలయాన్ని నిర్మించాలా? వద్దా? అనే విషయాన్ని ఈ రెండు పార్టీలు స్పష్టంగా చెప్పాలని అన్నారు. కాగా, ఉత్తర ప్రదేశ్‌లోని గూండాలపై బీజేపీ ఉక్కు పాదం మోపిందని, ల్యాండ్ మాఫియా సమస్యకు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చెక్ పెట్టారని అమిత్ షా అన్నారు. యోగి పాలనలో రాష్ట్రంలో నేరాలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. పైన మోడీ ఉన్నారని, కింద యోగి ఆదిత్యనాథ్ ఉన్నారని, రానున్న ఎన్నికలు మోడీకి, మిగిలిన వారికి మధ్య జరగబోతున్నాయని తెలిపారు. బీజేపీ కార్యకర్తలే తమ పార్టీకి ఘన విజయం కట్టబెడతారని, తమ పార్టీకి నాయకుల అండ అవసరం లేదని చెప్పారు.

'ఎన్నికలయ్యే వరకు మందిరం ఊసెత్తం'



న్యూఢిల్లీ : అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) చేపట్టిన ఉద్యమం తాత్కాలికంగా ఆగింది. రామ మందిర నిర్మాణ అంశం వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కేంద్ర బిందువుగా మారకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నాం. కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువు తీరిన తరువాత తమ భవిష్యత్ కార్యాచరణను వెల్లడిస్తాం అని వీహెచ్‌పీ అంతర్జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి సురేంద్ర జైన్ చెప్పారు. అయోధ్యలో వివాదాస్పద స్థలంలో రామ మందిరం నిర్మించేందుకు వీలుగా బీజేపీ సర్కార్ పార్లమెంటులో చట్టం తేవాలనే డిమాండ్‌తో వీహెచ్‌పీ దేశవ్యాప్తంగా రామ జన్మభూమి ఉద్యమంను ఉద్ధృతం చేయడం తెలిసిందే. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా ర్యాలీలు చేస్తూ, అన్ని పార్టీల ముఖ్య నాయకులను వీహెచ్‌పీ నేతలు కలుస్తున్నారు. నరేంద్ర మోడీ సర్కార్‌కు ఇబ్బందులు రాకూడన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వీహెచ్‌పీ అంతర్జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు అలోక్ కుమార్ తెలిపారు. తమకు బీజేపీ మినహా ప్రత్యామ్నాయం లేదని వెల్లడించారు.

టార్గెట్ వాద్రా ! దాడిని ముమ్మరం చేసిన బీజేపీ



న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రియాంక గాంధీ రాజకీయ అరంగేట్రం చేసిన నేపథ్యంలో ఆమె భర్త రాబర్ట్ వాద్రా లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ తన దాడిని ముమ్మరం చేసింది. గతంలో వెలుగు చూసిన అవినీతి ఆరోపణలపై ఈడీ విచారణకు హాజరయ్యేందుకు ఆయన సిద్ధమవుతున్న నేపథ్యంలో బీజేపీ తన విమర్శల దాడి పెంచింది. పెట్రోల్, డిఫెన్స్ ఒప్పందాల ద్వారా రాబర్ట్ వాద్రా భారీ ఎత్తున ముడుపులు అందుకున్నారని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర ఆరోపించారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ, ముడుపుల ద్వారా అందుకున్న డబ్బుతో లండన్‌లో వాద్రా ఎనిమిది ఆస్తులు కొన్నారని పేర్కొన్నారు. ఈ కేసులో ముద్దాయిగా ఈడీ ముందు రాబర్ట్ వాద్రా హాజరవుతున్నారని చెప్పారు. వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వాద్రా దోచుకున్నారని, అవినీతి పునాదులపై కాంగ్రెస్ పార్టీ నిలబడిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని లూటీ చేసిందని, లక్ష రూపాయలు కూడా లేని వాద్రా దేశ విదేశాల్లో ప్లాట్లు ఎలా కొన్నారని, రోడ్‌పతి నుంచి కరోడ్‌పతి వరకు వాద్రా ఎలా ఎదిగారో చెప్పాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ఫ్యామిలీ అంతా బెయిల్ ఫ్యామిలీగా మారిందని ఎద్దేవా చేశారు. ప్రియాంక గాంధీ ఫ్యామిలీ బిజినెస్‌లో చేరడం పెద్ద విషయం కాదంటూ ఆమె రాజకీయాల్లో చేరడాన్ని ప్రస్తావించారు.

ముజఫర్‌నగర్ నిందితులపై కేసుల మాఫీ

తీవ్రంగా స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ

న్యూఢిల్లీ : ఉత్తర ప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లాలో 2013లో మత ఘర్షణలు చెలరేగిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో 38 మంది నిందితులపై కేసులను ఎత్తివేయాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నిర్ణయించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కొందరు దీనిని కీలక నిర్ణయంగా అభివర్ణించడంపై మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. ఈ విషయమై ట్విట్టర్‌లో స్పందిస్తూ, ఇ'ది నిజంగా గొప్ప రాజకీయ నిర్ణయం కాదు. ఈ నిర్ణయం భారత రాజ్యాంగానికి తూట్లు పొడవడమే. తాను ఊహించినట్లు హిందుత్వ నినాదం పని చేయడం లేదని యోగి టెన్షన్ పడుతున్నారు. ముజఫర్‌నగర్ అల్లర్ల సందర్భంగా రేప్, హత్యలతో చితికిపోయిన బాధితులకు న్యాయం జరగాలి. ప్రస్తుతం దేశంలో హిందూయిజం లేదా ఇస్లాం ప్రమాదంలో లేవు. న్యాయం ప్రమాదంలో ఉంది' అని ట్వీట్ చేశారు. 2013 ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 17 మధ్యలో ముజఫర్‌నగర్‌లో ఈ అల్లర్లు చెలరేగాయి. అల్లర్లు తీవ్రం కావడంతో దాదాపు 20 ఏళ్ల తరువాత కేంద్రం ఆర్మీని రంగంలోకి దించింది. ఈ అల్లర్ల నేపథ్యంలో 62 మంది ప్రాణాలు కోల్పోగా, 50 వేల మంది ప్రాణభయంతో ఇళ్లు వదిలి పారిపోయారు.

సూర్య స్పోర్ట్స్

ప్రపంచ కప్‌లో ఫేవరెట్ జట్టేది : షేన్ వార్న్



సిడ్నీ : ఇది వరల్డ్ కప్ నామ సంవత్సరం. మరో కొన్ని నెలల్లో ప్రపంచ కప్ సమరం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అందరి కళ్లూ తమ తమ ఫేవరెట్ జట్లపైనే ఉంటాయి. అయితే ఈ నేపథ్యంలో ఆటగాళ్లు సైతం తమ ప్రదర్శనకు మెరుగు పెట్టుకునే ప్రయత్నం చేస్తుంటారు. ఈ క్రమంలో ఆయా జట్లు సైతం తమ టాలెంట్‌ను నిరూపించుకునే పనిలో ఉంటాయి. ప్రపంచకప్ వేదికపై ఫేవరెట్ జట్లుగా నిలవడానికి తహతహలాడుతుంటాయి. ఇక టీమిండియా విషయానికొస్తే ఇది ఎప్పుడూ హాట్ ఫేవరెట్‌గానే నిలుస్తుంది. మరి ఈ సారి కూడా భారత జట్టు ఫేవరెట్‌గా నిలుస్తుందా? అన్న ప్రశ్నకు ఆసీస్ మాజీ క్రికెటర్ షేన్ వార్న్ ఏమన్నారంటే... నా దృష్టిలో ప్రతి క్రికెటర్‌కూ ప్రపంచ కప్‌లో ఆడటం ఓ కల. అయితే ఆస్ట్రేలియా ఈ సారి ప్రపంచకప్ సాధిస్తుందని నమ్మకంగా ఉంది. నేను ఊహించిన జట్టే బరిలోకి దిగితే కప్ సాధించడం ఆసీస్‌కు పెద్ద కష్టం కాదు. ఆసీస్ కాకుండా ఈ సారి భారత్, ఇంగ్లాండ్ జట్లు ప్రపంచకప్‌లో హాట్ ఫేవరెట్లు కానున్నాయి. రెండు గట్టిపోటీ ఇచ్చే జట్లే. ఇరు జట్లలోనూ మంచి బ్యాట్స్‌మెన్, బౌలర్లు ఉన్నారు. అయితే ఆసీస్ సెలక్టర్లు వారి బాధ్యత సక్రమంగా నిర్వర్తిస్తే ఆసీస్ కప్ గెలవడానికి 100 శాతం ఛాన్సుందని వార్న్ అన్నారు.

భారత్ చిత్తుచిత్తు





- 80 పరుగుల తేడాతో పరాజయం
- భారత్ టీ20 చరిత్రలో ఇదే అత్యంత పేలవమైన ఓటమి
- ఘోర పరాజయంలోనూ ఓ రికార్డు సాధించిన భారత్
- భారీగా సమర్పించుకున్న భారత్... అదే స్థాయిలో పరుగులు చేయడంలో విఫలం
- 139 పరుగులకే కుప్పకూలిన భారత బ్యాటింగ్
- ఒంటరి పోరాటం చేసిన ధోనీ, కృనాల్ పాండ్యా
- అయినా భారత్‌కు తప్పని పరాభవం
- కివీస్ గడ్డపై భారత్ ఆడుతున్న టీ20 సీరీస్

వెల్లింగ్టన్ : న్యూజిలాండ్ పర్యటనలో భాగంగా బుధవారం నాడు జరిగిన తొలి టీ20లో టీమిండియా ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్దేశించిన 220 పరుగుల లక్ష్యాన్ని చేదించడంలో రోహిత్ సేన పూర్తిగా విఫలమైంది. దీంతో 80 పరుగుల తేడాతో రోహిత్ సేన ఘోర పరాజయం చవిచూసింది. భారత బ్యాట్స్‌మెన్ పరుగుల విషయం పక్కకు పెడితే కనీసం క్రీజులో నిలదొక్కుకోవడానికి కూడా భారత క్రికెటర్లు నానా తంటాలు పడ్డారు. దీంతో 19.2 ఓవర్లలో 139 పరుగులకే కుప్పకూలింది. టీమిండియా సీనియర్ ఆటగాడు ధోని (39), ధావన్ (29), విజయ్ శంకర్ (27), కృనాల్(20)లు రాణించడంతో టీమిండియా కనీస గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది. కివీస్ బౌలర్లలో టిమ్ సౌథీ మూడు, ఫెర్గుసన్, సాన్‌ట్నర్, ఇష్ సోధీ తలో రెండు వికెట్లు పడగొట్టగా మిచెల్ ఒక్క వికెట్ దక్కించుకున్నాడు.

పరుగులు ఇచ్చారు.. కానీ రాబట్టలేకపోయారు

టాస్ గెలిచి తొలుతు ఫీల్డింగ్ ఎంచుకున్న టీమిండియాకు టీ20లో తమ సత్తా ఏంటో కివీస్ బ్యాట్స్‌మెన్ చూపించారు. ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. ప్రతీ బ్యాట్స్‌మన్ తమ వంతు కృషిగా పరుగులు రాబట్టారు. కివీస్ బ్యాట్స్‌మెన్ దూకుడును అడ్డుకోలేక భారత బౌలర్లు చేతులెత్తేశారు. కివీస్ ఓపెనర్ సీఫ్రెట్ (84: 43 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్సర్లు) వీరవిహారం చూపించగా.. కొలిన్ మున్రో (34: 20 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), విలియమ్సన్ (34: 22 బంతుల్లో 3 సిక్సర్లు) భారత బౌలర్లను ఆడుకున్నారు. చివర్లో స్కాట్ కుగ్లీన్ 7 బంతుల్లో 20 పరుగులు చేయడంతో కివీస్ నిర్ణీత 20 ఓవర్లకు 6 వికెట్లు కోల్పోయి 219 పరుగులు చేసింది.



భారత్ ముందు భారీ లక్ష్యం

తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్... భారత్ ముందు 220 పరుగుల భారీ విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. కివీస్ ఓపెనర్ సీఫ్రెట్ (84: 43 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్సర్లు) వీరవిహారం చూపించగా.. కొలిన్ మున్రో(34: 20 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), విలియమ్సన్ (34: 22 బంతుల్లో 3 సిక్సర్లు) భారత బౌలర్లను ఓ ఆట ఆడుకున్నారు. దీంతో పవర్‌ప్లే ముగిసే సరికి కివీస్ వికెట్ నష్టపోకుండా 66 పరుగులు చేసింది. ఈ క్రమంలో 30 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో అర్ధ సెంచరీ సాధించగా.. దాటిగా ఆడే క్రమంలో కృనాల్ బౌలింగ్‌లో మున్రో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. దీంతో తొలి వికెట్‌కు నమోదైన 86 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన కివీస్ బ్యాట్స్‌మెన్ దాటిగా ఆడే ప్రయత్నం చేశారు. ఓ వైపు వికెట్ల పడుతున్నా స్కోర్ బోర్డ్ వేగాన్ని మాత్రం తగ్గించలేదు. అనంతరం క్రీజులోకి వచ్చిన విలియమ్సన్‌తో సీఫ్రెట్ ఆకాశమే హద్దుగా చెలరేగాడి స్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు. అయితే ఖలీల్ అద్భుత బంతికి క్లీన్ బౌల్డ్‌గా సీఫ్రెట్ వెనుదిరిగాడు. అనంతరం చివర్లో స్కాట్ కుగ్లీన్ 7 బంతుల్లో 20 పరుగులు చేయడంతో కివీస్ నిర్ణీత 20 ఓవర్లకు 6 వికెట్లు కోల్పోయి 219 పరుగులు చేసింది.

దీంతో కివీస్ 220 పరుగుల విజయ లక్ష్యాన్ని భారత్ ముందు నిర్దేశించింది. ఇక దినేశ్ కార్తీక్ అద్భుత క్యాచ్‌తో ఔరా అనిపించాడు. భారత బౌలర్లలో హార్దిక్ పాండ్యాకు రెండు, కృనాల్, భువనేశ్వర్, ఖలీల్, చహల్‌లు తలో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా లక్ష్యాన్ని చేదించే దిశగా పయనించలేదు. తొలుత తాత్కాలిక సారథి, ఓపెనర్ రోహిత్ శర్మ(1) దారుణంగా విఫలమయ్యాడు. రోహిత్ విఫలమైన మరో ఓపెనర్ శిఖర్ ధావన్ దాటిగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ కివీస్ బౌలర్ ఫెర్గుసన్ బౌలింగ్‌లో ధావన్ (29) క్లీన్‌బౌల్డ్‌గా వెనుదిరిగాడు. టీమిండియా నయా సంచలన ఆటగాడు పంత్(1)కూడా తీవ్రంగా నిరాశపరిచాడు. స్కోర్ పెంచే క్రమంలో విజయ్ శంకర్(27) కూడా క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. అనంతర క్రీజులోకి వచ్చి రాగానే బౌండరీ బాది ఆశలు రేపిన పాండ్యా (4) కూడా ఎక్కువ సేవు క్రీజులో నిలువలేదు. ధోనితో కలిసి టీమిండియాను గట్టెక్కించే ప్రయత్నం చేసిన కృనాల్ (20) కూడా కీపర్ క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. చివర్లో ధోని (39), భువనేశ్వర్ (1), చహల్ (1)లు వెంటవెంటనే వెనుదిరగడంతో తొలి టీ20లో టీమిండియా కథ ముగిసింది. కివీస్ ఓపెనర్ సీఫ్రెట్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

లక్ష్యం ఎంతైనా సాధించాలనుకున్నాం : రోహిత్

న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20లో ఘోర పరాజయానికి తమ వైఫల్యమే ప్రధాన కారణమని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు. మ్యాచ్ అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో భాగంగా... రోహిత్ శర్మ మాట్లాడుతూ.. ఈ మ్యాచ్‌లో అన్ని విభాగాల్లోనూ పూర్తిగా విఫలమయ్యామని, అందుకే ఘోరంగా ఓడిపోయామని పేర్కొన్నాడు. మేము ఏ క్రమంలోనూ లక్ష్యాన్ని చేధించే దిశగా పోరాడలేదు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ అన్ని విభాగాల్లోనూ విఫలమయ్యాం. భారీ లక్ష్యం చేదించే క్రమంలో వికెట్లు కోల్పోవడం, కనీసం చిన్నపాటి భాగస్వామ్యాలను కూడా నమోదు చేయలేకపోవడం మా ఓటమికి కారణం. గతంలో టీమిండియా భారీ లక్ష్యాలను సులువుగా చేదించింది. అందులోనూ ఈ రోజు ఎనిమిది మంది బ్యాట్స్‌మెన్‌తో బరిలోకి దిగినా ఓడిపోవడం బాధించింది. న్యూజిలాండ్ అద్భుతంగా ఆడింది. అక్లాండ్‌లో జరగనున్న రెండో టీ20లో మంచి ప్రదర్శణ చేస్తామని ఆశిస్తున్నా. లక్ష్యం ఎంత అన్నది కాదు సాధించాలి, గెలవాలి అనకున్నాం. కానీ సాధించలేకపోయాంఅంటూ రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

భారత్ చెత్త ప్రదర్శన

అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టి ఇది టీమిండియా ప్రదర్శణకు పక్కా సెట్ అయ్యే సామెత. గెలువు ఎంత ఘనంగా ఉంటుందో.. ఓటమి కూడా అంతే ఘోరంగా ఉంటుంది. ఒకవేళ మ్యాచ్ ఓడిపోతే మామూలుగా కాకుండా చిత్తుచిత్తుగా ఓడిపోవడం భారత జట్టుకు అలవాటయింది. ఈ మధ్యకాలంలోని టీమిండియా ఓటములను పరిశీలిస్తే అర్థమవుతోంది. తాజాగా ఆతిథ్య న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో రోహిత్ సేన 80 పరుగుల తేడాతో ఘోర పరాజయం చవిచూసింది. అయితే టీ20ల్లో టీమిండియాకు పరుగుల పరంగా ఇదే అతిపెద్ద ఓటమి. 2010లో బ్రిడ్జ్‌టౌన్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 49 పరుగుల తేడాతో అప్పటి భారత జట్టు ఓటమి చవిచూసింది. ఇప్పటివరకు అదే పెద్ద ఓటమి కాగా తాజాగా తొమ్మిదేళ్ల తర్వాత ఆ రికార్డును టీమిండియా తిరగరాసింది. అడితే అందరూ కలిసికట్టుగా ఆడటం లేకుంటే సమిష్టిగా విఫలమవ్వడం చాంపియన్ జట్టు తత్వం కాదని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టాపార్డర్ విఫలమైన ప్రతీసారి భారత జట్టు ఘోరంగా ఓడిపోతుందని.. మిడిలార్డర్ గురించి సెలక్షన్ కమిటీ ఆలోచించాలని మాజీ క్రికెటర్లు సలహాలిస్తున్నారు. ఇప్పటివరకు టీమిండియా 111 టీ20 మ్యాచ్‌లు ఆడగా 69 విజయాలు సాధించగా, 38 మ్యాచ్‌ల్లో ఓటమి పాలైంది. ఒక్క మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. ఇక రెండో సారి బ్యాటింగ్ చేసి ఓడిపోయిన మ్యాచ్‌లు 17, ఇందులో 11 మ్యాచ్‌లు భారీ లక్ష్యాలను చేదించే క్రమంలో ఓడిపోయినవే కావడం గమనార్హం.

ప్రపంచకప్‌నకు రహానెను ఎంపిక చేయండి : వెంగీ



ముంబయి : టీమిండియా ఆటగాడు అజింక్య రహానెను సాధారణంగా రాహుల్ ద్రవిడ్ వారసుడిగా భావిస్తారు. జింక్స్ సైతం ద్రవిడ్ మాదిరిగానే ఎన్నో ఘోర ఓటములను అడ్డుకున్నాడు. అద్భుతమైన టెక్నిక్, భాగస్వామ్యాలు నిర్మించగల అతడిని చాలా కాలంగా పరిమిత ఓవర్ల క్రికెట్‌కు ఎంపిక చేయలేదు. కానీ ఇంగ్లాండ్‌లో జరిగే ప్రపంచకప్ జట్టులో రహానెకు చోటివ్వాలని మాజీ ఆటగాడు దిలీప్ వెంగ్‌సర్కార్ అంటున్నారు. చాలాకాలంగా టీమిండియాలో నాలుగో స్థానంలో ఎవరు బాగుంటారా అని ప్రయోగాలు చేస్తున్నారు. ప్రస్తుతం అంబటి రాయుడు ముందంజలో ఉన్నాడు. దినేశ్ కార్తీక్, శ్రేయస్ అయ్యర్ సహా మరెందరినో ప్రయోగించారు. కాగా ఇంగ్లాండ్‌లోని పరిస్థితులపై పూర్తి అవగాహన ఉన్న రహానెను ఎంపిక చేయాలని వెంగ్‌సర్కార్ సూచిస్తున్నారు. రహానెను ప్రతి మ్యాచ్‌లో ఆడించాలని నేనేమీ చెప్పడం లేదు. అక్కడి పరిస్థితులపై అవగాహన ఉండి బాగా ఆడగల బ్యాట్స్‌మన్ జట్టుకు అవసరం. రహానె అందుకు సరిపోతాడు. అతడిని ఏ స్థానంలోనైనా ఆడించొచ్చు. ఇక జడేజా బదులు విజయ్ బాగుంటాడు. కేదార్ జాదవ్ ఉంటాడు కాబట్టి మరో స్పిన్నర్ అవసరం లేదని వెంగ్‌సర్కార్ అన్నారు.

అదేంటో..? ధోనీ సెంటిమెంట్...

టాప్ స్కోర్ చేసిన ప్రతీ టీ20లో భారత్‌కు ఓటమి



వెల్లింగ్‌టన్ : మూడు టీ-20ల్ సిరీస్‌లో భాగంగా వెస్ట్‌ప్యాక్ స్టేడియం వేదికగా జరుగుతున్న తొలి టీ-20 మ్యాచ్‌లో టీం ఇండియా చిత్తుగా ఓటమిపాలైన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోవడంతో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేయగా.. భారత్ 19.2 ఓవరల్లో భారత్ 139 పరుగులకే ఆలౌట్ కావడంతో భారత్ 80 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో టీం ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ చేసిన 39 పరుగులే టీం ఇండియా బ్యాటింగ్‌లో అత్యధిక స్కోర్. అయితే ధోనీ జట్టులో టాప్ స్కోర్ చేసిన ప్రతీ టీ-20లో భారత్ ఓటమిపాలైంది. 2012లో ఆస్ట్రేలియాతో సిడ్నీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ధోనీ 48 పరుగులు చేశాడు. ఆ మ్యాచ్‌లో భారత్ 31 పరుగుల తేడాతో ఓడింది. అదే ఏడాది ఇంగ్లండ్‌తో ముంబై వేదికగా జరిగిన మ్యాచ్‌లో ధోనీ 38 పరుగులు చేయగా.. భారత్ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఆ తర్వాత 2016లో న్యూజిలాండ్‌తో, 2017లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచుల్లో కూడా ధోనీ టాప్ స్కోరర్‌గా నిలవగా.. భారత్‌కు మాత్రం ఓటమి తప్పలేదు. తాజాగా నేటి మ్యాచ్‌లోనూ ధోనీ 39 పరుగులు చేయగా.. భారత్ 80 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.

హార్దిక్, రాహుల్, కరణ్‌పై కేసు నమోదు

జోధ్‌పూర్ : కాఫీ విత్ కరణ్ అనే షోలో మహిళల పట్ల అసభ్య వ్యాఖ్యలు చేసిన టీం ఇండియా యువ క్రికెటర్లు.. హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్‌లు నిషేధాన్ని ఎదురుకుంటున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ దర్శకనిర్మాత కరణ్ జోహార్ నిర్వహించే ఈ షోలో పాల్గొన్న వీళ్లు.. మహిళల గురించి, సెక్స్ గురించి.. మితిమీరి మాట్లాడారు. దీంతో సోషల్‌మీడియాలో వీరిపై విమర్శలు వచ్చాయి. అయితే వీరి కెరీర్‌ని దృష్టిలో ఉంచుకొని బీసీసీఐ తాత్కాలికంగా నిషేధాన్ని ఎత్తి వేసింది. దీంతో హార్ధిక్ న్యూజిలాండ్ పర్యటనలో, కేఎల్ రాహుల్ ఇంగ్లండ్ లయన్స్-భారత్-ఏ జట్టు మధ్య జరుగుతున్న మ్యాచుల్లో పాల్గొంటున్నారు. తాజాగా ఈ కేసులో మరో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. జోధ్‌పూర్‌లో హార్ధిక్ పాండ్యా, కేఎల్ రాహుల్‌తో పాటు కరణ్ జోహార్‌పై కేసు నమోదైనట్లు ప్రముఖ మీడియా సంస్థ వెల్లడించింది. ఇందుకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

మంధాన మెరిసినా... మనకు ఓటమే



- అర్ధ శతకంతో రాణించిన స్టార్ ఓపెనర్
- మిగతా బ్యాటర్స్ అంతా దారుణ వైఫల్యం
- గెలిచే మ్యాచ్‌లో చేజేతులా ఓడిన భారత్

వెల్లింగ్టన్ : గెలిచే మ్యాచ్‌ను భారత మహిళలు చేజేతులారా చేజార్చుకున్నారు. బుధవారం న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20లో భారత మహిళలు 23 పరుగుల తేడాతో ఓటమిపాలయ్యారు. భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన (58:34 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు), ఫస్ట్ డౌన్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ (39: 33 బంతుల్లో 6 ఫోర్లు)లు రాణించినప్పటికి మిగతా బ్యాటర్స్ దారుణంగా విఫలమవ్వడంతో.. భారత మహిళలు గెలిచే మ్యాచ్‌లో ఓటమి పాలయ్యారు. 160 పరుగుల లక్ష్యాన్ని చేధించలేక 136 పరుగులకే ఆలౌట్ అయ్యారు.

అంతకు ముందు టాస్ గెలిచిన భారత్ ఫీల్డింగ్ ఎంచుకోంది. ఈ మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లోకి ప్రియా పూనియా అరంగేట్రం చేయగా.. సీనియర్ క్రికెటర్ మిథాలీ రాజ్‌కు తుదిజట్టులో అవకాశం దక్కలేదు. తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్.. డెవైన్ (62), కెప్టెన్ సట్టర్‌వెయిట్ (33), కేజే మార్టిన్(27)లు రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లకు నాలుగు వికెట్లు కోల్పోయి 159 పరుగులు చేసింది. భారత మహిళల్లో అరుంధతి రెడ్డి, రాధా యాదవ్, పూనమ్ యాదవ్, దీప్తి శర్మలకు తలో వికెట్ దక్కింది.

మెరిసిన మంధాన..

160 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హర్మన్ సేనకు ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది. అరంగేట్ర బ్యాటర్ ప్రియా(4) తీవ్రంగా నిరాశపర్చింది. అనంతరం జెమీమాతో కలిసి స్టార్ ఓపెనర్ మంధాన చెలరేగింది. 24 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో వేగవంతమైన అర్ధ సెంచరీ నమోదు చేసి అసలు సిసలు టీ20 మజాను చూపించింది. రెండో వికెట్‌కు 98 పరుగుల జోడించిన అనంతరం అద్భుత క్యాచ్‌కు మంధాన (58:34 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) వెనుదిరిగింది. ఆ సమయం జట్టు స్కోర్ 102 పరుగుల కాగా.. భారత విజయానికి 51 బంతుల్లో 58 పరుగులే అవసరం. ఈ పరిస్థితుల్లో భారత విజయం లాంఛనమేనని అందరూ భావించారు. కానీ కివీస్ బౌలర్లు చెలరేగడంతో భారత బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. జెమీమా రోడ్రిగ్స్ (38), హేమలత (3), అనూజ పాటిల్(0), అరుంధతి రెడ్డి(2), హర్మన్‌ప్రీత్ కౌర్(17), దీప్తి శర్మ(5), తానియ బాటియా(1), పూనమ్(3)ల వికెట్లు వరుసగా కోల్పోవడంతో హర్మన్‌సేన 136 పరుగులకే కుప్పకూలింది. కివీస్ బౌలర్లలో తాహుహు 3 వికెట్లతో చెలరేగగా.. కస్పెరెక్, కేర్‌లు రెండేసి వికెట్లు పడగొట్టారు. డివైన్, మేర్, సట్టర్‌వైట్‌లకు తలో వికెట్ దక్కింది.



ఇదిలా ఉండగా... టీ20లో టీమిండియా ఓపెనర్ స్మృతి మందన అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అత్యంత వేగవంతంగా అర్ధ శతకం సాధించిన భారత మహిళ క్రికెటర్‌గా మందన రికార్డు సృష్టించింది. 24 బంతుల్లో 50 పరుగులు చేసి మందన ఈ రికార్డు ను తన ఖాతాలో వేసుకుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·